ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-1-2024 శనివారం సంపుటి : 29 సంచిక : 344 పేజీలు : 8+16 వెల : 6.50

'ఆకాశ్' క్షిపణి పరీక్ష విజయవంతం 2లో

సిఇసి నియామకాల చట్టంపై సుప్రీం నోటీసులు 5లో



# 2026కు పట్టాలపైకి బుల్లెట్ రైలు

## రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**అహ్మదాబాద్, జనవరి 12:** అహ్మదాబాద్-ముంబయి బుల్లెట్‌రైలు ప్రాజెక్టు 2026 నాటికిపూర్తి అవుతుందని కేంద్రరైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అంచనావేసారు. బుల్లెట్‌రైలు ప్రాజెక్టుప్రగతిని శుక్రవారం సమీక్షించిన ఆయన తర్వాత మీడియాతోమాట్లాడుతూ నిర్దిష్టమైన గడువులోపు ఈ ప్రాజెక్టు పూర్తిచేయగలమని చెప్పలేనని చెప్పారు. ప్రతి విభాగం వారీగా ఈ ప్రాజెక్టుపనులు పర్యవేక్షణ జరుగుతుందని, ఇదొకసంక్లిష్టమైన ప్రాజెక్టు అని ప్రస్తుతం వేగంగా బుల్లెట్‌రైలు ప్రాజెక్టుపనులు జరుగుతున్నాయన్నారు. సమీక్షచేసిన తర్వాత ప్రాజెక్టు పనుల తీరుపై కేంద్ర మంత్రి సంతృప్తి వ్యక్తంచేసారు. 508 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ ప్రాజెక్టులో ఒక వైడక్ట్‌ను 272 కిలోమీటర్ల దూరానికిఏర్పాటుచేసారు. మొత్తంఎనిమిది నదులు ఈ రూటులో ఉన్నాయని, వంతెనలు కూడా ఐదు నదులపై నిర్మాణంపూర్తి అయిందని వైష్ణవ్‌చెప్పారు.

# ఇ-రేస్‌పై సమగ్ర విచారణ?

### మాజీ మంత్రి కెటిఆర్ మెడకు ఇ-రేస్?

### సిట్ లేదా రిటైర్డ్ జడ్జితో విచారణ!

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** ఫార్ములా ఇ-రేస్ వ్యవహారం మాజీ మంత్రి కెటిఆర్‌కు మెడుకు చుట్టుకునే పరిస్థితి కనిపిస్తుంది. ఈ ఫార్ములా రేస్‌కు సంబంధించి ప్రభుత్వ అనుమతి లేకుండా, కేబినెట్ అనుమతి ఇవ్వకుండా రూ.54 కోట్లు విడుదల చేయడంపై సీనియర్ ఐఎఎస్ అధికారి అరవింద్‌కుమార్ నిధులు విడుదల చేయ డంపై ప్రభుత్వం ఆగ్రహం వ్యకం చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మెమో జారీ చేసింది. వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వా లంటూ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ ఆదేశాలకు అరవింద్‌కుమార్ సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. అయితే ప్రభుత్వానికి ఇచ్చిన వివరణలో మాజీ మంత్రి కెటిఆర్ మౌఖిక ఆదేశాల మేరకు ఒప్పందంలో మార్పులు చేశామని అందులో భాగంగానే నిధులు విడుదల చేశామని మెమోకు ఇచ్చి సమాధానం పేర్కొన్నట్లు తెలిసింది. అయితే ఈ విషయంలో మాజీ మంత్రి కెటిఆర్‌ను ప్రశ్నించే అవకాశం ఉంది. అంతేకాకుండా ఇ-రేస్ వ్యవహారం మొత్తంపై సిట్ వేయడమా? రిటైర్డ్ జడ్జికి అప్ప గించడమా అన్న విషయంపై కూడా సర్కార్ ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఇ- ≫2



శుక్రవారం నాసిక్‌లోని కాలారాం ఆలయాన్ని సందర్శించి శ్రమదానం చేస్తున్న ప్రధాని మోడీ

## ఆలయంలో మోడీ శ్రమదానం

**ముంబయి, జనవరి 12:** నాసిక్‌లో ప్రసిద్ధ కాలారామ్ ఆలయ పరిసరాల్లో నిర్వహించిన 'స్వచ్ఛభారత్'లో ప్రధాని మోడీ పాల్గొన్నారు. దేశంలో అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ సందడి మొదలైంది. మరి ≫2

# ఢిల్లీలో సిఎం రేవంత్

## పోటీ చేయాలని సోనియాను అడిగే అవకాశం

### కౌన్సిల్ సభ్యుల ఎంపిక, నామినేటెడ్ పదవులపై అధిష్ఠానంతో చర్చ

### 14న రాహుల్ న్యాయయాత్రలో పాల్గొని, అదే రోజు దావోస్‌కు పయనం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి12:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం ఢిల్లీ వెళ్లారు. ఈనెల 14వ తేదీన మణిపూర్‌లో ప్రారంభం కానున్న భారత్ న్యాయ యాత్రలో పాల్గొని,అదే రోజున దావోస్ వెళ్లనున్నారు. ఈలోగా రాష్ట్ర శాసనమండలిలో భర్తీ కావాల్సిన కౌన్సిల్ సభ్యుల ఎంపిక విషయంలో అధిష్ఠానంతో చర్చించి తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అదే విధంగా నామినేటెడ్ పదవుల విషయంలో కూడా కాంగ్రెస్ పెద్దలతో చర్చించి ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉండ టంతో శుక్రవారం మధ్యాహ్నం సిఎం రేవంత్ హుటాహుటిన ఢిల్లీ వెళ్లారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని కలిసి తెలంగాణ నుంచి పోటీ చేయాలని అడిగే అవకాశం ఉంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో పాటు, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కెసీ వేణుగోపాల్‌తో సమావేశమై రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులను వివరించే పనిలో ఉన్నట్లు సమాచారం. అదే విధంగా భర్తీ చేసేందుకు సిద్దంగా ఉన్న రెండు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది.

మరోవైపు ఎమ్మెల్యే కోటా కింద రెండు ఎమ్మెల్సీ పదవుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదలైనందున ఈనెల 18వ తేదీలోపు నామినేషన్ వేయాల్సి ఉండటంతో అభ్యర్థుల ఎంపిక విషయంలో తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఈ నాలుగు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై ఒక నిర్ణయానికి రావాల్సి ఉంది. అయితే ఎవరిని అభ్యర్థులుగా ఎంపిక చేస్తే పార్టీకి ఏ మాత్రం ప్రయోజనం చేకూరుతుంది. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు ఎలాంటి ప్రయోజనం చేకూరుతుందో కాంగ్రెస్ పెద్దలకు సిఎం రేవంత్‌రెడ్డి వివరించే పనిలో ఉన్నట్లు సమాచారం. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, నామినేటెడ్ పదవులకు నాయకులమ ఎంపిక చేయడం కీలకం కావడంతో గురువారం,శుక్రవారం సిఎం ఇంటికి పరిమితమై వీటిపై కసరత్తు చేసినట్లు తెలుస్తోంది. ఈ నాలుగింటిలో ఒకటి ఓసీ, ఒకటి బీసీ, ఒకటి మైనారిటీ, ఒకటి ఎస్సీకి ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో ఎమ్మెల్సీ పదవులను ఆశిస్తున్న ఓసీలలో తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, కాంగ్రెస్ ప్రోటో కాల్ చైర్మన్ వేణుగోపాల్‌రావు, మాజీ మంత్రి చిన్నారెడ్డి, పటేల్ రమేశ్‌రెడ్డి, బీసీలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఈరావత్రి అనిల్‌కుమార్,మైనారిటీల్లోమ మస్కతి డైరీ సంస్థ ≫2

# పల్లెకు పోదాం.. పండుగ చేద్దాం!



శుక్రవారం హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై టోల్‌ప్లాజావద్ద బారులు తీరిన వాహనాలు

- గ్రామాలకు తరలుతున్న పట్నం వాసులు
- హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్‌లు
- కిటకిటలాడుతోన్న బస్‌స్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు
- ప్రయాణికులను దోచుకుంటున్న ప్రైవేటు ట్రావెల్స్

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రమంతా సందడి వాతా వరణం నెలకొంది. ఈ పండుగను జరుపుకోవడానికి నగరాల నుంచి ప్రజలు పల్లె బాట పట్టారు. సొంతూళ్లలో పండుగను జరుపుకోవడానికి వ్యక్తిగత వాహనాలలో పయనమయ్యారు. దీంతో హైవేలపై వాహనాల సంఖ్య పెరిగి భారీగా ట్రాఫిక్ జాం అవుతోంది. ఈ నేపథ్యంలో టోల్‌బూత్‌ల వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరుతు న్నాయి. శని, ఆదివారం వారాంతపు సెలవులతో పాటు భోగి, సంక్రాంతి పండుగల సెలవులు వరుసగా వస్తుండటంతో ప్రజలు కుటుంబ సమేతంగా బయల్దేరుతుండటంతో ఉదయం నుంచే రాష్ట్రంలోని రహదారులన్నీ కిటకిటలాడుతున్నాయి. కాగా సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది.

దీంతో పంతంగి, కొర్లపహడ్, మాడ్గులపల్లి టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు నిలిచిపోకుండా టోల్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. దీంతో ట్రాఫిక్ కొంతమేర తగ్గింది. ఇక దగ్గరి ప్రాంతాలకు వెళ్లే ప్రజలు బైకులు, కార్లు వంటి వ్యక్తిగత వాహనాలపై వెళుతుండగా, సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు బస్సులను ఆశ్రయిస్తున్నారు. ఈ కారణంగా బస్టాండ్లలో ప్లాట్‌ఫామ్‌లు కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి ప్రాంతాల నుంచి స్వస్థలాలకు ప్రయాణికులు వెళుతున్నారు. ఈ ప్రాంతాలకు వెళ్లే ప్రజల కోసం టీఎస్, ఏపీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్ సర్వీసులను ఏర్పాటు చేశాయి. సంక్రాంతి పండుగ సమీపిస్తుండటంతో ప్రజలు పల్లెబాట పట్టారు. రాష్ట్ర రాజధాని హైదరా బాద్‌లో నివాసం ఉంటున్న వారంతా తమ సొంతూళ్లకు పయనమయ్యారు. పండుగ రద్దీ దృష్ట్యా పలు ప్రాంతాలకు వెళ్లేందుకు ≫2

## టిఎస్‌పిఎస్సీ చైర్మన్, సభ్యుల నియామకానికి నోటిఫికేషన్

### 18వ తేదీ సాయంత్రంలోగా దరఖాస్తులు

### మరో సభ్యురాలు సుమిత్ర ఆనంద్ రాజీనామా

### ఇంకా కొనసాగుతున్న అరుణకుమారి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జనవరి12:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్సీ) చైర్మన్,సభ్యుల నియామకానికి నోటిఫికేషన్ విడుదలైంది. ఈనెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవా లని సూచించింది. అర్హులైన అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు నమూనా పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించింది.మ ఆ దరఖాస్తులను ఈనెల 18వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు నోటిఫికేషన్‌లో పొందుపరిచిన మెయిల్‌కు పంపించవచ్చని పేర్కొంది. ఎస్‌పిఎస్సీ చైర్మన్,సభ్యుల పదవులకు కావాల్సిన అర్హతలు,ఇతర వివరాలను ఈ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపింది. టిఎస్ పిఎస్సీ చైర్మన్ బి.జనార్దన్‌రెడ్డి,సభ్యులు ఆర్.సత్యనారాయణ, కారం రవీందర్‌రెడ్డి, బండి లింగారెడ్డిల రాజీనామాలను గవర్నర్ తమిళిసై ఆమోదించిన విషయంతెలిసిందే. వారిరాజీనామాలు ఆమోదం పొందిన నేపథ్యంలో చైర్మన్,సభ్యుల నియామకానికి తాజాగా రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రశ్న పత్రాల లీకేజీ నేపథ్యంలో కమిషన్ తీరుపై అభ్యర్థుల నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. ≫2

# అన్ని జిల్లాల్లో 'స్కిల్' వర్సిటీలు

## నైపుణ్య కేంద్రాలు కూడా ఏర్పాటు

### రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు త్వరలో భర్తీ: ఐటి మంత్రి శ్రీధర్‌బాబు



శుక్రవారం బాజ్‌మేళాను ప్రారంభించిన అనంతరం నియామకపత్రాలను అందిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జనవరి 12 ప్రభాతవార్త:** యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడానికి హైదరాబాద్ నగరంలోనే కాకుండా రాష్ట్రంలోని ప్రతి జిల్లాల్లో స్కిల్ యూనివర్సిటీలతో పాటు స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొ న్నారు. జాతీయ యువజన దినోత్సవాలకు పురస్కరించుకుని రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ కమీషనర్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం స్వామివివేకానంద జయంతి కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు.

టిస్టెప్ జనరల్ మేనేజర్ కె.వేణుగోపాలరావు అధ్యక్షతన నగరంలోని బోట్స్ క్లబ్ వద్ద యువజన సర్వీసుల శాఖ కమిషనర్ కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరైన స్వామి వివేకానందుడి విగ్రహానికి రాష్ట్రయువజన సర్వీసుల శాఖ ముఖ్యకార్యదర్శి సభ్యసాచి ఘోష్, యువజన సర్వీసుల శాఖ డైరెక్టర్ డాక్టర్ వి. వెంకటేశ్వర్లుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నిరుద్యోగ యువతీ యువకులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఈనాటి యువత స్వామి వివేకానందుడి బోధనలు అనుసరించి వారు ఎంచు ≫2



# 'రంగు' మారుతున్న ఓరుగల్లు 'గులాబీ'

## బిఆర్ఎస్ కార్పొరేటర్ల చూపు హస్తం వైపు

### మేయర్ గుండు సుధారాణిపై అవిశ్వాసం దిశగా అడుగులు!

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓరుగల్లు గులాబిలో అసమ్మతి జ్వాలలు రగులుతున్నాయి. తెలంగాణలో నూతనంగా కొలువైన హస్తం పార్టీకి బిఆర్ఎస్ నేతలు క్యూకడుతున్నారు. 2014నుండినేటి వరకు రెండు పర్యాయాలు చారిత్రాత్మకమైన ఓరుగల్లు కార్పొరేషన్‌పై గులాబి జెండా ఎగిరిన విషయం విదితమే. కాగా రోజు రోజుకు మారుతున్న రాజ కీయ పరిణామాల నేపథ్యంలో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని బిఆర్ఎస్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఒక్కొక్కరు బిఆర్ఎస్‌ను వీడి హస్తం వైపు చూస్తు న్నారు. ముఖ్యంగా ఓరుగల్లు నగరం కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు లతో పాటు ఓరుగల్లు నగర ట్రైసిటీ ముగ్గురు ఎమ్మెల్యేలు త్రిముఖ వ్యూహం రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఓరుగల్లు నగర కార్పొరేషన్ పరిధిలో వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలే కాకుండా నగర విలీన గ్రామాలైన వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గ పరిధిలోని కొన్ని డివిజన్లు నగర కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందే నగర తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలపై గుర్రుమీద ఉన్న గులాబి కార్పొరేటర్లు నగర మేయర్ గుండు సుధారాణిపై అలుకబూనిన నగర కార్పొరేటర్లు హస్తం పార్టీలోకి చేరడానికి సిద్ధం అవ్వగా బిఆర్ఎస్ అదిష్టానం బుజ్జగించడంతో ఎన్నికల ముందు హస్తం పార్టీలోకి పోవాల్సిన కార్పొరేటర్లు తాత్కలికంగా ఆగారు.

కాగా తెలంగాణలో అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ వైపు కార్పొరేటర్లను హస్తం పార్టీలోకి తీసుకోవడానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిలు, ముగ్గురు ఎమ్మెల్యేలు త్రిముఖ వ్యూహంతో పావులు కదుపుతుండగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, ఎలాగైనా ఓరుగల్లు కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని వ్యూహరచన చేస్తు న్నట్లుగాతెలుస్తోంది. వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 66 డివిజన్లు ఉండగా ≫2



కారుకు భారత్ జోడోయాత్ర స్టిక్కర్ అతికిస్తున్న ఖర్గే

# మణిపూర్ నుంచే రాహుల్ యాత్ర

### మారిన వేదిక.. రేపు మొదలు

**న్యూఢిల్లీ, జనవరి 12:** భారత్ జోడో న్యాయ్ యాత్రకు మణిపూర్ ప్రభుత్వం అనుమతి నిరాకరిం చడంతో యాత్రకు ఆదిలోనే ఆటంకాలు ఎదుర య్యాయని అందరూ భావించారు. పార్టీకేడర్‌కూడా అనిశ్చిత స్థితిని ఎదురొనకంది. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం మణిపూర్‌లోని తౌబాల్‌జిల్లాలోని ఒకప్రైవేటు గ్రౌండ్‌నునంచి ప్రారంభం అవుతుందని ఎఐసిసి ప్రకటించింది. రాష్ట్రరాజధాని ఇంఫాల్ నుంచి కాకుండా ఈనెల 14వ తేదీన ప్రైవేటు గ్రౌండ్‌నుంచి ప్రారంభిస్తామని ఎఐసిసి ప్రతినిధులు ప్రకటించారు. మణిపూర్ కాంగ్రెస్ అద్యక్షుడు మేఘ చంద్ర సింగ్ మాట్లాడుతూ తాము యాత్రకు అను మతినివ్వాలని హప్తా కాంగేజీబంగ్ గ్రౌండ్‌నుంచి ప్రారంభించాలని నిర్ణయించినట్లు అనుమతులు కోరామని, అయితే రాష్ట్రప్రభుత్వం కొన్ని షరతు లతోకూడిన అనుమతి ఇచ్చిందని, దీనితోపార్టీ వేదికను 34 కిలోమీటర్ల దూరంలోని ప్రైవేటు గ్రౌండ్‌కు మార్చినట్లు పిసిసి అధ్యక్షుడు తెలిపారు.ఇంఫాల్‌లోనిపబ్లిక్‌గ్రౌండ్ నుంచి ≫2



# బిజెపికి జయసుధ రాజీనామా

## కాంగ్రెస్‌లో చేరే అవకాశం?

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ (బిజెపి) రాష్ట్ర శాఖకు మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఆ పార్టీ నేత విక్రమ్ గౌడ్ బిజెపికి రాజీనామా చేసి కంగుతినిపించారు. తాజాగా ప్రముఖ సినీనటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ బిజెపికి షాకిచ్చారు. పార్టీ తనను పట్టించుకోవడం లేదని, ఈ నెలాఖరు వరకు చూస్తానని, తన పట్ల పార్టీ వైఖరి మారకపోతే భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తానని గురువారం విమర్శలు ≫2



శుక్రవారం నవీ ముంబయిలో దేశంలోనే అత్యంత పొడవైన సముద్రపు వంతెన అటల్ సేతును ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

## దేశంలో అతి పొడవైన సముద్రపు వంతెన

# ప్రారంభించిన ప్రధాని మోడీ

**ముంబయి, జనవరి 12:**దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెన 'ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్ (ఎంటీహెచ్ఎల్)ను ప్రధాని మోడీ ప్రారంభించారు.ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ప్రారంభించారు. ముంబయిలోని సేవ్రీ నుంచి రాయ్ నుంచి రాయ్‌గఢ్ జిల్లాలోని నవా శేవాను కలుపుతూ దీనిని సిద్ధం చేశారు. మాజీ ప్రధాన మంత్రి ఆటల్ బీహార్ వాజ్‌పేయీ గౌరవార్థ ఎంటీహెచ్ఎల్‌కు 'అటల్ సేతు'గా నామకరణం చేశారు. రూ.21,200కోట్ల వ్యయంతో ఆరు లేన్లుగా ఈ వంతెనను నిర్మించారు. ముంబయి, నవీ ముంబయిల మధ్య ప్రయాణీనికి ప్రస్తుతం రెండు గంటల సమయం పడుతుండగా, కొత్తగా నిర్మించిన వంతెనతో 15-20నిమిషాల్లో చేరుకోవచ్చు. మొత్తం పొడవు 21.8కి.మీలు కాగా.. 16కి.మీలకు పైగా అరేబియా సముద్రంపై ఉంటుంది. భూకంపాలను సైతం తట్టుకొనేలా దీని నిర్మాణంలో అధునాతన సాంకేతికతను ఉపయోగించారు. దీనికి ముందు మోడీ నాసిక్‌లో మెగా రోడ్‌షోలో పాల్గొన్నారు.

## సిఎం రేవంత్

>> అధినేత మస్కతి, విద్యాసంస్థల అధినేత జాఫర్ జావిద్,మైనారిటీ సెల్ జాతీయ కార్యదర్శి ఫయూమ్ ఖరేషి, మహబూబ్‌నగర్ మాజీ డిసిసి అధ్యక్షుడు ఒబుదుల్లా కొత్వాల్, ఎస్సీకి ఇవ్వాల్సి వస్తే అద్దంకి దయాకర్ తదితరులు ఉన్నారు. వీరిలోనే ఎంపిక చేస్తారా? లేక కొత్తవారు తెరపైకి వస్తారా? అనేది వేచి చూడాలి. ఈనెల 14వ తేదీన మణిపూర్‌లో న్యాయ యాత్ర ప్రారంభోత్సవమ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత అదే రోజు ఢిల్లీ చేరుకుని మంత్రి శ్రీధర్‌బాబు,అధికారుల బృందంతో కలిసి దావోస్ వెళ్తారు. 15,16,17,18 తేదీలలో అక్కడ జరిగే కార్యక్రమాల్లో పాల్గొని పెట్టుబడులను ఆకర్శించేందుకు చొరవ చూపుతారు.మ ఆ తర్వాత లండన్ వెళ్తారు. అక్కడ ఒక రోజు ఉండి ఈనెల 20వ తేదీన తిరగి వస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## మోడీ శ్రమదానం

>> కొన్ని రోజుల్లో విగ్రహప్రాణ ప్రతిష్టచేయనున్న నేపథ్యంలో ప్రత్యేక అనుష్ఠానం అనుసరిస్తానని ప్రధాని మోడీ ఇప్పటికే వెల్లడించారు. మహారాష్ట్రలోని నాసిక్ పర్యటలో ఉన్న ప్రధాని.. అక్కడి ప్రసిద్ధ కాలారామ్ ఆలయాన్ని సందర్శించారు. 'స్వచ్ఛ భారత్'లో భాగంగా ఆలయ పరిసరాలను స్వయంగా శుభ్రం చేశారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన రామాయణ పారాయణంలో పాల్గొన్నారు. 'సంత్ ఏక్‌నాథ్ మరాఠీలో రచించిన 'భావార్థ రామయణం'లో శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చే ఘట్టాన్ని వివరిస్తూ సాగే శ్లోకాలను విన్నాను. ఈ పారాయణం చాలా ప్రత్యేకమైన అనుభవం' అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు.

# నియామకానికి నోటిఫికేషన్

>> టిఎస్‌పిఎస్సీ కార్యాలయం నుంచే ప్రశ్న పత్రాలను పెన్‌డ్రైవ్ ద్వారా తస్కరించినా గుర్తించడంలో విఫలమైందని,. పటిష్టమైన కంప్యూటర్ వ్యవస్థ లేదన్న ఆరోపణలు వచ్చాయి. కమిషన్ చైర్మన్‌ను తొలగించి, బోర్డును పూర్తిగా ప్రక్షాళన చేయాలని రాజకీయపార్టీలు, నిరుద్యోగులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత డిసెంబర్ 11న సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన అనంతరం జనార్ధన్‌రెడ్డి రాజీనామా చేశారు. ఆ తర్వాత మరో ముగ్గురు సభ్యులు రాజీనామాలు సమర్పించారు. జనవరి 10న వారి రాజీనామాలను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోదించారు.

**మరో టిఎస్‌పిఎస్సీ సభ్యురాలు రాజీనామా**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యురాలు సుమిత్ర ఆనంద్ తనోబా తన పదవికి రాజీనామా చేశారు. ప్రభుత్వం మారడం... ఇటీవల జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో కలత చెందిన ఆమె శుక్రవారం గవర్నర్‌కు తన రాజనీమా లేఖను పంపించారు. వ్యక్తుల కారణంగా వ్యవస్థపై మచ్చ పడిందని జరిగిన దుష్పరిణామాలకు సభ్యులుగా తమ ప్రమేయం ఏమీ లేదని ఆయినా కమిషన్ మార్చే ప్రక్షాళన అనే స్థాయిలో జరిగిన ప్రచారం తీవ్రంగా బాధించిందని సుమిత్రా నంద్ అన్నారు. ఉద్యోగ నామ సంవత్సరం అనుకున్న సంవత్సరమే ఎన్నికల సంవత్సరం కావడం వల్ల తాము ఉద్యోగ నియామక ప్రక్రియను సజావుగా జరపలేకపోయామని సుమిత్రానంద్ విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికే టిఎస్‌పిఎస్సీ చైర్మన్ డాక్టర్ బి.జనార్ధన్‌రెడ్డి, సభ్యులు బండి లింగారెడ్డి, ఆర్. సత్యనారాయణ,కారం రవీందర్‌రెడ్డిలు రాజీనామాలు సమర్పించారు. వీరి రాజీనామాలను ఇటీవలే గవర్నర్ ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజీనామా చేయాలని నిర్ణయించుకున్న సుమిత్ర ఆనంద్ తనోబా శుక్రవారం టిఎస్‌పిఎస్సీ కార్యాలయానికి చేరుకుని, తన సిబ్బంది ద్వారా గవర్నర్‌కు రాజీనామా లేఖను పంపించారు. ప్రస్తుతం కోట్ల అరుణకుమారి ఒక్కరే కమిషన్ సభ్యురాలి కొనసాగుతున్నారు. ఇదిలా ఉండగా, బోర్డులో సగం మంది ప్రభుత్వ అధికారులను, మిగతా వారిని వివిధ రంగాల్లో సేవలందించిన ప్రముఖులను నియమిస్తారు. దరఖాస్తు చేసుకునే వారు పదేళ్ల పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు చేసి ఉండాలి లేదా న్యాయ,సైన్స్ అండ్ టెక్నాలజీ, సోషల్ సైన్స్,అకడమిక్స్ రంగాల నేపథ్యం కలిగి ఉండాలి.

# ఓరుగల్లు 'గులాబీ'

>>అందులో గత కార్పొరేషన్ ఎన్నికల్లో నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేవలం నాలుగు కార్పొరేషన్లకే పరిమితమైంది. 9 బిజెపి పార్టీ గెలుచుకోగా, 48 కార్పొరేట్ స్థానాలను గులాబి పార్టీ గెలుచుకుంది. మిగతావిస్వతంత్రులు గెలుపొందారు. కాగా రాబోయే మే నెల వరకు మేయర్ సీటుకు ఎలాంటి డోకా లేదు కాని మూడు నెలల ముందు నుంచే కార్పొరేటర్లంతా మేయర్ గుండు సుధారాణిపై అవిశ్వాసానికి అడుగులు వేస్తుండటంతో ఇటీవలనే పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ఆధ్వర్యంలో వర్ధన్నపేట పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఆరుగురు కార్పొరేటర్లు సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. దీంతో నాలుగురే కార్పొరేటర్లు కలిగి ఉన్న హస్తంపార్టీకి కార్పొరేటర్ల సంఖ్య పదికి చేరడంతో ఇందులో నలుగురు ఎమ్మెల్యేలకు ఓటు హక్కు ఉండటంతో ఈ సంఖ్య 14కు చేరింది.కాగా నగర మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టా లంటే కాంగ్రెస్ పార్టీకి 34 మంది కార్పొరేటర్లు అవసరం కానుంది. కాగా తూర్పు నియోజకవర్గం నుండి మరో 13మంది కార్పొరేటర్లు హస్తం పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి కొండా దంపతుల అనుమతి కోసం ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలనే కొంత మంది కార్పొరేటర్లు మంత్రి కొండా సురేఖను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావును కలిసి పార్టీలో చేరుతామని మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది. తనపై రాబోయే మే నెలలో సొంత పార్టీ బిఆర్ఎస్ కార్పొరేటర్లు అవిశ్వాసం పెడుతారే ఒమోనన్న అభద్రత భావం ఓ వైపు, నగరంలోని చాలా మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో తానే గులాభిని వీడి హస్తం పార్టీలో చేరడానికి అడుగులు వేస్తే ఎలా ఉంటుందో అని వ్యూహ రచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

## జయసుధ రాజీనామా

>> గుప్పించిన విషయం తెలిసిందే. బిజెపిపై విమర్శలు సంధించిన 24గంటల లోపే బిజెపికి రాజీనామా చేశారని సమాచారం. తన రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్‌రెడ్డికి పంపించారు. దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికి సన్నిహితురాలైన జయసుధ కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కాంగ్రెస్ నాయకురాలు షర్మిలతో సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది.



శుక్రవారం ఒడిశాలోని చాందీపూర్‌నుంచి ఆకాశ్ క్షిపణిని పరీక్షిస్తున్న దృశ్యం

# 'ఆకాశ్' క్షిపణి పరీక్ష విజయవంతం

**న్యూఢిల్లీ, జనవరి 12:** భారత్ దేశీయంగా అభివృద్ధి చేసిన క్షిపణి ఆకాశ్ ఎన్‌జిని నేడు విజయవంతంగా పరీక్షించారు. ఒడిశాలోని చాందీపూర్‌లో ఉన్న సమీకృత పరీక్ష వేదిక నుంచి దీనిని ప్రయోగించారు. తక్కువ ఎత్తులో అత్యంత వేగంగా ప్రయాణిస్తున్న మానవ రహిత విమానాన్ని ఇది ధ్వంసం చేసింది. త్వరలోనే మన రక్షణ బలగాలు దీనిని పరీక్షించడానికి మార్గం సుగమమైంది. ఆకాశ్ ఎన్‌జీ 80 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు. నేటి పరీక్షల్లో లక్ష్యాన్ని విజయవంతంగా అడ్డుకుని పేల్చి వేసింది. ఆకాశ్ పూర్తి ఆయుధ వ్యవస్థ పనితీరును అంచనావేశాం. దీనిలో దేశీయంగా అభివృద్ధి చేసిన రేడియో ఫ్రీక్వెన్సీ సీకర్, లాంచర్, మల్టీఫంక్షన్ రాడార్, కమాండ్, కంట్రోల్ కమ్యూనికేషన్ వ్యవస్థలను అమర్చారు అని రక్షణ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. ఈ పరీక్షను పలురాడార్లు, టెలిమెట్రీ, ఎలక్ట్రో, ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్‌లు అత్యంత జాగ్రత్తగా పరిశీలించి డేటాను సేకరించాయి. దీంతోపాటు డిఆర్‌డివో, వాయుసేన, బిడిఎల్, భారత్ ఎలక్ట్రానిక్స్ సీనియర్ అధికారులు పర్యవేక్షించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డిఆర్‌డివోతో పాటు ఇతర అధికారులను అభినందించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థ సామర్థ్యాన్ని ఇది పెంచిందన్నారు.

# ఉదయసముద్రం భూసేకరణకు 100 కోట్లు

## మలిదశ భూసేకరణకు మరో 100 కోట్ల ప్రతిపాదన

**హైదరాబాద్,జనవరి 12,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లారైతాంగానికి సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలుచేపట్టాలని, ఉదయసముద్రం ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించడానికి తొలిదశభూసేకరణ కోసం వంద కోట్ల రూపాయలు విడుదల చేస్తామని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి, సాగునీటి పారుదలశాఖ మాత్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. డా.బిఆర్‌అంబెద్కర్ సచివాలయంలో శుక్రవారం నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన సమీక్షలో మంత్రులు ఇరువురు మాట్లాడుతూ జిల్లాలో అసంపూర్తిగా వున్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వేగిరపరచాలని దానికి కావాల్సిన కార్యాచరణ తయారు చేయించాలని దిశా నిర్ధేశించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నల్లగొండజిల్లా ప్రాజెక్టుల పట్ల సానుకూలంగా ఉన్నారని ప్రాజెక్టులు పూర్తిచేయడానికి సహకారం అందిస్తామని వారు చెప్పారు. ఉదయ సముద్రంను రెండు ప్యాకేజిలలో పూర్తి చేస్తామని మొదటి దశకు 50వేల ఎకరాలు ,రెండో దశలో 50వేల ఎకరాలకు నీరు ఇస్తామని తెలిపారు. రెండో దశలో 50వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు కూడా మరో 100 కోట్ల రూపాయలు విడుదల కూడా త్వరలో చేయబోతామని వారు వివరించారు.

గత ప్రభుత్వంలో నల్లగొండ సాగునీటి ప్రాజెక్టులకు తీరని అన్యాయం జరిగిందని మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును కూడా నిర్లక్ష్యం చేసి అసంపూర్తిగా వదిలేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బిసి పనులు 90శాతం పూర్తి అయినది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నల్లగొండ జిల్లాలో ప్రతి ఇంచు సాగుతాగునీటితో తడిపేందుకు చిత్తశుద్ధితో ఉందని ఆయన తెలిపారు. నల్లగొండ జిల్లాకు చెందిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సాగునీటి పారుదలశాఖ మంత్రిగా ఉండటం జిల్లా ప్రజల అదృష్టమని ఆయన అభిప్రాయపడ్డారు. సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ లక్ష ఎకరాలకు సాగునీరు అందించే ఉదయసముద్రం బ్రహ్మణవెల్లముల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కెనాల్స్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బిసి టన్నెల్ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని ఆయన అధికారులను కోరారు.ఎస్ఎల్‌బిసి కాలువలు వరదకాలువలు పూర్తిగా కాంగ్రెస్ హాయాంలో చేసినా వాటి నిర్వహణకు గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆయన తెలిపారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:12/01/24

| DAY - SINGAM SERIES Dr No:221 | DAY - KUIL SERIES Dr No:221 |
|---|---|
| 1st Prize Rs.100000/- 628920 | 1st Prize Rs.100000/- 831894 |
| 2nd Prize Rs.7000/- 25145 | 2nd Prize Rs.7000/- 32326 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00753 05554 10556 18200 32691 | 01610 05668 05845 13781 19514 |
| 36384 49299 63904 71899 84881 | 56896 76381 78025 96309 96968 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0874 1924 2747 3470 3519 5056 5209 | 0162 3194 3338 5152 5467 5690 6156 |
| 8067 8294 9650 | 7579 8466 9306 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1064 4106 4252 4510 5972 6335 6819 | 2817 5743 5789 5864 5935 7099 7678 |
| 8528 9860 9917 | 7874 8530 9045 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0140 1551 3225 5197 6709 7850 9209 | 0043 1895 3878 5313 6250 7596 9310 |
| 0185 1571 3399 5460 6769 7914 9357 | 0088 1969 3884 5320 6271 7605 9325 |
| 0283 1651 3453 5558 6903 8022 9434 | 0141 2209 4026 5330 6360 7631 9419 |
| 0396 1663 3561 5592 6960 8128 9457 | 0263 2272 4110 5470 6420 7677 9451 |
| 0526 1774 3678 5685 6978 8155 9471 | 0426 2307 4296 5493 6503 7724 9499 |
| 0713 1810 3735 5751 7083 8167 9618 | 0632 2309 4312 5602 6688 7727 9626 |
| 0740 2075 4157 5795 7107 8251 9621 | 0654 2436 4357 5653 6770 7903 9820 |
| 0832 2166 4205 5845 7192 8315 9848 | 0681 2586 4475 5723 6793 8091 9909 |
| 0923 2170 4315 5862 7408 8359 9991 | 0786 2851 4574 5792 6886 8363 9910 |
| 0927 2298 4378 5888 7416 8394 9998 | 0814 2937 4736 5810 7063 8672 9980 |
| 0983 2487 4641 6080 7436 8597 | 1106 3158 4739 5962 7198 8757 |
| 0986 2758 4701 6166 7562 8787 | 1128 3457 4948 6029 7299 8792 |
| 1107 3019 4817 6399 7628 8794 | 1269 3573 5027 6065 7468 8850 |
| 1368 3088 4911 6526 7740 8994 | 1330 3625 5032 6169 7576 8918 |
| 1543 3151 5025 6687 7773 9144 | 1689 3772 5035 6205 7589 9225 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:12/01/24

| DAY - ROSA SERIES Dr No:221 | DAY - DEAR SERIES Dr No:221 |
|---|---|
| 1st Prize Rs.100000/- 169428 | 1st Prize Rs.100000/- 345813 |
| 2nd Prize Rs.7000/- 50380 | 2nd Prize Rs.7000/- 56706 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12169 13911 19518 24130 50898 | 05477 29593 29911 52625 63084 |
| 64756 65244 72564 90679 95296 | 64728 73690 84989 89346 94785 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1531 1671 1860 2729 3700 5524 7580 | 2689 4985 4988 5594 7070 7336 8625 |
| 8124 8717 9432 | 8791 9158 9276 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0800 1156 3113 4048 4303 5623 9181 | 2182 2917 3247 4144 5754 6856 7446 |
| 9398 9671 9708 | 9439 9456 9887 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0132 1337 2681 4994 5929 7072 8626 | 0017 1409 2506 3836 6344 7978 9203 |
| 0138 1504 2835 5082 6051 7127 8711 | 0306 1481 2562 3913 6477 8010 9469 |
| 0222 1528 3232 5187 6108 7134 8938 | 0644 1628 2617 4041 6762 8048 9502 |
| 0343 1606 3266 5209 6153 7135 9018 | 0723 1816 2720 4444 6902 8156 9715 |
| 0395 1737 3412 5245 6249 7185 9084 | 0939 1860 2721 4507 7106 8288 9717 |
| 0435 1804 3297 5273 6340 7216 9087 | 1019 1958 2755 4557 7107 8477 9841 |
| 0451 1876 3657 5327 6383 7285 9094 | 1042 1999 2762 4873 7155 8603 9846 |
| 0477 2055 3762 5417 6398 7290 9098 | 1081 2056 2766 4900 7156 8671 9876 |
| 0677 2100 4229 5442 6403 7499 9322 | 1186 2089 2795 5034 7343 8707 9884 |
| 0703 2239 4391 5489 6413 7503 9373 | 1192 2105 3000 5297 7428 8756 9972 |
| 0878 2298 4396 5561 6444 7593 9804 | 1237 2106 3159 5514 7470 8770 |
| 0974 2361 4397 5593 6503 7899 | 1242 2213 3273 5946 7471 8772 |
| 1024 2433 4409 5620 6521 8068 | 1245 2311 3397 5957 7577 8821 |
| 1040 2442 4455 5638 6651 8245 | 1274 2451 3509 6008 7800 8974 |
| 1148 2631 4550 5641 6724 8428 | 1314 2498 3674 6315 7819 9025 |
| 1255 2668 4664 5864 6907 8460 | |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:12/01/24

| DAY - THANGAM SERIES Dr No:221 | DAY - VAIRAM SERIES Dr No:80 |
|---|---|
| 1st Prize Rs.100000/- 291329 | 1st Prize Rs.50000/- 513321 |
| 2nd Prize Rs.7000/- 42485 | 2nd Prize Rs.7000/- 03227 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06138 16785 22830 27927 35459 | 00309 04554 05253 07857 17797 |
| 37775 50750 54418 63084 71351 | 42387 61755 67967 90311 93658 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0470 0967 1328 1575 2097 3915 4919 | 1260 1338 5634 5766 5853 6325 7332 |
| 5240 7423 9748 | 8965 9093 9563 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1832 2524 3595 4340 5674 6009 6220 | 1320 3170 5087 5286 6659 7363 8552 |
| 6287 6336 7063 | 8595 9499 9867 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1678 3976 4981 6104 7579 8764 | 0052 1958 3200 4588 6684 7974 9471 |
| 0019 1773 4144 5024 6161 7706 9294 | 0075 2180 3255 4607 6735 8200 9614 |
| 0113 1941 4173 5172 6170 7956 9303 | 0335 2204 3284 4614 6782 8340 9754 |
| 0207 2254 4281 5294 6322 8035 9377 | 0350 2215 3288 4806 6826 8389 9773 |
| 0309 2544 4342 5300 6586 8051 9457 | 0711 2220 3301 4818 6929 8451 9840 |
| 0370 2624 4376 5340 6636 8070 9489 | 0815 2421 3421 4857 6968 8506 9937 |
| 0473 2651 4380 5410 6670 8081 9624 | 0924 2445 3531 4874 7029 8742 9967 |
| 0881 2807 4438 5438 6705 8154 9841 | 1341 2492 3622 4884 7106 8826 9987 |
| 1164 2966 4467 5523 6743 8249 9915 | 1429 2496 3797 5218 7381 8970 9995 |
| 1254 3006 4483 5785 6786 8299 9932 | 1582 2562 3832 5377 7556 9043 9997 |
| 1272 3039 4501 5870 6947 8327 | 1654 2665 3847 5450 7706 9077 |
| 1392 3140 4638 5946 7131 8346 | 1671 2732 4057 5792 7787 9151 |
| 1471 3170 4676 5992 7395 8646 | 1728 2871 4155 5829 7828 9232 |
| 1599 3547 4825 6003 7427 8699 | 1778 2970 4300 6132 7918 9251 |
| 1625 3672 4956 6047 7439 8729 | 1791 3107 4523 6569 7963 9385 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:12/01/24

| DAY - NALLANERAM SERIES Dr No:221 | DAY - MANI SERIES Dr No:80 |
|---|---|
| 1st Prize Rs.50000/- 431242 | 1st Prize Rs.50000/- 719227 |
| 2nd Prize Rs.7000/- 84382 | 2nd Prize Rs.7000/- 35720 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17103 38470 52314 52548 54079 | 01695 06107 10874 16788 24169 |
| 58054 61805 71677 72308 80792 | 35787 38013 50456 69674 81140 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0363 0786 2241 3385 4498 4670 4792 | 1447 3219 6924 6954 7141 7143 7274 |
| 7829 8152 8613 | 7754 8746 9640 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2430 3394 4094 4829 5619 6633 6807 | 0252 0700 2730 5103 5559 8211 8886 |
| 8243 8498 8683 | 9464 9595 9622 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0271 1732 2951 4531 6035 7782 9199 | 0029 1031 2941 4191 5563 6910 8830 |
| 0437 1774 3041 4545 6523 7908 9222 | 0331 1297 2944 4202 5571 7124 8896 |
| 0465 1879 3104 4546 6548 8029 9253 | 0394 1471 2963 4216 5600 7199 9173 |
| 0550 1961 3147 4619 6763 8049 9418 | 0415 1544 2991 4342 5683 7206 9180 |
| 0607 2110 3163 4698 6875 8128 9525 | 0428 1769 3051 4548 5751 7267 9192 |
| 0614 2331 3228 4717 6992 8203 9538 | 0546 2156 3060 4677 5900 7461 9199 |
| 0679 2536 3418 4772 7210 8391 9606 | 0649 2172 3072 4991 6038 7768 9494 |
| 0820 2543 3529 4783 7253 8670 9683 | 0668 2377 3200 5047 6073 7905 9647 |
| 1100 2732 3734 4835 7296 8684 9891 | 0755 2509 3274 5110 6088 8058 9718 |
| 1217 2752 3872 5008 7427 8716 9893 | 0871 2510 3359 5123 6151 8324 9787 |
| 1457 2782 3896 5016 7556 8736 | 0872 2553 3360 5300 6303 8407 |
| 1525 2793 4130 5538 7561 8901 | 0919 2629 3644 5309 6340 8541 |
| 1654 2840 4318 5806 7647 8975 | 0959 2838 3892 5518 6496 8551 |
| 1684 2882 4345 5825 7690 9038 | 0961 2866 4064 5521 6552 8633 |
| 1711 2938 4376 5979 7742 9194 | 0978 2911 4148 5544 6590 8716 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:12/01/24

| DAY - KUMARAN SERIES Dr No:221 | DAY - VISHNU SERIES Dr No:221 |
|---|---|
| 1st Prize Rs.50000/- 226371 | 1st Prize Rs.50000/- 935824 |
| 2nd Prize Rs.7000/- 77592 | 2nd Prize Rs.7000/- 73841 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06804 10577 33650 46426 66405 | 05441 13396 34404 43606 47236 |
| 71692 77181 91171 98642 99565 | 60808 67329 82722 84074 98278 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0746 1328 1507 3643 5798 6757 6844 | 0598 2367 2633 4521 4537 4748 5028 |
| 8371 8636 9067 | 5220 5668 8307 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3414 4600 5350 5536 5611 6508 7059 | 0021 2432 2711 4737 5459 5636 6474 |
| 8688 8788 8985 | 7437 7439 9526 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0011 1718 3149 4763 5990 7967 9415 | 0116 1399 2931 4158 5270 7318 9087 |
| 0154 1732 3173 4929 6150 8095 9522 | 0134 1471 3034 4230 5283 7589 9249 |
| 0193 1877 3299 4968 6315 8141 9560 | 0372 1506 3052 4289 5417 7660 9414 |
| 0202 1987 3388 4999 6622 8272 9594 | 0380 1518 3162 4487 5493 7671 9527 |
| 0235 2030 3551 5158 6752 8354 9646 | 0439 1542 3242 4507 5856 7875 9558 |
| 0268 2061 3658 5387 6845 8399 9662 | 0463 1580 3252 4556 5901 8133 9602 |
| 0774 2134 3727 5432 7070 8412 9696 | 0589 1865 3341 4612 5961 8264 9631 |
| 1078 2255 3744 5452 7131 8557 9712 | 0634 1963 3519 4618 6170 8280 9693 |
| 1115 2339 3898 5560 7190 8680 9716 | 0651 2168 3615 4780 6202 8338 9894 |
| 1133 2552 3901 5579 7269 8750 9961 | 0661 2184 3757 4858 6762 8387 9974 |
| 1230 2645 3934 5623 7334 8807 | 0667 2508 3776 4860 6892 8417 |
| 1325 2833 3959 5838 7571 8842 | 1029 2600 3905 4884 6942 8542 |
| 1531 2834 4521 5847 7576 8899 | 1097 2635 4001 4907 7100 8772 |
| 1621 2847 4731 5901 7651 9217 | 1141 2669 4009 4954 7303 8805 |
| 1698 2886 4758 5984 7777 9346 | 1378 2882 4056 5209 7305 8946 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:12/01/24

| SWARNALAXMI SERIES Dr No:221 | DAY - LION SERIES Dr No:80 |
|---|---|
| 1st Prize Rs.50000/- 258595 | 1st Prize Rs.50000/- 824731 |
| 2nd Prize Rs.7000/- 69638 | 2nd Prize Rs.7000/- 57965 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14407 25230 36648 47220 58131 | 13566 24275 24969 35517 35717 |
| 69174 71272 71940 82588 93747 | 46249 57772 68579 79232 81691 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0036 0996 1546 5312 5958 6109 6408 | 0219 1917 1968 2391 4199 5608 5837 |
| 7218 8404 9223 | 6327 7722 8503 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1307 1913 3824 5504 5568 6393 6531 | 0073 0133 0225 0479 0938 1938 2276 |
| 8539 9478 9989 | 3345 3606 8608 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0030 1297 3213 4470 6181 7661 9606 | 0096 2080 3278 4990 6782 7686 9006 |
| 0051 1514 3241 4555 6198 7667 9612 | 0103 2087 3478 5012 6785 7816 9104 |
| 0073 1604 3272 4585 6364 7718 9642 | 0239 2103 3546 5045 6831 7908 9141 |
| 0231 1627 3275 5003 6383 7729 9688 | 0526 2138 3623 5078 6857 7930 9196 |
| 0338 1693 3325 5175 6394 7836 9690 | 0539 2286 3684 5099 6917 7956 9201 |
| 0342 1707 3515 5278 6660 7879 9711 | 0786 2419 3771 5135 7068 8014 9206 |
| 0441 1752 3553 5304 6986 7954 9751 | 0990 2442 3823 5197 7128 8390 9671 |
| 0523 1968 3703 5404 7055 8121 9782 | 1222 2637 3871 5203 7180 8468 9758 |
| 0706 2048 3875 5467 7100 8164 9819 | 1594 2647 4105 5282 7214 8593 9849 |
| 0762 2429 3918 5525 7176 8650 9999 | 1596 2882 4186 5286 7217 8595 9949 |
| 0965 2532 4006 5666 7246 8677 | 1624 2940 4240 5318 7230 8714 |
| 1131 2539 4040 5768 7303 9242 | 1635 2951 4272 5677 7259 8785 |
| 1162 2585 4139 6043 7381 9349 | 1732 3022 4358 5983 7391 8887 |
| 1265 2892 4260 6046 7458 9407 | 1965 3149 4440 6284 7392 8971 |
| 1292 3111 4441 6145 7568 9505 | 2060 3258 4593 6762 7414 8997 |

# ఇ-రేస్‌పై సమగ్ర విచారణ?

>> రేస్ మొత్తం వ్యవహారంపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణకు ఆదేశించే అవకాశాలు స్పష్టంగా కనిస్తున్నాయి. అందులో భాగంగానే సిట్ వేస్తే బాగుంటుందా? లేదంటే రిటైర్డ్ జడ్జి విచారణ జరిపించడమా? అన్న వ్యవహారంలో న్యాయ నిపుణుల సలహాలను ప్రభుత్వం తీసుకుంటుంది. కాగా మూడోసారి మళ్లీ అధికారంలోకి వస్తామనే అతి ధీమాతోనే నిధుల విడుదల జరిగినట్లు తెలిసింది. ఎన్నికల ఫలితాలు వచ్చే నాటికి హడావుడి నిర్ణయం తీసుకోవడంతోనే ఇదంతా జరిగినట్లు సమాచారం. అధికారంలోకి రాగానే వెంటనే సంతకం చేస్తానన్న భరోసాతోనే నోట్ ఫైల్‌పై సంతకం పెట్టినట్లు అరవింద్‌కుమార్ సన్నిహితుల వద్ద వాపోయినట్లు తెలిసింది. అంతేకాకుండా మంత్రి కెటిఆర్ ఫోన్‌లో ఆదేశాల మేరకు నిధుల విడుదల చేసినట్లు అరవింద్‌కుమార్ మెమోకు సమాధానంలో పేర్కొన్నట్లు సమాచారం.

# పల్లెకు పోదాం.. పండుగ చేద్దాం!

>> టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. అయినప్పటికీ రద్దీకి అనుగుణంగా సరిపోను బస్సులు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణికులు ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు విజయవాడ, వైజాగ్, బెంగళూరు వెళ్లే ప్రయాణికులపై పండుగ పేరుతో సాధారణ చార్జీల కంటే ఎక్కువ చార్జీలు వసూలు చేస్తున్నారు. అధిక చార్జీల విషయం తెలంగాణ రవాణా శాఖ అధికారుల దృష్టికి రావడంతో సంబంధిత ఉన్నతాధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఒక్క గురు, శుక్రవారాలలోనే అధిక చార్జీలు వసూలు చేస్తున్న 79 ప్రైవేట్ ట్రావెల్స్‌పై చర్యలు తీసుకున్నారు. వీటికి రూ.35 వేల జరిమానా విధించారు. ఈ విషయంపై తెలంగాణ రవాణా శాఖ జాయింట్ కమిషనర్ రమేశ్ మాట్లాడుతూ పండగ సమయంలో అధిక చార్జీలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏపీకి చెందిన టాక్స్ లేని బస్సులు కూడా తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందనీ, వాటిని సీజ్ చేసినట్లు వెల్లడించారు. ప్రతీ రోజు ఉదయాన్నే స్పెషల్ డ్రైవ్ కొనసాగిస్తున్నామనీ, సంక్రాంతి పండుగ రద్దీ పేరుతో అధిక చార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్‌పై రవాణా శాఖకు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా రమేశ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అన్ని జిల్లాల్లో 'స్కిల్' వర్సిటీలు

>> కున్న లక్ష్యాన్ని పూర్తి చేసి జీవితంలో స్థిరపడాలన్నారు. తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయాలని సంకల్పించినట్లు, ప్రైవేట్‌రంగంలో ఉన్న అవకాశాలను కూడా సద్వినియోగం చేసుకోవడానికి యువతకు శిక్షణ అందిస్తామన్నారు. పెద్దఎత్తున నిరుద్యోగ యువత జాబ్‌మేళాలను సద్వినియోగంచేసుకుని ప్రైవేట్‌రంగంలో కూడా ఉద్యోగాలను కూడా వారికి అందించే విధంగా ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. భారతదేశంలోనే గొప్ప మానవ వనరులు ఏ రాష్ట్రంలో ఉన్నాయంటే అది తెలంగాణలోనే ఉండే విధంగా మా ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు. తెలంగాణ ఒక 'హ్యూమన్ రిసోర్స్ క్యాపిటల్' తయారు చేయడానికి తమ ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషిచేస్తుందన్నారు. యువత నిరుత్సాహ పడకుండా, నిర్లప్తతకు లోనుకాకుండా ఉండడంతో పాటు రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో యువతకు అండగా ఈ ప్రభుత్వం ఉంటూ వారికి అన్నివిధాలుగా తోడ్పాటును అందిస్తామన్నారు. యువత తాము ఎంచుకున్న రంగంలో శ్రద్ధగా పనిచేయాలని, ఉద్యోగం చిన్నది, పెద్దది కాకుండా ముందుగా ఉద్యోగంలో చేరి అంచలంచెలుగా పైకి ఎదగాలన్నారు.

# మణిపూర్ నుంచే రాహుల్ యాత్ర

>> వాస్తవానికి జనవరి రెండోతేదీనుంచేప్రారంభించాలని నిర్ణయించామని, అయితే ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోవడంతో ప్రైవేటు గ్రౌండ్‌కు మార్చామన్నారు. యాత్రను ఇంపాల్‌నుంచి ప్రారంభించి ముంబయిని కూడా కలుపుకుంటూ సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్‌తో ఈనెల పదవ తేదీ సమావేశం జరిగిందని, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అనుమతులు ఇవ్వడం సాధ్యంకాదని చెప్పారని పిసిసి అధ్యక్షుడు తెలిపారు. ఇంపాల్‌గ్రౌండ్‌లో అతితక్కువ మందికి మాత్రమే అనుమతిస్తామని చెప్పడంతో ప్రైవేటు గ్రౌండ్‌కు బదలీచేసినట్లు పిసిసి అధ్యక్షుడు చెప్పారు.మణిపూర్‌ప్రధాన కారనయదర్శి వినీత్‌జోషి, డిజిపి రాజీవ్‌సింగ్, డిసిపి, ఎస్‌పిలతో కూడా చర్చలు.జరిపామని, కేవలం వెయ్యిమందికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారన్నారు. దీనితో తౌబాల్ జిల్లా కలతెక్టర్ మాత్రం ప్రైవేటు గ్రౌండ్‌నుంచి నిర్వహించుకునేందుకు అనుమతినిచ్చారు. ఈ గ్రౌండ్ ఖోంగ్‌జామ్ ప్రాంతంలో ఉంది. మల్లిఖార్జున్‌ఖర్గే ఈ యాత్రను ఈ కొత్త గ్రౌండ్‌నుంచి ప్రారంభిస్తారు. ఇకపై యాత్రలో ఎలాంటి మార్పులుండవని పిసిసి అధ్యక్షుడు మేఘచంద్ర తెలిపారు. 14వ తేదీ ప్రారంభించే యాత్ర ముంబయిలో మార్చి 20వ తేదీ ముగుస్తుంది. మొత్తం 6713 కిలోమీటర్లు 67 రోజులపాటు 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాలమీదుగా కొనసాగుతుందని ఎఐసిసి ప్రకటించింది.

## వారం - వర్జ్యం

తేది : 13-01-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
విదియ ఉ.11.11, శ్రవణం మ.12.49
వ.సా.4.24-5.50
దు.ఉ.6.48-8.21, శ్రావణ కార్తె
శుభసమయం-ఉ.7.40-8.15
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** చిన్ననాటి స్నేహితుల వల్లముఖ్యమైన విషయాలు తెలుసుకుని లాభపడతారు.

**వృషభం :** ఉద్యోగులకు ప్రమోషన్ లభించే సూచనలు. కొనుగోలు అమ్మకాల వల్ల లాభపడతారు.

**మిథునం :** స్త్రీల సహాయ సహకారాలు లభిస్తాయి. సేవాసంస్థలకు హితోధిక సహాయం అందిస్తారు.

**కర్కాటకం :** గతంలో పొదుపు చేసిన ధనం ఇప్పుడు ఉపయోగపడుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగ సూచన.

**సింహం :** ఉద్యోగంలో ఉన్న చికాకులు సమసిపోతాయి. విదేశీయాన వ్యవహారాలు అనుకూలిస్తాయి.

**కన్య :** మీ సన్నిహిత వర్గం మీద నమ్మకాన్ని గుడ్‌విల్‌ను మరింత బలపరచుకుంటారు. ధనలాభం.

**తుల :** సంతానం కొరకు అధికంగా ఖర్చు చేస్తారు. కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా ఉంటాయి.

**వృశ్చికం :** ఆర్థిక ప్రయోజనాలు కలిగిన బాటలో మీ ప్రమేయం లేకుండానే పయనిస్తారు.

**ధనుస్సు :** ప్రతి విషయంలోనూ ఎంతో కొంత స్వంత లాభం పొందుతారు. అనారోగ్య సూచన.

**మకరం :** అనేకాంశాలలో అనుభవం మిమ్ములను ముందుకు నడుపుతుంది. దైవదర్శనం.

**కుంభం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. తనఖా వస్తువులను విడిపిస్తారు.

**మీనం :** ఉన్నతాధికారులతో సంబంధాలను బలపరచుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

## భన్వర్‌లాల్ ఇంటి కబ్జా కేసు

# ఐపిఎస్ అధికారి నవీన్‌కుమార్ తనయుడి అరెస్టు?

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** విశ్రాంత ఐఎఎస్ అధికారి భన్వర్‌లాల్ ఇంటి కబ్జా వ్యవహారంలో తెలంగాణ పోలీసు అకాడమి డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ నవీన్ కుమార్ తనయుడు సాహిత్‌ను సిసిఎస్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారని తెలిసింది. జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్‌నగర్‌లో గల భన్వర్‌లాల్ ఇంటిని నవీన్ కుమార్ సోదరుడు సాంబశివరావు మొదట్లో అద్దెకు తీసుకోగా ఆ తరువాత కొన్నేళ్లకు ఇంట్లోకి నవీన్ కుమార్ వచ్చాడని పోలీసుల అభియోగం. నవీన్ కుమార్ ఇంట్లోకి వచ్చిన తరువాత తన ఇంటి పత్రాలను ఫోర్జరీ చేయడంతో పాటు మొత్తం ఇంటినే కబ్జా చేసేందుకు నవీన్ కుమార్ ఆయన సోదరుడు సాంబశివరావు, వదిన రూపా డింపుల్, ప్రయత్నించారని భన్వర్‌లాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు గత నవంబర్ నెలలో కేసు నమోదు చేసిన పోలీసులు మొదట నవీన్‌కుమార్ సోదరుడు సాంబశివరావు, వదిన రూపా డింపుల్‌ను అరెస్టు చేశారు. దీని తరువాత గత డిసెంబర్ నెల 27వ తేదీన నవీన్ కుమార్‌కు సిఆర్‌పిసి 41 కింద నోటీసులు ఇచ్చి దీనిపై ఆయన నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. ఈ ఉదంతం తరువాత నవీన్‌కుమార్, భన్వర్‌లాల్ ఇంటిని ఖాళీ చేశారు. తాజాగా శుక్రవారం ఇదే కేసులో న వీన్ కుమార్ తనయుడు సాహిత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఫోర్జరీ పత్రాల తయారీలో సాహిత్ ప్రమేయం కూడా వుందని ఆధారాలు లభించిన తరువాతే అతన్ని అరెస్టు చేసినట్లు సమాచారం. సాహిత్ అరెస్టు విషయమై సిసిఎస్ పోలీసులు మీడియాకు ఎలాంటి సమాచారం వెల్లడించేందుకు ఇష్టపడక పోవడం గమనార్హం.

# ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

### కేంద్ర పథకాలన్నీ పేదలకు చేరాలి
### వికసిత భారత్ సంకల్పయాత్రలో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కె సింగ్

**హైదరాబాద్ (ముషీరాబాద్), జనవరి 12, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడీ సమర్థపాలన వల్లే భారతదేశం ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడిందని కేంద్ర విద్యుత్, నూతన పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ఆర్‌కె సింగ్ స్పష్టం చేశారు. శుక్రవారం కవాడిగూడలో జరిగిన వికసిత భారత్ సంకల్పయాత్రలో ఆయన పాల్గొని ఐఇసి మెటీరియల్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక పరిస్థితి మారుతోందని, త్వరలోనే మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మూడో స్థానంలో నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, లబ్ధిదారుల విజయ గాథలను ప్రజలకు తెలియ చేస్తూ, ఈ వికసిత భారత్ సంకల్పయాత్ర ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొం దించ టంతో పాటు పథకాల ద్వారా లబ్ధి పొందని వారికి కూడా లబ్ధి చేకూర్చాలన్నదే ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు లభిస్తుందని, వివిధ కారణాలతో తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఇల్లు లభించని వారికి సొంతింటి కల నెరవేరేలా కేంద్ర



ఐఇసి మెటీరియల్ ఆవిష్కరిస్తున్న కేంద్ర విద్యుత్, నూతన పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ఆర్.కె.సింగ్

ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర సమాచార ఐటీ డైరెక్టర్ బాలకృష్ణ, ఏజీఎం మణిబాబు, ఎస్ఎల్‌బీసీ జనరల్ మేనేజర్ దెబాషిష్ మిత్రా, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, ముషీరాబాద్ ఎమ్మార్వో సంధ్యారాణి, ఆర్‌డీఓ సూర్యప్రకాష్, ముషీరాబాద్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రమేష్‌రాం తదితరులు పాల్గొన్నారు.

## ఇనుప కంచెలో ఇరుక్కున్న బాలుడి తల

### రెండు గంటలు ప్రాణాలతో కొట్టుమిట్టాడిన వైనం



**అల్లాదుర్గం, జనవరి 12, ప్రభాతవార్త:** ఇనుప కంచెలో బాలుడి తల ఇరుక్కుపోవడంతో బాలుడితో పాటు తల్లిదండ్రులు 2 గంటల పాటు ప్రయాసపడాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల కేంద్రమైన అల్లాదుర్గం ఐబి చౌరస్తా ఫ్లైఓవర్ వంతెన క్రింద సైడ్ ఇనుపు కంచెలో అటుగా ప్రయాణించేందుకు వేచి ఉన్న ప్రయాణీకులలో బాలుడు ఆడుకుంటూ కంచెలో తలను దూర్చడంతో తలను వెనక్కు తీసుకునే అవకాశం లేక బాలుడు పెట్టిన ఏడ్పులను గమనించిన కుటుంబ సభ్యులు, ప్రయాణీకులు బాలుడి తలను ఇనుపకంచె నుంచి బయటకు తీసేందుకు 2 గంటల పాటు పాట్లు పడాల్సి వచ్చింది. కంచె నుంచి బాలుడి తలన బయటకు తీసే ఆస్కారం లేకపోవడంతో కంచెను కోసి బాలుడిని రక్షించారు. బాలుడి తల కంచెలో నుంచి బయటకు రావడంతో బాలుడి తల్లిదండ్రులు, ప్రయాణీకులు ఊపరి పీల్చుకున్నారు.

# పెరేడ్ గ్రౌండ్స్‌లో నేటి నుంచి పతంగుల పండగ

### పరిసర ప్రాంతాల్లో ఉదయం పది నుంచి రాత్రి పది గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం నుంచి సోమవారం వరకు జరగనున్న పతంగుల పండగను పురస్కరించుకుని ప రిసర ప్రాంతాలలో ఉదయం పది గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఆంక్షలు వుండే ప్రాంతాల వివరాలు, ఆలుగడ్డ బావి చౌరస్తా, సంగీత్ చౌరస్తా, వెఎంసిఎ చౌరస్తా, ప్యాటీ చౌరస్తా, ఎస్‌బిహెచ్ చౌరస్తా, ప్లాజా, సిటిఓ జంక్షన్, బ్రూక్ బాండ్ జంక్షన్, టివోలి జంక్షన్, స్వీకార్, ఉపకార్ జంక్షన్, సికింద్రాబాద్ క్లబ్, తాడ్‌బండ్ చౌరస్తా, సెంట్రీ పాయింట్, డైమండ్ పాయింట్, బోయిన్‌పల్లి చౌరస్తా, రసూ ల్‌పురా, బేగంపేట్, ప్యారడైజ్. ఆంక్షల వేళ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జెబిఎస్‌కు వెళ్లేవారు కాస్త ముందుగా బయలుదేరాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ కోరారు. ఆ ంక్షల సమయంలో వాహనాలను దారి మళ్లించడం లేదా ఆపడం వంటివి చేస్తారు.

**పార్కింగ్ కేంద్రాల వివరాలు**

పతంగుల పండగకు వచ్చే వారు తమ వాహనాలను నిలిపేందుకు ఏర్పాటు చేసిన పార్కింగ్ కేంద్రాల వివరాలు.. పెరేడ్ గ్రౌండ్స్ లోపలి భాగంలో పశ్చిమ గేట్ మార్గంలో వివిఐపి పాసులు కలిగిన వారి వాహనాలు నిలపాల్సి వుంటుంది. పరేడ్ గ్రౌండ్స్ తూర్పు గేట్ ఎదురుగా వున్న చీఫ్ ఇంజినీరంగ్ కార్యాలయంలో సాధారణ పాసులు కలిగిన వారి వాహనాలు నిలపాల్సి వుంటుంది. కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో రెడ్ పాసులు కలిగిన వారి వాహనాలు నిలపాల్సి వుంటుంది. జింఖాన క్రికెట్ గ్రౌండ్స్, ఫుట్‌బాల్ మైదానం, బైసన్ పోలో గ్రౌండ్, ధోభీఘాట్ గ్రౌండ్, పిజి కాలేజి గ్రౌండ్, వేస్లీ కాలేజి, సెంటనరీ హైస్కూల్, లంబా థియేటర్ లైన్ మార్గంలో ఇతరుల వాహనాలకు పార్కింగ్ కేంద్రాలు. కాగా ఈ సం దర్భంగా ఎవరికైనా ఇబ్బందులు తలెత్తితే 9010203626కు ఫోన్ చేయాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ కోరారు. దీంతో పాటు ట్రాఫిక్ పోలీస్ ఫేస్ బుక్, ట్విటర్‌లోనూ తెలప వచ్చని ఆయన తెలిపారు.

# ఖనిజాభివృద్ధి సంస్థ ఎండి బదలీ

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరక్టర్ మల్సూర్‌ను బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆయన్ను పరిశ్రమల శాఖ డైరక్టర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఖనిజాభివృద్ధి సంస్థ ఎండిగా అదనపు బాధ్యతలను పరిశ్రమల శాఖలోని మైన్స్ అండ్ జియాలజీ విభాగం ముఖ్య కార్యదర్శి మహేశ్‌దత్ ఎక్కాకు అప్పగించింది. ఖనిజాభివృద్ధి సంస్థకు కొత్త ఎండిని పూర్తి స్థాయిలో నియామకం జరిపేంత వరకూ అదనపు బాధ్యతలను ఎక్కా నిర్వహించానున్నారు. కాగా దీర్ఘకాలంగా ఖనిజాభివృద్ధి సంస్థ ఎండిగా ఉన్న మల్సూర్ దానికి ముందు సాగునీటిపారుదల శాఖలోనూ కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

**టిఎస్ జెన్కో డైరెక్టర్ అశోక్‌కుమార్ రాజీనామా**

తెలంగాణ జెన్కో డైరక్టర్ ఎన్ అశోక్‌కుమార్ తన పదవికి రాజీనామా చేశారు. జెన్కోలో మానవ వనరుల విభాగానిన‌ప్రస్తుతం ఆయన పర్యవేక్షిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో జరిగిన నియామకాల్లో కొన్ని అక్రమాలు జరిగాయనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మనస్థాపం చెందినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే డైరక్టర్ పదవికి రాజీనామా చేసి ఉండవచ్చనే ఊహాగానాలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. కాగా ఉమ్మడి రాష్ట్ర విభజన తదుపరి విద్యుత్ శాఖ ఉద్యోగుల కేటాయింపు విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలకు మధ్య ఏర్పడిన వివాదంపై ధర్మాధికారి కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాట్లు చేసింది. దీంతో ధర్మాధికారి డైరక్టర్ అశోక్‌కుమార్‌ను సబ్ కమిటీ సభ్యునిగా నియమించారు. ఈ బాధ్యతల నిర్వహణలో తెలంగాణ ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడేందుకు కృషి చేసినట్లు గుర్తింపు తెచ్చుకున్నారు.

# ఖైదీకి కరోనా పాజిటివ్.. గాంధీకి తరలింపు

**హైదరాబాద్ (సైదాబాద్), జనవరి 12, ప్రభాతవార్త:** లంగర్‌హౌజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కేసులో చంచల్‌గూడ జైలుకు వచ్చిన ఓ నిందితుడికి కరోనా పాజిటీవ్‌గా తేలడంతో అతడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

వివరాలు ఇలా ఉన్నాయి. లంగర్‌హౌజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. జైలుకు తీసుకురావడానికి ముందు నిందితులను నల్లకుంట ఫీవర్ ఆసుపత్రికి తీసుకువెళ్లి కరోనా పరీక్షలు చేయించడంతో వీరిలో ఒకరికి కరోనా పాజిటీవ్‌గా తేలింది. అయితే ముగ్గురు నిందితు లను చంచల్‌గూడ జైలుకు తీసుకురావడంతో జైలు అధికారులు దానిని గుర్తించి కరోనా పాజిటీవ్‌గా తేలిన నిందితుడిని చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మిగతా ఇద్దరికి జైలు వైద్యులు మరోసారి కరోనా పరీక్షలు నిర్వహించగా వారికి కరోనా లేదని తేలింది. అయినప్పటికి ముదు జాగ్రత్త చర్యగా వీరిద్దరిని ప్రత్యేక బ్యారక్‌లో ఉంచినట్లుగా తెలుస్తుంది.

## ప్రభుత్వ వైద్య కళాశాలకు ప్రిన్సిపాళ్ల నియామకం

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్య కళాశాలకు ప్రిన్సిపాల్స్‌ను నియామకం చేస్తూ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా.బి త్రివేణి ఉత్తర్వులు జారీచేశారు. 2024-25 నుంచి ప్రారంభం చేసుకోవడానికి పరిపాలనపరమైన అనుమతులు పొందిన 8 కళాశాలకు 8 మందిని ప్రొఫెసర్లను ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్స్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. జిఎంసి కుతుబుల్లాపూర్ కళాశాలకు ఉస్మానియా వర్సిటీ పిడియాట్రిక్ ప్రొఫెసర్ డా.వి.మురళికృష్ణను ప్రిన్సిపాల్‌గా నియించారు. అదే విధంగా జిఎంసి యాదాద్రి గాంధీ కళాశాలలోని గ్యాస్ట్రో ఎంట్రాలోజి ప్రొఫెసర్ శ్రావణ్‌కుమార్, జిఎంసి నర్సంపేట కెఎంసి వరంగల్ జనరల్ మెడిసిన్ ప్రొ.బిక్షపతి, జిఎంసి నారాయణపేట మహ బూబ్‌నగర్ ఆర్థో ప్రొఫేసర్ రామకృష్ణను, ములుగు కళాశాలకు కెఎంసి వరంగల్ జనరల్ ప్రొఫేసర్ రాజేంద్రప్రసాద్, మెదక్ ప్రభుత్వ మెడికల్ కళాశాలకు గాంధీకళాశాల జనరల్‌మెడిసిన్ ప్రొఫేసర్ రవీం దర్, మహేశ్వరం మెడికల్ కళాశాలకు గాంధీ ఆర్థో ప్రొఫేసర్ జె.సత్యనారాయణ, జిఎంసి జోగులాంబ గద్వాల ప్రిన్సిపాల్‌గా మహబూబ్‌నగర్ అనాటమి ప్రొ. నవకళ్యాణిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

## గాలిపటం ఎగురవేస్తున్న బాలుడు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో మృతి

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), జనవరి 12, ప్రభాతవార్త :** గాలిపటం ఎగురు వేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవ ్వటంతో పదకొండు సంవత్సరాల వయసు ్సగల బాలుడు మృతి చెందిన సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కిషన్‌బాగ్ రహదారి లోని మల్లయ్య టవర్స్ ఎదురుగా ఉన్న లక్ష్మీ వాణి టవర్స్ ప్రాంతంలో అభిషేక్ అనే వ్యక్తి నివాసం ఉంటున్నాడు. అభిషేక్ అన్న చని పోవటంతో అతని కుమారుడైన తనిష్క్ (11) అభిషేక్ వద్దనే ఉంటున్నాడు. స్థానికంగా ఉన్న ఓ పాఠశాలలో తనిష్క్ చదువుతున్నాడు. కాగా శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో తనిష్క్ ఇంటి మీద పతంగులను ఎగురు వేస్తున్నాడు. ప్రమాదవశాత్తూ పక్కనే ఉన్న ఎసికి సంబంధించి అవుట్ ఫుట్ నుంచి షార్ట్ సర్క్యూట్ రావటంతో తనిష్క్‌కు తగిలి అక్కడకక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన తనిష్క్ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. కేసును అత్తాపూర్ పోలీసులు అన్నికోణాలనుంచి దర్యాప్తు చేస్తున్నారు.

### మహాలక్ష్మి పథకం ఎఫెక్ట్..

## ఏపికి సంక్రాంతి బస్సులు తగ్గింపు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగకు టీఎస్ఆర్టీసీ స్పెషల్ బస్సులను ఏర్పాటు చేసింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రధాన పట్టణాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోంది. ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్ పాయింట్ల నుంచి బస్సులు ఆయా ప్రాంతాలకు బయల్దేరుతున్నాయి. ఇందుకు గాను 4484 బస్సులను ప్రయాణికులకు అందుబాటులో ఉంచింది.

ప్రయాణికుల రద్దీని బట్టి మరిన్ని బస్సులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ప్రారంభించిన మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకంను కూడా ప్రత్యేక బస్సుల్లో వర్తింపజేసింది. ఇదిలా ఉండగా, సంక్రాంతి సందర్భంగా ఏపీకి నడిపే ప్రత్యేక సర్వీసులను టీఎస్ఆర్టీసీ రద్దు చేసింది. మహాలక్ష్మి పథకం అమలు కారణంగా ఈసారి ఏపీకి నడిపే బస్సుల సంఖ్యను తగ్గించినట్లు పేర్కొంది. మరోవైపు, ఏపీ నుంచి మాత్రం యథావిధిగా ఏపీఎస్ఆర్టీసీ బస్సులను తెలంగాణకు నడుపుతోంది.

## డ్రగ్స్ స్మగ్లర్ల అక్రమాస్తుల జప్తుపై టి.నాబ్ ఆధ్వర్యంలో సదస్సు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాదకద్రవ్యాల స్మగ్లర్లు అక్రమంగా సంపాదించిన ఆస్తులను జప్తు చేయడంపై తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) ఆధ్వర్యంలో శుక్రవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో సదస్సు జరిగింది. టి.నాబ్ డైరక్టర్ సందీప్ శాండిల్యా అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రత్యక్షంగా 120 మంది అధికారులు ఆన్‌లైన్ ద్వారా వెయ్యి మంది అధికారులు పాల్గొన్నారు. వీరంతా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల పోలీసు విభాగాలకు చెందిన వా రు. ఈ సందర్భంగా సందీప్ శాండిల్యా మాట్లాడుతూ డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పట్టేందుకు సర్కారు కృతనిశ్చయంగా వుందని, ఈ నేపథ్యంలో మాదకద్రవ్యాలు అమ్మేవారు , కొనేవారు ఎంతటి వారైనా వదలవద్దని కోరారు. డ్రగ్స్ స్మగ్లర్లు ఈ వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తుల వివరాలు తెలుసుకుని వాటిని జప్తు చేసేందుకు చిట్టా త యారు చేయాలని ఆయన కోరారు. ఇటీవల కాలంలో అనేక మంది డ్రగ్స్ స్మగ్లర్ల అక్రమాస్తులను జప్తు చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో ఇవి మరింత వుంటాయ ని ఆయన వెల్లడించారు. ఈ సదస్సులో డ్రగ్స్ స్మగ్లర్ల అక్రమాస్తుల జప్తునకు సంబంధించి ఏర్పాటైన చెన్నై అధికారి యమునా దేవి, శ్యామల్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరాం

# సమాచార హక్కు చట్టం జనం చేతిలో ఆయుధం

### దానికి తూట్లు పొడిచిన గత సర్కారు: ప్రొ. కోదండరామ్

**హైదరాబాద్ (ఎల్‌బినగర్), జనవరి 12, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజల చేతిలో ఆయుధంగా ఉండే సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడిచాయని తెలంగాణ జేఏసీ నాయకుడు ప్రొఫెసర్ కోదండరాం చేశారు. కొత్తపేటలోని బాబుజగ్జీవన్‌రాం భవనంలో సమాచారం హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కాచం సత్యనారాయణగుప్తా ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమాచార హక్కు వికాస సమితి 8వ రాష్ట్ర మహాసభ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఎంతో బలోపేతం చేసేందుకు దొహద పడుతాయన్నారు.

పలు ప్రభుత్వ విభాగాలలో జరిగే పనుల లోటుపాట్ల గురించి సమాచారం తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందన్నారు. ఈ చట్టం ద్వారానే ప్రభుత్వంపై ప్రజలకు పట్టు పెరుగుతుందని తెలిపారు. చట్టం బలోపేతం చేస్తేనే పాలకులకు, అధికారకులకు భయం మొదలవుతుందన్నారు. సోనియాగాంధీ నేతృత్వంలో మన్మోహన్‌సింగ్ అధ్యక్షతన ఈ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు.

అతిత్వరలో సమాచార హక్కు కమిషన్‌ను నియమిస్తారని తెలిపారు. అనంతరం మాజీ ప్రధాన సమాచార కమిషనర్ వర్రే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ చట్టంపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చట్టాన్ని బలోపేతం చేస్తే పరిపాలనలో పారదర్శకత, అధికారులకు జవాబుదారితనం పెరుగుతుందన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడితే సామాన్యుడు ప్రశ్నించిన రోజే నిజమైన స్వాతంత్రం వచ్చిన రోజని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ఎండి. ఖలీల్, వివిధ జిల్లాల నుండి సమాచార వికాస సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## 'వ్యూహం' చిత్రం 22 వరకు విడుదల వద్దు

### అదేరోజు తీర్పు ప్రకటిస్తాం.. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ రూపొందించిన 'వ్యూహం' చిత్రం విడుదలపై హైకోర్టు స్టే విధించింది. ఈ నెల 22 వరకు చిత్రాన్ని విడుదల చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అదేరోజు తీర్పు ప్రకటిస్తామని ఉన్నత న్యాయస్థానం ప్రకటించింది. ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జీవిత చరిత్రను తెరకెక్కిస్తున్న వ్యూహం చిత్రం విడుదల చేయకుండా నిలుపుదల చేయాలని అభ్యర్తిస్తూ తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం వాదనలు ముగిశాయి. తీర్పును ఈ రోజు ప్రకటించాల్సి ఉంది. అయితే, న్యాయస్థానం చిత్రం విడుదలపై స్టే విధిస్తూ తీర్పును వాయిదా వేసింది. చిత్రం విడుదలకు అనుమతించాలని, ఎపిలో ఎన్నికలు ఉన్నాయనుకుంటే తెలంగాణలోనైనా ప్రదర్శించుకునేందుకు అనుమతించాలని చిత్ర నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ తరపు న్యాయవాది వాదించారు. చిత్రం విడుదల నిలిచిపోయినందువల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని, అన్ని పరిశీలించిన తర్వాతనే నేషనల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు అనుమతులు మంజూరు చేసిందని నివేదించారు. నారా లోకేష్ తరపు న్యాయవాది వాదనలు.. ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అనుకూలంగా, టిడిపి అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడుకు వ్యతిరేకంగా నిర్మించిన వ్యూహం చిత్రాన్ని నిలిపివేయాలి. సినిమా దర్శకుడు రాంగోపాల్ వర్మ జగన్ అభిమాని అనీ, ఈ విషయం వర్మ పలుమార్లు స్వయంగా ప్రకటించారని, రాజకీయంగా చంద్రబాబును దెబ్బతీసేందుకు రూపొందించిన ఈ చిత్రాన్ని నిలుపుదల చేయాలని వాదనలు వినిపించారు. ఎపి,తెలంగాణ రాష్ట్రాలలో ఎక్కడ కూడా చిత్రం విడుదల కాకుండా నిలిపివేయాలి.

# రాష్ట్రంలో గంజాయి చాక్లెట్ల కలకలం

### హైదరాబాద్‌కే పరిమితమైన గంజాయి మాఫియా .. ఆగడాలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించిన వైనం

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** సైబరాబాద్ పరిధిలోని షాద్‌నగర్ కొత్తూరు పాఠశాలలో చదువుతున్న చిన్నారులు గంజాయి చాక్లెట్లు తిని అస్వస్థతకు లోనైన ఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. రాష్ట్రంలో పాఠశాలలు వున్నచోట్ల గంజాయి చాకెట్ల విక్రయం ఇది మొదటిసారి కాదు. గతంలో హైదరాబాద్‌లోని ధూల్‌పేట్‌తో పాటు శివార్లలోని అనేకచోట్ల ఈ తరహా ఘటనలు వెలుగు చూశాయి. గంజాయి మాఫియా ఆగడాలకు గంజాయి చాక్లెట్ల విక్రయాలు పరాకాష్టగా చెప్పాలి. పాఠశాలలో చదివే చిన్నారులు ముఖ్యంగా ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులకు గంజాయి చాక్లెట్లు అలవాటు చేస్తున్న స్మగ్లర్లు విద్యార్థులను చిరు ప్రాయం నుంచే చెడు వ్యసనాలకు బానిసలుగా మారుస్తున్నారు. ఈ విషయంలో పోలీసు, అబ్కారీ శాఖల వైఫల్యం వుందనేది కాదనలేని నిజం. రాష్ట్రంలో గంజాయి మాఫియా ఆగడాలు పెచ్చరిల్లుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో నిత్యం ఏదో ఒకచోట పదుల కిలోల నుంచి వందల కిలోల గంజాయి పట్టుబడు తూనే వుంది. ఇదే సమయంలో నిత్యం పది మందికిపైగా స్మగ్లర్లు అరెస్టవుతూనే వున్నారు. ఇందులో స్థానిక స్మగ్లర్లతో పాటు అంతరాష్ట్ర స్మగ్లర్లు కూడా వుంటున్నారు. గంజాయి వ్యసనపరులు రాష్ట్రంలో లక్షల సంఖ్యలోనే వున్నారని అబ్కారీ, పోలీసు విభాగాల గణాంకాలు చెబుతుండడం గమనార్హం. గతంలో గంజాయి అమ్మే వారితో పాటు వీటిని వాడుతున్న వారిపైనా కొంతకాలం కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం ఇది ఏమైందో తెలియకుండా వుంది. గంజాయి విషయం అలా వుంచితే రాష్ట్రంలో దాదాపు నాలుగేళ్ల తరువాత గంజాయి చాకెట్ల బండారం రట్టయ్యింది. షాద్‌నగర్ కొత్తూరులో ఓ పాఠశాలలో చిన్నారులు చాక్లెట్లు తిని వింతగా ప్రవర్తించడంతో దీనిపై ఆరా తీ సిన టీచర్లు విద్యార్థులు తిన్నది గంజాయి కలిపిన చాక్లెట్లుగా నిర్ధారించారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు అమ్మిన చిన్నపాటి దుకాణం యజమానిపై పోలీ సులకు ఫిర్యాదు చేయగా వెంటనే రంగంలో దిగిన పోలీసులు గంజాయి చాక్లెట్లు అమ్మిన దుకాణందారుడిని అరెస్టు చేశారు. దీంతో పాటు పెద్ద ఎత్తున గంజాయి చాక్లె ట్లను జప్తు చేశారు. ప్రస్తుతానికి ఈ విషయంలో ఇంతమేరకే సమాచారం వున్నా గంజాయి చాక్లెట్లు అమ్మిన దుకాణదారుడి వెనుక గంజాయి మాఫియా హస్తం వుందని పోలీసులకు సమాచారం అందిం ది. ఈ మాఫియాను పోలీసులు ఛేధించగలిగితే మరింత మంది స్మగ్లర్లు పట్టుబడే వీలుంది. దీంతోపాటు వీటి తయారీ వెనుకవున్న వారి వివరాలు సైతం రట్టయ్యే వీలుంది. ఇక షాద్‌నగర్ కొత్తూరు పాఠశాలలో గంజాయి చాక్లెట్లు తిని అస్వ స్థతకులోనైన విద్యార్థులు కోలుకున్నా పునరావృత్తం కాకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**ధూల్‌పేట్‌లో మొదలై ఇతర ప్రాంతాలకు విస్తరించిన గంజాయి చాక్లెట్ల విక్రయాలు**

ఇక గంజాయి చాక్లెట్ల విక్రయాలు ఐదేళ్ల క్రితం తొలిసారిగా ధూల్‌పేట్‌లో మొదల య్యాయని చెప్పాలి. నిన్నటి గుడుంబా అడ్డా ప్రస్తుతం గంజాయి క్రయ, విక్రయాలకు కేరాఫ్‌గా నిలిచిందనేది బహిరంగ రహస్యమే. ధూల్‌పేట్‌లో గుడుంబా అమ్మకాలు దాదాపు తగ్గిపోగా దీని స్థానాన్ని ఇప్పుడు గంజాయి భర్తీ చేసింది. ఈ క్రమంలోనే ఇ క్కడ గంజాయి చాక్లెట్లు పుట్టుకొచ్చాయి. ఐదేళ్ల క్రితం అనేకసార్లు ధూల్‌పేట్‌లో పాఠశాలల వద్ద గంజాయి చాక్లెట్ల విక్రయాలు జరగగా పోలీసులు దీనికి సంబంధించిన నేరగాళ్లను అరెస్టు కూడా చేశారు. దీని తరువాత శివార్లలోని కార్పొరేట్ పాఠశాలల్లోనూ వీటి విక్రయాలు వెలుగుచూశాయి. ఇక్కడ కూడా నేరగాళ్లను అరెస్టు చేశారు. దీ ని తరువాత చాలాకాలం పాటు గంజాయి చాక్లెట్ల అమ్మకాలు ఎక్కడా వెలుగు చూడలేదు. ఈ విషయంలో పోలీసులతో పాటు అబ్కారీ విభాగం, టి.నాబ్ సంయుక్తంగా ఆపరేషన్లు చేబడితే మెరుగైన ఫలితాలు వుంటాయని నిపుణులు అంటున్నారు.

# ప్రజావాణికి పోటెత్తిన దరఖాస్తుదారులు

### సమస్యలు పరిష్కరించాలని సర్కారుకు వినతులు

**హైదరాబాద్, జనవరి 12,ప్రభాతవార్త:** ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి సమస్యల ఫిర్యాదులు పోటెత్తాయి..రాష్ట్రంలోని పలుజిల్లాల నుంచి హాజరైన ప్రజలు తమ సమస్యలను దరఖాస్తులు రూపంలో అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. వాటిని పరిశీలించిన అధికారులు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అర్జీదారులను ప్రత్యేక క్యూలైన్లలో ప్రజాభవన్‌లోని అనుమతించారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వీల్‌చైర్లలో సిబ్బంది వారిని లోనికి తీసుకెళ్లారు. మంగళవారం ఫించన్లు, భూసమస్యల ఆర్జీలు ఎక్కువ అందినట్లు అధికారులు తెలిపారు. తన సమస్యను పరిష్కరించాలని కోరుతూ ప్లకార్డులతో నిల్చున ఆర్జీదారున్ని చూపి ప్రజాభవన్ నుంచి బయటకు వెళ్తున్న ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క కారును ఆపారు. సమస్యపై ఆరా తీసి అతని నుంచి దరఖాస్తు స్వీకరించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ప్రజాభవన్ తరలివచ్చారు. ప్రతినెల 10వ తేదీలోగా మెస్‌బిల్లులు, జీతాలు చెల్లించాలని ప్లకార్డులు ప్రదర్శించారు. జీవోనెం.46ను రద్దుచేయాలని కోరుతూ రాష్ట్రంలో పలు జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారు. గతప్రభుత్వం తమ పట్ల నిర్లక్ష్యం చేసిందని ప్రస్తుత ప్రభుత్వమైనా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

వార్త

నిలబడి గడగడా మాట్లాడేందుకే కాదు కూర్చొని వినేందుకూ ధైర్యం కావాలి.

-క్వింటన్

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపో తున్నది. తాగే నీటిలోకల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ,చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. అదీ ఇదీ అని తేడాలేకుండా మొత్తం కల్తీమయంగా మారుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా పొగమంచులా విస్తరిస్తున్నా అడిగేవారు,అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే అవినీతికి,కల్తీకి అవిభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ నిరోధించలేకపోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కల్తీ మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఏదో మూడో కంటికి తెలియకుండా జరగడంలేదు. బహిరంగ వ్యాపారమే.యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి తయారు చేసిన పాలను కూడా అమ్ముతున్నారు. స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. భారతదేశానికి సంబంధించి ఎన్నోసందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకున్న పరిస్థితులు వచ్చాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అధికశాతం కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రత ప్రమాణాలమండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధికశాతం సాంపుల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంత పెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారని నిలదీసింది. ఈ దురాగతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలు ఉన్నాయి. యేడాదియేడాదికి పాల వినియో గం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా దాదాపు ముప్ఫైశాతంలోటు ఉన్నట్లు అధికార గణాంకాలే చెబుతున్నాయి. రాబోయే వేసవిలో ఈలోటు మరింత పెరిగే అవకాశం ఉంది. హోటళ్లలో విక్రయించే పన్నీర్ బటర్ మసాల వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో తనిఖీలుచేస్తే భారీ ఎత్తున కల్తీ జరిగినట్లు వెలుగుచూసింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. గతవారంలో కూడా కల్తీపాలు పట్టుబడ్డాయి. గతంలో ఒక పాలవ్యాపారి ఇంటిపై దాడిచేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారుచేసిన పాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాలనుంచి వచ్చే పాల అమ్మకందారులు ఎక్కడపడితే అక్కడ ఏనీళ్ల అంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంతటి ప్రభావం పడుతున్నదో గుర్తించడం లేదు. పాలఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. భారీఎత్తున చిన్న, సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను కోట్లాది రూపాయల వ్యయంతో సరఫరాచేశారు. కానీ అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటుకాక దేశంలో 80 శాతం మంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు.గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు,నగరాల నుంచి గ్రామాలకు పాల పాకెట్లు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న డయిరీలు నష్టాలబాటలో మూసివేతకు దగ్గరకు చేరుకున్నాయి. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తున్నాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణుల పేదల పరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాలఉత్పత్తి అందుకు ఒక మార్గం. కానీ ఆ దారిలో పాలకులు అడుగులు వేయలేకపోతున్నారు. ఎన్నో పథకాలు చేపడుతున్నా మరెన్నో సబ్సిడీలు ఇస్తున్నా అవి ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. అన్నింటికంటే భూముల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పశువులను మేపు కునేందుకు బీడుభూములు కరవైపోయాయి. ఫలితంగా దాణానో, గడ్డో కొనివేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అది ఆ రైతులకు గిట్టుబాటు కావడం లేదు. ఫలితంగా సన్న,చిన్నకారు రైతుల్లో అధికశాతం పాడిపరిశ్రమకు మంగళం పాడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు క్షేత్ర స్థాయిలో నెలకొన్నవాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని అందుకు అనుగుణంగా పాలఉత్పత్తిని పెంచేందుకు రైతులకు చేయూతనిస్తే తప్పసమస్య తీరే అవకాశాలు కన్పించడం లేదు. ఇందులో నిర్లక్ష్యం చేస్తే పాల ఉత్పత్తికి, వినియోగానికి వ్యత్యాసం పెరిగి అది పూడ్చేందుకు కల్తీపాలు విస్తరించి ప్రజారోగ్యాన్ని కాటువేయక తప్పదు.

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.

శామ్యూల్ జాన్సన్



ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం.

బెంజిమెన్ ఫ్రాంక్లిన్



## ప్రజావాక్కు



### భజనపరులు ఏనాటికి ఒకరికి బలగం కాలేరు!

తెలంగాణ రాష్ట్రంలో 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎంతోమందికి ఎన్నోరకాలుగా ఒకగుణపాఠంగా నిలిచాయి.ఇంకాకొంతమందికి ఒకఉత్సాహాన్ని, నూతనోత్తేజాన్ని ఉరకలెక్కించే విధంగా మంచి ఫలితాలను అందించాయి. ఇక విషయానికొస్తే ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యమ కాలం నుంచి ప్రత్యేకరాష్ట్రంలో దాదాపు పదిసంవత్సరాలు పరిపాలన చేసినటువంటి అప్పటి టిఆర్ఎస్ ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్‌వారి ముఖ్యనాయకులు ప్రస్తుతం ఏమాత్రం జీర్ణించుకోలేని ఫలితాలను చూపించాయి ఈ అసెంబ్లీ ఎన్నికలు. ఇప్పటికైనా వాస్తవాన్ని జీర్ణించుకొని జనం సంక్షేమంకోసం మాత్రమే ఆలోచించే ప్రజాప్రతినిధులను సమాజం కోరుకుంటుంది. జనానికి ముఖ్యనాయకులైన ప్రజాప్రతినిధులకు ప్రజలకు మధ్య ఉండే భజనపరులను కాదు.

-సింగోజు మురళీకృష్ణ, సిద్ధిపేట

### ప్రతి పంచాయతీలో బడి

నిరుపేద విద్యార్థులకు విద్యదూరం కాకుండా ప్రతి పంచాయతీలో బడి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడం అభినందనీయం. తగినంత మంది విద్యార్థులు లేకపోవడం, ఏకోపాధ్యాయ పాఠశాలలుండడం, ఉపాధ్యాయఖాళీలు, ప్రైవేట్ పాఠశాలలప్రభావంతో పలుపంచాయతీల్లో గత రెండేళ్లగా అనేక ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. ఇలా మూతపడిన పాఠశాలలు ప్రతి మండలంలోనూ ఉన్నాయి. ముఖ్యమంత్రి తాజా ఆదేశాలతో పేద విద్యార్థులకు సర్కారు చదువులు అందుబాటులోకి రానుండడం సంతోషకరం. డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తే తిరిగి తెరుచుకోనున్నపాఠశాలలువిద్యార్థులతో కళకళలాడుతాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఉచిత పథకాలను దుర్వినియోగపరుచొద్దు

ఉచిత పథకాలు అనేవిప్రజలను దృష్టిలోఉంచుకొని అందరికీ మంచి చేసేలాఉండాలి.కానీ ఉచిత టికెట్టు పథకంతో ఆర్టీసీకి ఎలాంటి లాభం లేకపోగా ప్రయాణికుల రద్దీ పెరగడం ప్రజల్లో కల్లోలాలకి కారణమై విద్యార్థులకి తీవ్ర సమస్యగా మారింది. ఉచిత టికెట్టు పథకాన్ని విద్యార్థులకు మాత్రమే అమలు చేయాలి.

-కాల్వ నిఖిత, సిద్ధిపేట

### తప్పు సరిదిద్దిన సుప్రీం

గుజరాత్ అల్లర్లలో నిండు గర్భిణి బిల్కిస్ బానోని అత్యాచారం చేసి,వారి బంధువుల్ని హత్యచేసిన కేసులో యావజ్జీవ శిక్షపడిన 11 మంది నేరస్తులను జైలు నుండి ముందే విడుదల చేసిన గుజరాత్ ప్రభుత్వం నిర్ణయాన్ని కొట్టివేస్తూ వారిని మళ్లీ జైలుకి పంపమని సుప్రీం తీర్పు నివ్వడం మంచి పరిణామం. న్యాయస్థానం పట్ల, చట్టం పట్ల బాధితురాలిలోనే కాకుండా ప్రజల్లో విశ్వాసం నింపే మంచి తీర్పు. ప్రస్తుత నిబంధనల మేరకు అత్యాచారం, హత్య కేసుల్లో యావజ్జీవ శిక్ష పడే ఖైదీలకు ఇలా క్షమాభిక్ష శిక్ష తగ్గింపు కోసం అడిగే అవకాశం లేదు. అందుకనే వారు 1992 నుండి 2014 వరకు అమలవుతున్న నిబంధనల మేరకు శిక్షతగ్గించమని కోరడం,వెంటనే గంపగుత్తుగా గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం సరేననడం, కేంద్రం కూడా ఆమోదం తెలపడం జరిగిపోయింది.2022లో ఈఉదంతం అందరికీ తీవ్ర అన్యాయంఅనిపించింది.ఇప్పుడా నిర్ణయాన్ని సుప్రీం కొట్టివేయడం, జరిగిన తప్పును సరిదిద్దే చర్య.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### స్థానిక సంస్థలను బలోపేతం చేయాలి!

భారతదేశంలో స్థానికసంస్థలకు ఒక ప్రత్యేకస్థానం ఉంది. దేశానికి వెన్నుముక గ్రామాలు అని మనకీ తెలుసు. మరీ అలాంటి గ్రామాలు అభివృద్ధిచెందితేనే దేశం అభివృద్ధి పథంలో ముందుకుపోతుంది. సరిగ్గా కనీస సరైనసౌకర్యాలు లేని గ్రామాలు, అభివృద్ధికి ఆమడ దూరంలో ఎన్నో ఉన్నాయి. మరీ అలాంటి వాటి కోసం మన ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలి. భారత రాజ్యాంగంలో స్థానిక సంస్థలను గురించి అధికరణ 73,74లు వివరిస్తాయి. స్థానిక సంస్థలను పాలన ఒక ప్రత్యేక కోణంలో ఉంటాయి. అర్హతలు జోడించాలి. స్థానిక సంస్థలలో సర్పంచ్ దగ్గర నుండి జిల్లాస్థాయి వరకు పోటీ చేసే ప్రతి ఒక్కరికీ కనీస అర్హత ఉండే విధంగా చూడాలి.

-కిరణ్ ఫిషర్, హైదరాబాద్

### రోడ్లు బాగు చేయండి

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతలుపడి ఉండటమే. ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు.ప్రజల ప్రాణాలు గాల్లోకలిసిపోతున్నా ఏమాత్రం స్పందించ డంలేదు. ప్రభుత్వం స్పందించి త్వరితగతిన రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపట్టాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'మత్తు రాబడి' కోసం భద్రతకు నీళ్లు!

**మద్యం వాడకం ఈ ప్రమాదాలను బాగాపెంచుతున్నది.ఎలాగో మద్యనిషేధాన్ని అమలుచేయలేని పాలకులు మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచుకునేందుకు ఎక్కడపడితే అక్కడ షాపులకు అనుమతి ఇస్తున్నారు. రహదారులవెంట ఉన్న మద్యంషాపులు వాహన డ్రైవర్లను మత్తులో ముంచుతున్నాయి. మద్యంద్వారా జరుగుతున్న ఈ అనర్థాన్ని పాలకులు గుర్తించడంలేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలను లెక్కలోకి తీసుకోవడంలేదు.ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి.**

దామెర్ల సాయిబాబ


దేశంలో రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చే ది గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతు న్నది. ఏ నిమిషానికి ఏమి జరుగునో అన్నట్లు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలుపోతాయో నన్న భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.అన్నెం,పున్నెం ఎరుగనివేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాలకు బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ఒకరు కాదు, ఇద్దరుకాదు ఒకరోజు కాదు, రెండు రోజులు కాదు యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే 2001 నుంచి 2020 వరకు 96 లక్షల 62 వేల రోడ్డుప్రమాదాలు చోటుచేసుకుంటే 23లక్షల 25వేల మందికిపైగా మృత్యువాతపడినట్లు అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రులైనవారి సంఖ్య కోట్లలో ఉండొచ్చు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో 29వేల ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అంతేకాదు ప్రమాదాలకు గురై ప్రాణాపాయస్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదిలిన వారెందరో ఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైన ప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఆర్థికంగా భారీనష్టం జరుగుతున్నది. దేశంలో 2019లో జరిగిన రోడ్డు ప్రమాదాల కారణంగా దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు భాష్ ఇండియా అధ్యయనంలో వెల్లడైంది. ఇది దేశ జిడిపిలో 1.3శాతమని పేర్కొన్నారు.ఇక దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రమాదాల్లో అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. గతవారంలో మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ చౌరస్తాలో జరిగిన ప్రమాదంలో ఏకంగా ఆరుగురు అక్కడికక్కడే మరణించగా మరో నలుగురు తీవ్రంగా గాయపడిఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు. అంతకుముం దు నల్గొండ జిల్లాలో దట్టంగా కమ్ముకున్న పొగమంచు కారణంగా జరిగిన పలు ప్రమాదాల్లో ఒకేరోజు ఆరుగురుపైగా మరణించారు. వికారాబాద్ పరిసరప్రాంతాల్లో జరిగిన ప్రమాదంలో మంచు కారణంగా దారి కన్పించక ఏకంగా కారు చెరువులోకి దూసుకువెళ్లింది. అందులో ఉన్న ముగ్గురిలో ఒకరు మృతిచెందగా మరొకరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. మితిమీరిన వేగంతోపాటు మద్యంమత్తులో కూడా ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.గత నెలలోజరిగిన ప్రమాదాల్లో మొత్తం కుటుంబమే తుడుచుపెట్టుకుపోయింది. కొన్నిసార్లు కారు వేగం 120 కిలోమీటర్లకుపైగా ఉండడంతో బెలూన్‌లు తెరుచుకున్నా ఫలితం లేకుండాపోతున్నది. ఇలా నిత్యం రోడ్లురక్తసిక్తం అవుతున్నాయి.అసలు పోలీసు రికార్డుల్లోకి రాని మరణాలు ఎన్నిఉన్నాయో చెప్పలేం. ఈ చనిపోయిన వారిలో అధికశాతం 18ఏళ్ల నుంచి 30యేళ్ల వయసు ఉన్నవారే.సంపాదన చేస్తున్న భర్తో, కుమార్తో, చేతికి అంది వస్తున్న కుమారులను కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలుకాదు.దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధిన పడుతున్నాయి. వారి పరిస్థితి ఎలాఉంటుందో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాదగాథలు వింటుంటే ద్రవించనిహృదయం ఉండదు. ప్రకృతి బీభత్సంతో వంద, రెండువందల మంది అసువులు బాస్తే భూమి ఆకాశం దద్దరిల్లేటట్లు కేకలు వేసే నాయకులు ఈప్రమాదాల్లో ఇంతపెద్ద ఎత్తున మరణించిన, మరణిస్తున్న వారి గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం.ప్రకృతి బీభత్సానికి గురవుతున్నవారిని ఆదుకోవద్దని చెప్పడంలేదు.ఆపన్నహస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలాది మంది రోడ్డు ప్రమాదంలో అసువులు బాస్తుంటే పట్టించుకోకపోవడం క్షంతవ్యం కాదు. ఈ ప్రమాదాల గురించి పాలకులకు తెలియందికాదు.ప్రముఖులు ఎవ రైనా చనిపోయినప్పుడు పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగినప్పుడుప్రమాదాలను నివారిస్తామని బాధ్యులైనవారిపై చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో అవి జరగకుండా చూసుకుంటామని పెద్దపెద్ద ప్రకటనలు ఇవ్వడం, ఆతర్వాత మరిచిపోవడం సంప్రదాయంగా మారింది. విజయవాడలో రోడ్డు ప్రమాదంలో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ముఖ్య కార్యదర్శి రాఘవేంద్రరావు మరణించినప్పుడు దాదాపురాష్ట్ర యంత్రాంగమంతా విజయవాడకు తరలివెళ్లింది. సమీక్షలు, సమావేశాలు చేశారు. అక్కడ నిర్ణయాలు తీసుకునేందుకు అంకురార్పణ జరిగింది. రోడ్డు భద్రతా సంస్థను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కొన్ని మార్పులు, చేర్పులతో మరింత పటిష్టంగా పర్యవేక్షించేందుకు పోలీసు డైరెక్టర్ జనరల్ హోదా కలిగిన అధికారిని ఆ విభాగానికి అధిపతిగా నియమించారు. రాష్ట్ర విభజన తర్వాత ఇద్దరు అధికారులను నియమిస్తున్నా పనిచేయకుండా కేవలం సంతకం పెట్టివెళ్లే పరిస్థితి కల్పించారు. కొన్నిసార్లు అయితే క్యాంప్‌క్లర్క్‌ను కూడా ఇవ్వకుండా మూలన కూర్చోబెట్టారు. వ్యక్తుల మీద కోపంతో వ్యవస్థను కూలదోశారనేందుకు ఇదొకప్రత్యక్ష ఉదాహరణ. తమకు నచ్చని, తమ మాటవినని అధికారులకు పనిష్మెంట్‌గా ఈ పోస్టుల్లో కూర్చోబెడుతున్నారు. సమర్థులుగా పేరుతెచ్చుకున్న ఎందరో అధికారులు రాష్ట్రాల్లో అధికారంలో పార్టీమార్పులు జరగగానే అలాంటి పోస్టులకు బదలీ చేస్తున్నారు.అధికారాలు ఉండవు. సిబ్బంది ఉండదు. అవసరం మేరకు వాహనాలు లేవు. అసలు అలాంటి విభాగం ఉందని కూడా తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి. రోడ్ సేఫ్టీ ఆథారిటీ ప్రమాదాల నివారణకు ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క చర్య తీసుకున్న దాఖలాలు లేవు. ముఖ్యమంత్రిగా రోశయ్య పదవీబాధ్యతలు సేకరించిన తర్వాత ఈ విషయంపై కొంత దృష్టి సారించారు.సచివాలయం ఇందుకు సంబంధించిన అన్ని శాఖలతో సమావేశం ఏర్పాటు చేశారు. కొన్ని ప్రతిపాదనలు కూడా వచ్చాయి. కానీ ఎవరికి వారు తమ అధికారాలకు ప్రధానంగా ఆదాయాలకు గండిపడుతుందేమోనన్నట్లుగా వ్యవహరించి ఎలాంటినిర్ణయాలు తీసుకోకుండా సమావేశాలను వాయిదా వేయించగలిగారు.కేంద్ర ప్రభుత్వం కూడా ఎన్నోసార్లు ప్రయత్నాలు చేసింది. 2005లో కేంద్ర కేబినెట్ కమిటీ సూచన మేరకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిర్వహణ అంశంపై ఎస్.సుందరం నేతృత్వంలో కమిటీని నియమించింది.దేశవ్యాప్తంగా ప్రమాదాలను సమగ్ర అధ్యయనం చేసిన కమిటీ 2007లో ఒక నివేదికను సమర్పించింది.ఆనాడే ఎనభైశాతం ప్రమాదాలు డ్రైవర్ల నిర్లక్ష్యం, మద్యం సేవించడంద్వారా జరుగుతున్నాయని ఆ నివేదికలో పేర్కొంది. చాలామంది డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు తెలియడం లేదని, కొన్ని రాష్ట్రాల్లో డ్రైవింగ్ లైసెన్సు జారీ ఒక పెద్ద ప్రహసనంగా మారిందని కనీసం సంతకం చేయలేనివారు లైసెన్సులు పొందుతున్నారని ఆ నివేదికలో వెల్లడించింది.ఆ తర్వాత కూడా ఎన్నోకమిటీలు వచ్చాయి. చట్టాల్లో కూడా కొన్నిమార్పులు చేశారు. నిబంధనలను రూపొందించారు. భారీగా జరిమానాలు వేస్తున్నారు. అయినా అవేమీ ఈ ప్రమాదాలను ఆపలేకపోతున్నాయి.చట్టాల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకుంటున్నారు. వీటన్నింటి కంటే మించి మద్యం వాడకం ఈ ప్రమాదాలను బాగా పెంచుతున్నది. ఎలాగో మద్యనిషేధాన్ని అమలుచేయలేని పాలకులు మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచుకునేందుకు ఎక్కడపడితే అక్కడ షాపులకు అనుమతి ఇస్తున్నారు. రహదారుల వెంట ఉన్న మద్యంషాపులు వాహనడ్రైవర్లను మత్తులో ముంచుతున్నాయి. మద్యంద్వారా జరుగుతున్న ఈ అనర్థాన్ని పాల కులు గుర్తించడంలేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలను లెక్కలోకి తీసుకోవ డం లేదు. ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. లక్షల సంఖ్యలో అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకులు ఈడుస్తున్నారు. ప్రమాదాల్లో మృతిచెందిన వారి శవాలను తీసుకువెళ్లి కుటుంబ సభ్యులు కడసారి చూసుకునే అవకాశం కల్పించడానికి ఆర్థికస్తోమత లేక సంఘటనా స్థలంలోనే ఖననం చేసి వెళ్తున్న ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతోనో వాహనాలు నడిపి ఎంత మందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. కొన్ని పాశ్చాత్య దేశాల్లాగా మరణాలకు కారణమైన వాహనచోదకులు జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి. ●

## ఒక్క మాట

# పరిశోధన పత్రాలలో నైతికత తగ్గుతున్నదా!

డా.యం.సురేష్

దేశంలో తొంభైశాతం పైగా అకడమిక్ ప్రచురణలు తస్కరించబడినవి, నాసిరకంగా ఉండడం, వీటిపైనయూజిసి, ఎఐసిటిఇ, ఎన్ఎంసి సంస్థల నియంత్రణ లేకపోవడం వల్ల బ్రోకర్లకు, నకిలీ ప్రచురణ సంస్థలు దొంగ ప్రచురణలు అంతులేకుండాపోయింది. స్కోపస్ ఇండెక్స్ చేసిన జర్నల్స్‌లో నాసిరకం కల్పిత పరిశోధనా పత్రాలను అనైతికంగా ప్రచురించడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తుంది. ఇటువంటి పద్ధతులు అకడమిక్ పబ్లిషింగ్ సిస్టమ్ సమగ్రతను దెబ్బతీస్తాయి. శాస్త్రీయ పరిశోధన ప్రజల విశ్వాసాన్ని దెబ్బ తీస్తాయి. పరిశోధకులు సంస్థల విశ్వసనీయతకు దీర్ఘకాలిక పరిణామాలను కలిగిస్తాయి. ఈసమస్య భారతదేశంలో మాత్రమే కాదు. ప్రపంచ వ్యాప్తంగా గమనించబడింది. ఎందుకంటే దోపిడీ ప్రచురణ పద్ధతులు సమాజంలో సవాల్‌గా మారాయి. నకిలీ వెబ్‌సైట్‌ల సృష్టి, రచయితల విక్రయం మధ్యవర్తుల ప్రమేయం, దోపిడీ ప్రచురణ పద్ధతులకు సంబంధించిన పెద్ద తలనొప్పిగా మారింది. ఇటువంటి పద్ధతులు అకడమిక్ పబ్లి షింగ్ నాణ్యత, విశ్వసనీయతను రాజీ చేయడమే కాకుండా డబ్బు కోసం పరిశోధకులను దోపిడీ చేస్తాయి. చట్టబద్ధమైన జర్నల్స్ అనుకరించే నకిలీ వెబ్‌సైట్‌లను సృష్టించడం మోస పూరిత పద్ధతి. పరిశోధకులు తమ పనిని తెలియకుండానే ఈ మోసపూరిత ప్లాట్‌ఫారమ్‌లకు సమర్పించవచ్చు. కంటెంట్ సరైన ఆపాదింపు లేకుండా ఉపయోగించబడవచ్చు. ఇది పరిశోధనను బలహీనపరచడమే కాకుండా నైతిక చట్టపరమైన సమస్యలకు కూడా దారితీస్తుంది. నిజమైన పరిశోధన విలువ తగ్గించబడవచ్చు. అకడమిక్ జర్నల్స్ విశ్వసనీయత తీవ్రంగా ప్రభావితమవుతుంది. క్లయింట్‌ల తరపున మొత్తం పరిశోధనా పత్రాలను రూపొందించడానికి ఘోస్ట్‌రైటర్‌లను ఉపయోగించడం ఒక రకమైన విద్యాపరమైన దుష్ప్రవర్తన. ఇది పరిశోధనలో రచయిత, పారదర్శకత జవాబుదారీ సూత్రాలను బలహీనపరుస్తుంది.వ్యక్తులు,రచయితలు జర్నల్స్ మధ్య మధ్యవర్తులుగా వ్యవహరిస్తారు. డబ్బుకోసం పేపర్ ప్రచురణను సులభతరం చేస్తారు.దోపిడీ ప్రచురణ పర్యావరణ వ్యవస్థకు దోహదం చేస్తారు. ఈ మధ్యవర్తిత్వం తరచుగా పరిశోధకులను దోపిడీ చేసే ప్రచురించిన కంటెంట్ నాణ్యతను దెబ్బతీసే ఆర్థిక లావాదేవీలను కలిగి ఉంటుంది. పిల్లలు కలగని వారికి అద్దె గర్భాలు ఉన్నట్లు అకడమిక్ స్కోర్ పెంచుకోవడానికి సరోగసి రీసెర్చ్ ఉంది. ప్రొఫెసర్లు, ప్రిన్సిపాల్, డైరెక్టర్‌గా నియామకానికి కొంత అకడమిక్ పర్ఫామెన్స్ ఇండికేటర్లు ఉంటాయి. ఈమార్కులు రావడానికి అధ్యాపక బృందం బ్రోకర్లను నమ్ముకొని నకిలీ పత్రాలకు వేలకువేలు సమర్పించుకొని విశ్వవిద్యాలయాల్లో రాటిఫికేషన్ పేరుతోసఫలీకృతులవుతారు. యూని అనైతిక ప్రచురణ పద్ధతులతో కలిగే నష్టాల గురించి పరిశోధకులకు అవగాహన కల్పించాలి. తెలియని జర్నల్స్‌లకు పనిని సమర్పించడం గురించి జాగ్రత్తగా ఉండటం, త్వరిత, హామీతో కూడిన ప్రచురణకు హామీ ఇచ్చే మధ్యవర్తులను నివారించడం వంటివి ఇందులో ఉన్నాయి.రచయితలు తమ పనిని పారదర్శకమైన, కఠినమైన పీర్, రివ్యూ ప్రక్రియతో ప్రసిద్ధ పత్రికలకు సమర్పించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అక్రిడిటేషన్ సంస్థలు, ఇండెక్సింగ్ సేవలు పత్రికల విశ్వసనీయ తను స్థాపించడంలో నిర్వహించడంలో పాత్ర పోషిస్తాయి. కఠినమైన నైతిక మార్గదర్శకాలు, పారదర్శక సంపాదకీయ ప్రక్రియలకు కట్టుబడి ఉండాలి. పీర్-రివ్యూ విధానాలు,సంపాదకీయ ప్రమాణాలగురించి స్పష్టమైన కమ్యూనికేషన్ రచయితలు,పాఠకుల మధ్య నమ్మకాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. నకిలీ వెబసైట్‌లను సృష్టించడం, రచయితలను విక్రయించడం లేదా ఘోస్ట్ రైటింగ్‌ను సులభతరం చేయడం వంటి మోసపూరిత పద్ధతుల్లో నిమగ్నమై ఉన్న సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను మూసివేయడానికి, వ్యక్తులను జవాబుదారీగా ఉంచడానికి అధికారులు చర్యలు తీసుకోవచ్చు. నాణ్యత లేని లేదా కల్పిత పరిశోధనల వ్యాప్తిశాస్త్రీయ సమాజాన్ని ప్రజలను తప్పుదారి పట్టించగలదు. రాజీపడిన పీర్ రివ్యూబోర్డుల ప్రమేయం,నాసిరకం పేపర్ల ప్రచురణ ఈ జర్నల్స్‌తో అను బంధించబడిన చట్టబద్ధమైన పత్రికలు, పరిశోధకుల ప్రతిష్టను దెబ్బతీస్తుంది. ఇటువంటి పద్ధతులు భారతీయ పరిశోధకులు సంస్థల ప్రపంచ అవగాహనను ప్రభావితం చేస్తాయి. మోస పూరితమైన పరిశోధనలు ప్రచారం చేయబడినప్పుడు సైన్స్ సంస్థలపై ప్రజల విశ్వాసం క్షీణిస్తుంది. ఇది శాస్త్రీయ ప్రక్రియపై విశ్వాసం కోల్పోయేలా చేస్తుంది. విద్యాసంస్థలు అనైతిక ప్రచురణ పద్ధతులను గుర్తించడంలో, అరికట్టడంలో అప్రమత్తంగా ఉండాలి. ●



# రానున్న ఓట్ల పండుగలో రాజెవరో, బంటెవరో?

బుగ్గన మధుసూదన రెడ్డి

మరో మూడు నెలల్లో రానున్నది ఓట్ల పండుగ. ఈ పండుగకు దిశ, నిర్దేశం చేసేది మాత్రం ముమ్మాటికీ ఓటరు దేవుళ్లే. ఎందుకంటే వారు ఏ పార్టీ వారివైపు ఓట్ల వర్షం, సునామి సృష్టిస్తారో అంతిమంగా వారే విజేతలు. అయితే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానంగా వైఎస్సార్సీపీ పార్టీ, టిడిపి మధ్యనే ప్రధాన పోరు జరగబోతున్న విషయం మనందరికి బాగా విదితమే.ఒకవైపు వైఎస్సార్సీపీ పార్టీ ఒంటరిగా ఎలక్షన్ల రణరంగంలోకి దిగుతుండగా, మరో వైపు టిడిపి పార్టీ మాత్రం జనసేనతో పొత్తుపెట్టుకొని మరీ ఓటరు దేవుళ్ల పాల్గొనే ఈ యుద్ధక్షేత్రంలోకి అడుగిడబోతున్నది. మరీ ఈరెండు పార్టీలమధ్య జరిగే మహా సంగ్రామంలో రాజు ఎవరో బంటు ఎవరో నిర్ణయించేది మాత్రం కచ్చితంగా మన ఓటరు మహాశయులే. అయితే అతి త్వరలో రాబోయే ఈ2024అసెంబ్లీ ఎలక్షన్స్‌లో మాత్రం ఇరుపార్టీల వారు గెలుపు మాది అంటే మాది అని ఢంకా బజాయించి చెబుతున్నారు. అందులో భాగంగా ప్రస్తుత మనఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్సీపి పార్టీవారు తాము ఎలక్షన్ల ముందు ఇచ్చిన అన్నిహామీలను తు.చ తప్పకుండా అమలు చేశాము కాబట్టి నూటికి 90భాగాలు తమకే అశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలసంపూర్ణ మద్దతు, అన్ని కులాల, మతాల, వర్గాల వారి తోడ్పాటు తమకే ఉంది అని వైఎస్సార్సీపీ పార్టీ వారు ఎనలేని ధీమా వ్యక్తం చేస్తుండగా, మరోవైపు టిడిపి పార్టీవారు సైతం అధికార పార్టీ వారిపై ఉన్న కొద్దో గొప్పో వ్యతిరేకత, ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ టిఆర్ఎస్ చావుదెబ్బ తిన్న విషయాన్ని దృష్టిలోపెట్టుకొని ఆరాష్ట్రంలో లాగే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ప్రజలు మార్పు కోరుతున్నారు. కాబట్టి మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టిడిపిపార్టీ అధికారంలోకి రావడం అని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆశల, ఊహల పల్లకిలో సేద తీరుతున్నారు. పవలిస్తున్నారు. అదే విధంగా 'ఆలు లేదు చూలు లేదు అల్లుడేమో సోమలింగం' అన్న తరహాలో గత అసెంబ్లీ ఎలక్షన్స్‌లో ఎంతమాత్రం ప్రభావం చూపకపోయినా జనసేన పార్టీ సైతం ఈసారి టిడిపి పార్టీతో పొత్తు పెట్టుకొని ఏదో సాధించి తీరతాం అని అనుకుంటున్నారు. అయితే ప్రజానాడిని పసిగట్టడం అంత తేలికైనా విషయం కాదని ఇరు పార్టీల వారికిదాదాపు తెలిసిన జగమెరిగిన సత్యం కూడా. అయితే అన్నింటికి మించి ఇరు పార్టీల వారు అతి త్వరలో రాబోయే అసెంబ్లీ ఎలక్షన్‌సమయంలో ఓటరు దేవుళ్ల శరణువేడాలంటే మాత్రం డబ్బును, పైసలను, మంచినీళ్ల ప్రాయంగా ఖర్చుపెట్టి తీరాల్సిందే. అయితే ఇక్కడ అందరూ ఓటర్లు పైసలు తీసుకొని ఓట్లు వేస్తారు అనికాదు. గత 20 సంవత్సరాలుగా మనం చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ వారైనా ఎలక్షన్స్‌లో పెట్టేఖర్చు మాత్రం వందల కోట్ల మీదే ఉంటుంది అనేమాట జగమెరిగిన సత్యం.అంటే ఈ ఎలక్షన్ల యుద్ధక్షేత్రంలో అంతోఇంతో ప్రభావం చూపించేది కచ్చితంగా 'నోటు' అనే ఆయుధమే అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు. ఏదిఏమైనా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలక్షన్ల పండుగ త్వరలో వస్తున్న నేపథ్యంలో యావత్తు రాష్ట్ర ప్రజలకు మాత్రం ఒక గొప్ప సందడే. ఎందుకంటే ఏ ఊర్లో చూసినా ముఖ్యంగా గ్రామాల్లో అయితే ఆయారచ్చబండల దగ్గర ఎలక్షన్ల గురించి ఇరు పార్టీల బలాబలాలు, విజయావకాశాల గురించి బత్కానీలు కొట్టడం, కాయ్ రాజా కాయ్ అంటూ పందెలకు సై అనడం ఇలా ఒక్కొక్కరు ఒక్కోతరహాలో కేవలం ఎలక్షన్ల ఫలితాల గురించే మాట,మంతి కలుపుతూ ఒక హంగామా సృష్టిస్తూ ఉంటారు. అయితే చూసేవారికి మాత్రం ఈ తంతు కార్యక్రమం తమాషాను, మజాను, ఎనలేని వినోదం ఇస్తూ ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. ఏమైనా ఈ మధ్యకాలంలో ఓటరు మహాశయులు బాగా పరిణతి చెంది, వివేకం కలిగిన వారై ఉండడంతో ఏ పార్టీ వారు కూడా ఓటరు దేవుళ్లను ఎలాంటి పరిస్థితుల్లో తక్కువ అంచనా వేయడానికి సంసిద్ధంగా లేరు. అయితే ఇరు పార్టీల వారు మాత్రం ఓటరు దేవుళ్లను ఆకర్షించడానికి ఎన్ని టక్కు టమార విద్యలు ఉపయోగిస్తారో లెక్కేలేదు. అదేమాదిరి ఈ ఎలక్షన్ల యుద్ధభూమిలో చావో, రేవో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.కాబట్టి ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు మాత్రం తమ సర్వశక్తులు ఒడ్డి తమ తమ పార్టీలను విజయతీరాలకు చేర్చేందుకు మనసా, వాచ,కర్మణ ఒకగొప్ప భగీరథ ప్రయత్నం చేయడం మాత్రం తథ్యం. ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు.ఇరు పార్టీల భవిష్యత్ అంతా ఓటర్ల చేతుల్లోనే ఉంది. ఓటరు మహాశయులు ఏ పార్టీ వారిని నిలువునా ముంచుతారో ఏ పార్టీ వారిని ఒడ్డుకు చేర్చుతారో అంతా సస్పెన్స్. ఎవరు ఎన్ని చెప్పినా ఓటరు దేవుళ్ల తీర్పు మాత్రం ఎవ్వరికి ఊహకు కూడా అందని, కలలో, ఇలలో కూడా రాని విషయం అనే మాట పచ్చి యదార్థం. ●



# ఇస్రోకు ఇండియన్ ఆఫ్ ది ఇయర్ 2023 అవార్డు



ఇండియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకున్న ఇస్రో ప్రముఖులు

**శ్రీహరికోట (తడ), జనవరి 12 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ అసమానమైన పరాక్రమాన్ని దృఢత్వాన్ని ప్రదర్శించిన కారణంగా 2023కు ఇండియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకుంది. 2023లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన చంద్రయాన్-3 ప్రయోగం చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేయడంతో చరిత్ర సృష్టించడం, ఆదిత్య ఎల్1తో అంతరిక్ష లక్ష్యం సాధించడం కాకుండా కనీసం 190 ప్రైవేటు స్పేస్ స్టార్టప్‌లు అందుబాటులోకి రావడం వంటి ఘనవిజయాలతో ఇస్రోకు ఈ అవార్డు దక్కింది. జాతీయ టివి ఛానల్ ఏర్పాటు చేసిన ఈ అవార్డును కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అందజేశారు. 2023 సంవత్సరానికి గాను అత్యుత్తమ విజయం విభాగంలో ఇస్రోకు ఇండియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు దక్కినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, చంద్రయాన్-3 ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ పి.వీరముత్తువేల్‌లు న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నట్లు శుక్రవారం ఇస్రో ప్రకటించింది. అంతరిక్ష పరిశోధనల సరిహద్దులను ముందుకు తీసుకురావడంలో ఇస్రో చేసిన విశేషమైన సహకారాన్ని ఈ అవార్డు గుర్తించింది. చంద్రయాన్-3 పూర్తిగా స్వదేశీ తయారీ మాత్రమే కాకుండా సుమారు రూ.600 పెట్టుబడితో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రయోగించినట్లు జితేంద్రసింగ్ వెల్లడించారు. ఈ ప్రయోగాన్ని ఆదిత్య ఎల్1 ప్రయోగాలను దేశంలోని సామాన్య ప్రజలు కూడా ఆసక్తితో వీక్షించినట్లు పేర్కొన్నారు. పెద్దసంఖ్యలో మీడియా వారు సైతం ఈ ప్రయోగాల సమయంలో స్పందించారని, ఎన్నో కథనాలు ఇస్రోపై వచ్చాయన్నారు. వెయ్యి మందికి మీడియా వ్యక్తులు చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ సమయంలో విదేశీ కేంద్రాలలో ఆ దృశ్యాలను వీక్షించినట్లు చెప్పారు. ఇటువంటి చారిత్రక అంతరిక్ష పరిశోధనలు విజయవంతం అవడం ఒక ఎత్తు అయితే, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చరిత్రలోనే ఏకంగా 190 ప్రైవేటు స్పేస్ స్టార్టప్‌లకు మనకు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. నాలుగైదేళ్ల క్రితం ఇస్రోకు కేవలం ఒకే ఒక్క స్టార్టప్ ఉండని, అది ఇప్పుడు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చే విధంగా 190 స్టార్టప్‌లకు పెరిగిందన్నారు. ముఖ్యంగా 2023 ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గణనీయంగా పెట్టుబడులు వచ్చినట్లు చెప్పారు. ఆర్థిక వనరులు, జ్ఞానవనరులు అన్నింటిలోను భారతదేశం అగ్రగామిగా నిలిచిందంటే అది శాస్త్రవేత్తల సమిష్టి కృషిగా అభివర్ణించారు. చంద్రయాన్-3, ఆదిత్య ఎల్1, స్టార్టప్‌ల రాకతో 2023 ఇస్రో విజయానికి సంబంధించిన త్రయంగా తాను చెప్పగలనని జితేంద్రసింగ్ ప్రశంసించారు.



## వాణిజ్య నౌకలకు రక్షణగా భారత్ యుద్ధ నౌకలు

**న్యూఢిల్లీ, జనవరి 12:** అరేబియా సముద్రంలో గత వారం హైజాక్‌కు గురైన నౌకలోని సిబ్బందిని భారత నావికా దళానికి చెందిన మెరైన్ కమాండోలు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి కాపాడారు. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో సోమాలియా పైరెట్లను, డ్రోన్ దాడులను అడ్డుకునేందుకు భారత నావికాదళం ప్రత్యేక దృష్టిసారించింది. ఇందులో భాగంగా అరేబియా సముద్రం, ఏడెన్ గల్ఫ్ ప్రాంతంలో ఆరు నుంచి 10 ప్రధాన యుద్ధ నౌకలను మోహరించినట్లు సైనికాధికారులు శుక్రవారం వెల్లడించారు. సముద్రంలో ప్రతి కదలికను ఇవి నిశితంగా గమనిస్తున్నాయని, ఎలాంటి సమస్య ఉత్పన్నమైనా తక్షణం స్పందించే విధంగా సంసిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వాణిజ్య నౌకలను రక్షణగా ఇవి నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాయి. గత వారం 15 మంది భారతీయులు సహా 21 మంది సిబ్బంది ఉన్న ఎం.వి.లీలా నార్‌ఫోక్ నౌకను సోమాలియా పైరెట్లు హైజాక్ చేశారు. వెంటనే భారత నావికాదళం ఐఎన్ఎస్ చెన్నై డిస్ట్రాయర్ నౌకను, యుద్ధ విమానాన్ని రంగంలోకి దింపింది. నౌకలోకి మెరైన్ కమాండోలు ప్రవేశించి సిబ్బందిని కాపాడారు. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధానికి నిరసనగా ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలే లక్ష్యంగా గత కొన్ని వారాలుగా హౌతీ రెబల్స్ దాడులు చేస్తున్నారు. వారికి మద్దతుగా కొందరు పైరెట్లు అరేబియా సముద్రంలో నౌకలను హైజాక్ చేస్తున్నారు. దీంతో వారిని కట్టడి చేసేందుకు అమెరికా, బ్రిటన్ సైన్యాలు శుక్రవారం హౌతీ రెబల్స్‌పై ప్రతీకార దాడులు నిర్వహించాయి. యెమెన్‌లో వారి అధీనంలో ఉన్న డజనుకుపైగా స్థావరాలపై బాంబుల వర్షం కురిపించాయి.



## మోడీ 11 రోజుల ప్రత్యేక అనుష్ఠానం

**న్యూఢిల్లీ,జనవరి 12:** అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో నేడు ప్రధాని మోడీ ప్రత్యేక సందేశం ఇచ్చారు. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం సమీపిస్తోన్న తరుణంలో ఆ మహత్కార్యాన్ని వీక్షించేందుకు దేశమంతా ఎదురుచూస్తోంది. ఈ ప్రాణ ప్రతిష్ఠకు ఇంకా కొన్నిరోజులే మిగిలి ఉన్నందున శుక్రవారం ప్రధాని మోడీ ప్రత్యేక సందేశం ఇచ్చారు. ఈ రోజునుంచి తాను ప్రత్యేక అనుష్ఠానాన్ని అనుసరిస్తానని వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఆడియో సందేశం విడుదల చేశారు. దానిని తన అధికారిక యూట్యూబ్ ఛానల్‌లో పోస్టు చేశారు. ఈ మహోన్నత ఘట్టాన్ని కనులారా వీక్షించే అవకాశం కలగడం తన అదృష్టమని పేర్కొన్నారు. రామాలయ ప్రాణ ప్రతిష్ఠకు ఇంకా 11రోజులే మిగిలి ఉంది. ఈ ప్రారంభోత్సవానికి దేశప్రజల తరఫున ప్రతినిధిగా ఉండడం నాఅదృష్టం.దీనిని దృష్టిలో ఉంచుకొని 11రోజుల ప్రత్యేక ఆరాధన మొదలు పెడుతున్నాను.ప్రస్తుతం ఎంతో ఉద్వేగంతో ఉన్నారు.నా మనసులో తొలిసారి ఇలాంటి భావాలు మెదులుతున్నాయి. దేవుడి ఆశీస్సుల వల్లేకొన్ని వాస్తవ రూపం దాల్చుతాయి. ఈ ప్రారంభోత్సవం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రామభక్తులందరికీ ఒక పవిత్ర సందర్భం అంటూ సందేశం ఇచ్చారు. జనవరి 12న ఛత్రపతి శివాజీ మాతృమూర్తి జయంతి. 'జిజియాబాయి గురించి తలచుకున్నప్పుడు నా తల్లి గుర్తుకువస్తుంది. ఆమె చరమాంకం వరకూ రాముడి సేవలోనే తరించింది 'అని మోడీ ఉద్వేగానికి గురయ్యారు. ప్రధాని తల్లి హీరాబెన్ 99 ఏళ్ల వయసులో 2022లో కన్నుమూశారు.

## మాజీ ప్రేయసిని పెళ్లాడిన బ్రూనే యువరాజు

**బందర్‌సేరి బెగవాన్(బ్రూనై), జనవరి 12:** అత్యంత సంపన్నమైన రాజకుటుంబంనుంచి వచ్చిన యువరాజు ఆసియాలోనే మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్‌గా పేరున్న బ్రూనే యువరాజు తనప్రేయసిని వివాహమాడుతున్నాడు. ఒక సాధారణ యువతిని మెచ్చి పెళ్లికి సిద్ధం అయ్యాడు. యుద్ధవిమానాలు నడపడం, స్పీడ్‌బోట్లలో ప్రయాణం, తరచూ అర్ధ నగ్నంగా ఛాతిప్రదర్శనతో ఇన్‌స్టారీల్ హీరోగా మారిన ఈ ఆసియా బ్యాచ్‌లర్ ఒకప్పటి తమ గర్ల్‌ఫ్రెండ్‌ను పెళ్లాడుతున్నాడు.



32 ఏళ్ల మాటీన్ 29 ఏళ్ల ప్రేయసిని పరిమిత ఆహూతులమధ్య రాజధాని బందర్‌సేరి బేగవాన్‌లోని ఒక మసీదులో వివాహం చేసుకున్నాడు. బ్రూనే సుల్తాన్ లలో పదో యువరాజుగాను, సుల్తాన్ హాసనల్ బోల్కియా నాలుగో కుమారుడయిన మాటీన్ చమురు సంపన్న దేశం అయిన బ్రూనై సింహాసనంపైకి ఇంకా రాకపోయినా తరచూ వార్తల్లోకి వస్తూ ఒకవిధంగా బ్రూనై సామ్రాజ్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారాడు. రాజకుటుంబానికి ప్రజాసంబంధాలపరంగా ఒకస్థిరాస్థిగా మారిన మాటీన్ ఒకసామాన్య యువతి ఒకప్పటి గర్ల్‌ఫ్రెండ్‌ను వివాహమాడుతుండటం ఇపుడు మళ్లీ వార్తల్లోకి వచ్చింది.

బ్రూనై రాజకుటుంబం ఇప్పటికీ పలు కుంభకోణాలలో చిక్కుకుంది. అవి నీతి, పక్షపాతం అంటూ ఏళ్ల తరబడి ప్రపంచం నోట నానుతోంది.ఎటొచ్చీ ఇప్పటివరకూ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్‌గా కొనసాగిన మాటీన్ ఆకస్మికంగా వివాహం చేసుకోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. తన ప్రేయసి యాంగ్‌ములియా అనిషా రోష్నాను వివాహం చేసుకున్నట్లు తెలిపారు. బ్రూనై సమాజంలో ప్రిన్స్ మాటీన్ ఒక అంబాసిడర్‌గా మారాడని, నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచినట్లు పలువురు ఇన్‌స్టా ఫాలోవర్లు వెల్లడించారు. ఐదు దశాబ్దాలపాటు సింహాసనంపై కొనసాగిన 77ఏళ్ల సుల్తాన్‌కూడా ఇపుడు సామాజికంగా సంబంధాలను పెంచుకుంటూ వస్తున్నారు. హాలీవుడ్ నటుడు టామ్ క్రూయిస్‌కంటే ఎక్కువమంది ఈ బ్రూనే యువరాజుఅంటే ఆసక్తి చూపిస్తారు. మొత్తం 2.50లక్షల లైకులు వచ్చాయి.



## ముంబై విమానాశ్రయంలో రూ.40కోట్ల కొకైన్ స్వాధీనం

**ముంబై, జనవరి 12:** ముంబై విమానాశ్రయంలో భారీగా కొకైన్ పట్టుబడింది. ఓ థాయ్ మహిళ నుంచి రూ. కోట్లు విలువ చేసే కొకైన్‌ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.. కొకైన్ అక్రమ రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం మేరకు అడిస్ అబాబా నుంచి వచ్చిన 21 యేళ్ల థాయ్ మహిళను అధికారులు ముంబై విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. ఆమె సామాన్లను నిశితంగా పరిశీలించగా తెల్లటి పొడిలాంటి పదార్థాన్ని కలిగిన కొన్ని ప్యాకెట్లు ఆమె ట్రాలీబ్యాగ్‌లో బయటపడ్డాయి. వాటిని పరీక్షించగా కొకైన్ అని తేలింది. పట్టుబడిన కొకైన్ విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు రూ. 40 కోట్లుగా ఉంటుందని అంచనా. ఈమేరకు సదరు మహిళపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

## అయోధ్యకు ఉచిత రైలు ప్రయాణం: ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కీలక నిర్ణయం



**రాయ్‌పుర్, జనవరి 12:** అయోధ్య ప్రారంభోత్సవం సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాలు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఇప్పటికే అన్ని రాష్ట్రాల నుంచి అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి కానుకలు వెళ్లాయి. అయోధ్యలో రాముడు కొలువు దీరనున్న ఈ నెల 22వ తేదీన డ్రై డేగా పాటించాలని ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు ఆదేశాలు జారీ చేశాయి. మరికొన్ని రాష్ట్రాల్లో విద్యాసంస్థలకు సెలవు కూడా ప్రకటించారు. ఇక దేశవ్యాప్తంగా ఆ రోజు ఇళ్లు, దేవాలయాల్లో దీపాలు వెలిగించాలని ప్రధాని నరేంద్రమోడీ, అయోధ్య ఆలయ అధికారులు సూచించారు. ఈ క్రమంలోనే తాజాగా ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఛత్తీస్‌గఢ్ నుంచి అయోధ్యకు ఉచిత రైలు సదుపాయం కల్పించాలని నిర్ణయించింది. అయోధ్య శ్రీరాముడిని దర్శించుకోవాలనుకునే వారి కోసం వార్షిక ఉచిత రైలు ప్రయాణానికి సంబంధించిన పథకానికి ఛత్తీస్‌గఢ్ సర్కార్ ఆమోదం తెలిపింది. సిఎం విష్ణుదేవ్‌సాయి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉచిత రైలు ప్రయాణ పథకం సాయంతో 20 వేల మందికిపైగా భక్తులు అయోధ్యలోని రామ మందిరాన్ని దర్శించుకోగలుతారని ముఖ్యమంత్రి వెల్లడించారు. అయితే ఈ పథకానికి అర్హులు కావాలంటే కొన్ని నిబంధనలు ఉన్నాయని పేర్కొన్నారు. 18 నుంచి 75 యేళ్ల వయసున్న వారు వైద్యపరంగా ఫిట్‌గా ఉన్నవారు ఈ పథకానికి అర్హులని సిఎం విష్ణుదేవ్‌సాయి తెలిపారు. అయితే మొదటి దశలో 55 యేళ్లు, ఆ పైబడిన వారిని ఎంపిక చేయనున్నారు. యాత్రికుల ఎంపిక కోసం ప్రతి జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేస్తామని సిఎం చెప్పారు. ఈ ఉచిత అయోధ్య రైలు ప్రయాణ పథకాన్ని ఛత్తీస్‌గఢ్ టూరిజం బోర్డు నిర్వహిస్తుందని, అవసరమైన బడ్జెట్‌ను రాష్ట్ర పర్యాటక శాఖ అందిస్తుందని పేర్కొన్నారు.

## సిఇసి, ఇసి నియామకాల చట్టంపై కేంద్రానికి సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ, జనవరి 12:** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి), ఎన్నికల కమిషనర్ల నియామకం, వారి సర్వీసు నిబంధనలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఈ చట్టాన్ని కొట్టేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను విచారించేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం అంగీకరించింది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఏప్రిల్‌లోగా సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. పాత చట్టం ప్రకారం సిఇసి, ఇసిలను ప్రభుత్వ సిఫారసుల మేరకు రాష్ట్రపతి నియమించే వారు. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన చట్టం ప్రకారం ఇక నుంచి ఈ బాధ్యతలను సెర్చ్, ఎంపిక కమిటీలు నిర్వహించనున్నాయి.అయితే కొత్త చట్టం ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం నియంత్రించేలా ఉందనే విమర్శలు వ్యక్తమయ్యాయి. దీనిపై స్టే విధించాలని కాంగ్రెస్‌నేత జయ ఠాకూర్, కొత్త చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాది గోపాల్‌సింగ్ సహా పలువురు సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. శుక్రవారం వీటిపై విచారణ జరిపిన న్యాయ స్థానం కేంద్ర ప్రభుత్వం వాదనలు వినకుండా స్టే విధించలేమని పిటిషనర్లకు స్పష్టం చేసింది.

## హిమాచల్ డిజిపి తొలగింపు ఉత్తర్వులను స్తంభింప చేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, జనవరి 12:** హిమాచల్‌ప్రదేశ్ డిజిపి సంజయ్‌కుందును తొలగించాలంటూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు పక్కనపెట్టింది. ఒక వ్యాపారిపై అనుచిత ఒత్తిడి తెచ్చారని, తన భాగస్వాములనుంచి తనకు ప్రాణ హాని ఉందన్న ఫిర్యాదులపై డిజిపి ఏకపక్షంగా వ్యవహరించారని చెపుతూ ఆయన పదవిలో కొనసాగేందుకు నైతిక అర్హత లేదని వెంటనే ఆయన్ను తొలగించాలని హిమాచల్ హైకోర్టు తీర్పుచెప్పింది. దీనిపై డిజిపి సవాల్‌చేయడంతో సుప్రీం బెంచ్ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ అధ్యక్షతన ఉత్తర్వులు జారీచేసింది. జనవరి తొమ్మిదవ తేదీ హిమాచల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను డిస్మిస్ చేయాలని, అంతకుముందు ఇచ్చిన మార్గదర్శకాలను కూడా రద్దుచేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసారు. ఈదశలో హైకోర్టు ఉత్తర్వులు అమలుచేయడం సాంప్రదాయంకాదని, కుందును డిజిపి పోస్టునుంచి తప్పించాలని జారీచేసిన ఉత్తర్వులు పక్కన పెడుతున్నట్లు ప్రకటించారు. హైకోర్టు ఉత్తర్వులు ఈతరుణంలో అమలు చేయడం మంచి పద్ధతి కాదని, ఇప్పటికే కేసులో సిట్ ఏర్పాటు అయిందని, సిట్‌పైనా ఒత్తిడి తెచ్చే అవకాశం ఉన్నందున తొలగించాలని చేసిన డిమాండ్‌కు ఆధారాలు లేవని అభిప్రాయపడింది. రాష్ట్రప్రభుత్వం వెంటనే సిట్ ఏర్పాటు చేయాలని బెంచ్ ఆదేశించింది. అలాగే కాంగ్రా ఎస్‌పి శాలిని అగ్నిహోత్రిని కూడా ఇలాగే పదవినుంచి తప్పించాలని ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆమె దాఖలు చేసిన అప్పీలును సుప్రీం తోసిపుచ్చింది. అయితే వారిని ఆస్థానాల నుంచి బదలి చేయాలని కోరింది. దీనివల్ల సిట్ దర్యాప్తునకు ఆటంకాలుండవని తేల్చారు.అలాగే సిబిఐ దర్యాప్తు చేయాలన్న వాదనను కూడా తోసిపుచ్చారు. ఇద్దరు అధికారుల నైతికతను ప్రశ్నించలేమన్నారు. అయితే హైకోర్టు మాత్రం డిజిపి తన అధికారంతో వివాదం పరిష్కరించుకోవాలని సూచించారని, ఆయన అధికారం దుర్వినియోగం చేసారని వాదించింది. కాంగ్రా ఎస్‌పి అగ్నిహోత్రి తన హోదాను దుర్వినియోగంచేసారని ప్రాథమిక ఆధారాలున్నట్లు తెలిపింది. ఈనెల 3వ తేదీ టాప్ కోర్టు రాష్ట్రప్రభుత్వం డిజిపి తొలగింపు ఉత్తర్వులపై స్టే విధించింది. డిజిపి వెంటనే రీకాల్ పిటిషన్‌ను హైకోర్టులోదాఖలుచేయాలని సూచించింది.

## సిక్కింలో పోటీ లేకుండానే రాజ్యసభకు బిజెపి అభ్యర్థి

**గ్యాంగ్టక్, జనవరి 12:** సిక్కింలో ఉన్న ఏకైక రాజ్యసభ స్థానంనుంచి ఎలాంటిపోటీలేకుండా బిజెపి అభ్యర్థి ఎంపికయానయరు. పాకానయంగ్ జిల్లాలోని గ్నాతాంగ్ మాచాంగ్ స్థానంనుంచి ఎరమ్మెల్యేగా ఉన్న లేప్చా రాజ్యసభ స్థానంలో పోటీలేకుండా ఎన్నికయ్యారు. ఆయన అభ్యర్థిత్వాన్ని అధికారంలోని ఎస్కేఎం బలపరిచింది. నామినేషన్ వేయడం కూడా లేప్చా ఒక్కరే దాఖలుచేసారు. రిటర్నింగ్ అధికారి లలిత్‌కుమార్ గురుంగ్ చేతులమీదుగా దోర్జీ త్సేరింగ్ లేప్చా ఎన్నికైనట్లు ధృవపత్రం కూడా తీసుకున్నారు. సిక్కిం రాజ్యసభ సభ్యుడిగా లేప్చా ఎస్‌డిఎఫ్‌కు చెందిన హీసే లాచుంగ్‌పా స్థానంలో



వస్తున్నారు. హీసే పదవీకాలం వచ్చేనెల 23వ తేదీతో ముగుస్తోంది. 32 మంది సభ్యులున్న సిక్కిం అసెంబ్లీలో ఎస్కేఎంకు 19 మంది, బిజెపికి 12 మంది ఎస్డీఎఫ్‌కు కేవలం ఒకే ఒక్కరున్నారు. గత అసెంబ్లీఎన్నికల్లో బిజెపి ఒక్క సీటును కూడా గెలవలేదు. ఎస్కేఎం అధికారం చేపట్టింది. లేప్చా మొత్తం తొమినమది మంది ఎమ్మెల్యేలతో కలిసి ఎస్‌డిఎఫ్‌నుంచి బిజెపికి మారారు. దీనితోసిక్కింలో రెండో అతిపెద్దపార్టీగా బిజెపి అవతరించింది. బిజెపి ఎన్నికల్లో రెండుస్థానాలు గెలవడంతో మొత్తం సంఖ్య 12కి పెరిగింది. హిమాలయ రాష్ట్రంలో బిజెపికి బూస్ట్ ఇచ్చిన లేప్చాను ప్రోత్సహించే లక్ష్యంతోనే ఆయనకు రాజ్యసభ టికెట్‌ఇచ్చింది. ఒక జాతీయ పార్టీనుంచి రెండో ఎంపిగా లేప్చా రికార్డులకెక్కారు. కాంగ్రెస్ నేత కర్మా తోప్డెన్ రాష్ట్రం తరఫున 1988నుంచి 1994వరకూ రాజ్యసభలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారు.

## 'బిల్కిస్ బానో కేసులో అప్పుడే న్యాయం'



**అహ్మదాబాద్, జనవరి 12:** బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం. ఆమె కుటుంబసభ్యుల హత్య కేసులో 11మంది దోషుల శిక్షా కాలం తగ్గింపుని రద్దు చేస్తూ ఇటీవల సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించిన విషయం విదితమే. దీనిపై ఈ కేసులో ఏకైక ప్రత్యక్ష సాక్షి స్పందించారు. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. బిల్కిస్ బానో కుటుంబానాకి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అప్పుడు ఈ ప్రత్యక్ష సాక్షి వయసు ఏడేళ్లు. ఇప్పుడు 28 సంవత్సరాలు. 'నా వాళ్లను కళ్ల ముందే చంపడం చూసి, ఎంతో వేదనకు గురయ్యాను. ఆ రోజు మృతి చెందిన 14 మందిలో నా తల్లి, సోదరి ఉన్నారు. ఇన్నేళ్లు గడిచినా, ఆ ఘోరు ఘటన నన్ను వెంటాడుతూనే ఉంది. అది గుర్తొస్తే ఇప్పటికీ ఉలిక్కిపడి లేస్తుంటాను. ఆ దోషుల్ని విడుదల చేసిన రోజున చాలా బాధేసింది. కానీ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కాస్త ఊరటనిచ్చింది. వారిని ఉరితీయాలి లేకపోతే జీవితాంతం జైల్లో ఉంచాలి. అప్పుడే న్యాయం జరిగినట్లు' అని ఆ సాక్షి అన్నారు. ఆ ఘటనలో 17మందిపై దాడి చేయగా, 14 మంది మృతి చెందారు. బిల్కిస్ బానో, ఈ సాక్షి, మరో నాలుగేళ్ల చిన్నారి ప్రాణాలతో బయటపడ్డారు. అలాగే విచారణ సందర్భంగా అతడు 11 మంది దోషుల్లో నలుగురిని గుర్తించాడు. ఈ కేసులో దోషులకు 2022లో గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది.ఈ యేడాది ఆగస్టు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన కోర్టు, గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబట్టింది. వారి విడుదల చెల్లదని జనవరి ఎనిమిదిన తీర్పు వెలువరించిన విషయం విదితమే. రెండు వారాల్లోగా దోషుల్ని తిరిగి జైలుకు పంపించాలని ఆదేశించింది.

## 5.7%గా రిటైల్‌ద్రవ్యోల్బణం: ఆహార ఉత్పత్తుల ధరలపెరుగుదలే కీలకం



**న్యూఢిల్లీ, జనవరి 12:** రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగునెలల గరిష్టానికి చేరింది. డిసెంబరునెలలో 5.69శాతంగా నమోదయింది. ప్రత్యేకించి ఆహార ఉత్పత్తులదరలు 9.5శాతంపెరగడమే ఇందుకు కారణం. పట్టణప్రాంతాల్లో 10శాతానికి కూడా పెరిగినట్లు తేలింది. నవంబరునెలలో 5.5శాతం మాత్రమే ఉన్న రిటైల్‌ద్రవ్యోల్బణం డిసెంబరులో 5.69శాతానికి పెరిగింది. గత ఏడాది డిసెంబరులో రిటైల్‌ద్రవ్యోల్బణం 5.72శాతంగా ఉంది. ప్రస్తుత గణాంకాలనుచూస్తే గత ఏడాదికంటే కొంతమేర తగ్గినట్లు కనిపిస్తోంది. డిసెంబరులో ఆహార ఉత్పత్తుల ధరలు 9.53 శాతంపెరిగాయి. గత ఏడాది కేవలం 4.19శాతం మాత్రమే ఉంది. ఇక గత ఏడాది 2023లో 8.7శాతంగా ఉన్నాయి. ఇక రిజర్వుబ్యాంకు ద్వైమాసిక మానిటరీ పాలసీ సమావేశంలో ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ మాట్లాడుతూ ద్రవ్యోల్బణం రానున్న మాసాల్లో మరింతగా తగ్గుతుందని అంచనా వేసారు. ప్రముఖ వార్తాసంస్థలు నిర్వహించే సర్వేతోపోలిస్తే తక్కువగానే ఉంది. డిసెంబరులో 5.87శాతంగా ఉంటుందని సర్వేలుచెపితే కేవలం 5.69శాతంగా నమోదయింది. అలాగే ఆర్బీఐ అంచనావేసిన ఆరుశాతం కంటే తక్కువగానే ఉంది. వరుసగా నాలుగోనెలలో కూడా ఆర్బీఐ అంచనాలను తల్లకిందులుచేసింది. అత్యధికంగా ఆహారం, శీతలపానీయాల కేటగిరీలోనే 8.70 శాతం ధరలు పెరిగి ద్రవ్యోల్బణ పెరుగుదలను నమోదుచేసింది. ఇక నవంబరునాటి పారిశ్రామిక ఉత్పత్తిసూచీ ఐఐపిని చూస్తే 2.4శాతానికి తగ్గింది. 2023 మార్చితర్వాత ఇదే కొంతమేర తగ్గడం. మార్చిలో 1.7శాతంగా మాత్రమే ఉంది. కీలక రంగాల్లో ప్రధానంగా ఉతనపత్తిరంగం మందగమనంతో వృద్ధిని నమోదుచేసింది. 12 శాతంగా ఉంది. ఆ తర్వాత రెడీమేడ్ దుస్తులు, ఫర్నిచర్, కంప్యూటర్, ఎలక్ట్రానిక్ ఉతనపత్తులు, పరిశ్రమలవంటి వాటిలో ప్రతికూల వృద్ధిని నమోదు చేసింది. విద్యుత్‌రంగంలో 5.8శాతం వృద్ధి ఉంటే మైనింగ్ అంటే గనుల రంగంలో 6.8 శాతం వృద్ధి ఉన్నట్లు కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకటించింది.

## ఉత్తర కొరియాపై నిఘా కోసం ఉపగ్రహాన్ని ప్రయోగించిన జపాన్

**టోక్యో జనవరి 12:** కొన్ని నెలలుగా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న ఉత్తర కొరియాపై నిఘా వేసేందుకు జపాన్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఒకనిఘా ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇది ఉత్తర కొరియా దళాల కదలికలను తెలుసుకోనుంది. వాతావరణంలో ముప్పులను ముందస్తుగా గ్రహించి అప్రమత్తం చేస్తుంది. దిహెచ్ 2ఎ రాకెట్ సాయంతో మిత్సుబిషి హెవీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తనేగషిమా స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించింది. ఈ ఉపగ్రహం స్పష్టమైన చిత్రాలను తీయగలదు.

1988లో ఉత్తరకొరియా క్షిపణి జపాన్ గగనతలంపై నుంచి ప్రయాణించింది. నాటి నుంచి సొంతంగా నిఘా ఉప గ్రహ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసుకొంది. 10 ఉపగ్రహాల నెట్‌వర్క్‌ను ఏర్పాటుచేయాలని లక్ష్యంగా పెట్టుకొంది. క్షిపణి ప్రయోగాలను ఈ నెట్‌వర్క్ సాయంతో వేగంగా గుర్తించే అవకాశం జపాన్‌కు లభిస్తుంది. మరోవైపు అంతరిక్ష ప్రయోగాలను మరింత వేగవంతం చేసేందుకు హెచ్3 రాకెట్‌ను కూడా అభివృద్ధి చేస్తోంది.

# యాదాద్రి పవర్ నిర్మాణ అగ్రిమెంట్లు బయటపెట్టండి



## నామినేషన్‌కు ఎలా ఇచ్చారని నిలదీసిన
## డిప్యూటీ సిఎం, విద్యుత్ మంత్రి విక్రమార్క
## నిధుల విడుదలతోనే జాప్యం జరిగిందన్న బిహెచ్ఇఎల్

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :** యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి టెండర్ల నుండి అగ్రిమెంట్ల వరకూ సమగ్ర వివరాలతో నివేదిక ఇవ్వాలని విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈ పవర్ ప్లాంట్ నిర్మాణంలో జరిగిన జాప్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. సచివాలయంలో శుక్రవారం జరిపిన సమీక్షలో మాట్లాడుతూ అగ్రిమెంట్ ప్రకారం 2020లో రెండు, 2021లో మరో మూడు యూనిట్లు కలిపి 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాల్సి ఉండగా, నిర్మాణం పనులు పెండింగ్‌లో ఉండటానికి కారణమేమిటని ప్రశ్నించారు.
కాంపిటీటివ్ బిడ్డింగ్ పద్ధతిన కాకుండా నామినేషన్ పద్ధతిలో బిహెచ్ఇఎల్‌కు పనులు ఎందుకు అప్పగించాల్సి వచ్చిందన్నారు. ఈ ప్లాంటు నిర్మాణానికి జెన్‌కో అంచనాలు, బిహెచ్ఇఎల్ కోట్ చేసిన రేటు, నెగోషియేషన్స్, అగ్రిమెంట్ విలువ తదితర అంశాలతో నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు.
కాగా బిహెచ్ఇఎల్ అధికారులు వివరణ ఇస్తూ తమకు 20,444 కోట్ల రూపాయల పనులు అప్పగించగా, మిగిలిన వాటిని జెన్‌కో తదితర సంస్థలు చేపట్టాయన్నారు. గత ప్రభుత్వం నిధులను సకాలంలో చెల్లించకపోవడంతో పనులు సజావుగా జరగలేదని చెప్పారు. చెల్లింపులు విడతల వారీగా చేయలేదని, గత మార్చిలోనే 91 శాతం విడుదల చేవారని తెలిపారు. తమకు అప్పగించిన పనుల్లో 15,860 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయగా, 14,400 కోట్ల రూపాయలు చెల్లించగా, ఇంకా 1,167 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పర్యావరణ అనుమతులు వచ్చే ఏప్రిల్ నాటికి తీసుకువచ్చినట్లయితే ఈ ఏడాది సెప్టెంబరు వరకూ రెండు యూనిట్లు, డిసెంబరుకు మరో రెండు యూనిట్లు, 2025 మే నాటికి మిగిలిన ఒక యూనిట్‌ను పూర్తి చేసి విద్యుత్ ఉత్పతిన ప్రారంభిస్తామని వివరించారు.
ఈ సమావేశంలో విద్యుత్ శాఖ కార్యదర్శి రిజ్వి, బిహెచ్ఇఎల్ సిఎండి సదాశివమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# హిందుత్వ పేరిట దేశ విభజనకు బిజెపి కుట్ర

## ● టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** హిందుత్వం పేరుతో బిజెపి పార్టీ భారతదేశాన్ని విభజన చేసే కుట్రకు తెరలేపుతోన్నదని ఓట్ల కోసం బిజెపి పార్టీ మత రాజకీయాలకు పాల్పడుతోన్నదని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి ఆరోపించారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ యాత్రపై బిజెపి నడ్డ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. మోడి పాలనలో దేశ ప్రజలు స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదని ఆరోపించారు. ప్రశ్నించే ప్రతిపక్షాలను సైతం ఈడి,సిబిఐ, పేరుతో అణిచివేయాలని కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ డిఎన్ఏలోనే హిందుత్వం ఉందని గాంధీ ఆర్ఎస్ఎస్ తుపాకి గుళ్ళకు బలవుతూ హేరామ్ అని అన్నారని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ ఏ మతానికి వ్యతిరేకం కాదని హింతు మతం పేరుతో రాజకీయ లబ్ది పొందాలని బిజెపి చూస్తున్నదని ఆయన ఆరోపించారు. రాహుల్ భారత్‌జోడో న్యాయయాత్ర 60 ఏళ్ళుగా స్వతంత్ర ఫలాలు దేశ ప్రజలకు అందించిన విధానం తెలుపుతుందని ఆయన యాత్రపై బిజెపి నాయకత్వం బురదజల్లే ప్రయత్నం విరమించుకోవాలని ఆయన కోరారు.

**రాముడితో బిజెపి రాజకీయాలు : టిపిసిసి అధికార ప్రతినిధి జ్ఞానసుందర్**

రాముడిని లాంటి గొప్ప దేవుణ్ణి రాజకీయాలకు వాడుకోవాలని ఆలోచించడం దుర్మార్గం అని



టిపిసిసి అధికార ప్రతినిధి జ్ఞానసుందర్ అన్నారు. మతరాజకీయాలు చేస్తున్న బిజెపికి ప్రజలు బుద్ది చెప్తారు. దేశంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలు స్పందించవద్దని బిజెపికి రాముడు చెప్పాడా అని ఆయన ప్రశ్నించారు.

**రాముడి డిఎన్ఏ కాంగ్రెస్‌ది.. : టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్**

రాముడి డిఎన్ఏ కాంగ్రెస్‌లో ఉంది రావణుడి డిఎన్ఏ బిజెపిలో ఉందని అందుకే సర్వమతాలను సమానంగా చూస్తున్నామని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. రాముడి పేరు చెప్పుకొనే బిజెపికి రాముడి గుణాలు ఒక్కటి కూడా లేవని ఎద్దేవా చేశారు. మహిళా రెజ్లర్ క్రీడాకారులను లైంగికంగా వేధించిన బిజెపి ప్రజాప్రతినిధులు ఏకపత్నీవ్రతుడైన రాముడి పేరు ఉచ్చరించడానికి అర్హులు కాదని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో రాముడి డిఎన్ఏ ఉండటం వల్ల భారత్ డిఎన్ఏగా ఉందని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌లో హిందూ వ్యతిరేక ఉందని కిషన్‌రెడ్డి మాటలు ఖండించాలి మతం పట్ల పక్షపాతం చూపే కిషన్‌రెడ్డి అసలు మంత్రిగానే అనర్హుడని ఆయన అన్నారు.

# పీక్ డిమాండ్ తట్టుకునేలా విద్యుత్ పంపిణీ వ్యవస్థ

## వినియోగదారుల సర్వీసుకే ప్రాధాన్యత
## ఎస్పీడిసిఎల్ సిఎండి ఫరూఖీ

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :** ప్రస్తుత యాసంగి సీజనుతో పాటు, వేసవిలో ఏర్పడే అధిక డిమాండ్‌ను తట్టుకునేలా విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) సిఎండి ముషారఫ్ ఫరూఖీ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత ఏడాది రాష్ట్రంలో 15497 మెగావాట్లు, ఎస్పీడీసీఎల్ పరిధిలో 9860 మెగావాట్ల మేర పీక్ డిమాండ్ ఉండగా, ఈ సారి కూడా దాదాపు ఇదే విధంగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. వినియోగదారుల శ్రేయస్సుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. వారి నుండి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. విద్యుత్ అతరాయాలు లేకుండా చూడాలని, అనివార్య పరిస్థితుల్లో ఏర్పడితే అందుకు గల కారణాలను విశ్లేషించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని 11 కెవి ఫీడర్లకు సంబంధించి ఎనర్జీ ఆడిట్ చేయాలని, సరఫరా, బిల్లింగ్‌కు వ్యత్యాసం ఉంటే వాటి పరిధిలోని సర్వీసులను తనిఖీ చేయాలని చెప్పారు. అలాగే విద్యుత్ వాడకంలో బిల్లులు వాస్తవంగా ఉండాలని, వాటిపై వచ్చే ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్కువ సమయంలో ఫీడర్లు, సబ్ స్టేషన్ల నిర్వహణ పనులు పూర్తి చేయాలని తెలియచేశారు. సెక్షన్‌లో చేపట్టే నిర్వహణ, మరమ్మతు పనుల సమాచారం, విద్యుత్ నిలిపే సమయం వివరానలు మెసేజ్‌లు, స్థానిక మీడియా ద్వారా ఒక రోజు ముందుగా తెలియచేయాలని స్పష్టం చేశారు.

# ఇక ఊరూరా వాతావరణం

**15 నుండి పంచాయితీల్లో సమాచారం**

**భారత వాతావరణ శాఖ కీలక నిర్ణయం**

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** ఇక నుండి వాతావరణ సమాచారం ప్రతీ గ్రామ పంచాయితీలోనూ అందుబాటులోకి రానుంది. వాతావరణ సమాచారం ప్రజల చెంతకే చేరాలనే ఉద్దేశ్యంతో భారత వాతావరణ విభాగం (ఐఎండి) కీలక నిర్ణయం తీసుకుంది. ఏడాది పాటు జరిగే భారత వాతావరణ విభాగం 150వ వార్షికోత్సవాలు ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో అప్పటి నుంది ఊరూరుకూ వాతావరణ సమాచారాన్ని అందించనుంది. ప్రతీ చోటా వాతావరణం, ఇంటింటికీ వాతావరణ్ణం పేరుతో ఈ కొత్త సేవను అందుబాటులోకి తీసుకురానుంది. వచ్చే వారం నుండి వాతావరణ అంచనాలను గ్రామ పంచాయితీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు భారత వాతారణ విభాగం శుక్రవారం వెల్లడించింది. మొత్తం 12 భారతీయ భాషల్లో ఈ సమాచారం అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపింది. వాతావరణంలో వచ్చే మార్పులు, భూకంపాలు, తుపానులు తదితర వాటి వల్ల జరిగే నష్టాల నుండి ప్రజలను, ప్రధానంగా రైతులను ఆదుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా వాతావరణ విభాగం డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర వెల్లడించారు. వాతా వరణ సూచనలను మండలాల స్థాయి నుండి గ్రామాలకు తీసుకెళ్లడం సాధ్య మైందని తెలిపారు. పంచాయితీ స్థాయి వాతావరణ సేవల ద్వారా దేశంలోని ప్రతీ గ్రామంలో కనీసం ఐదుగురు రైతులతో అనుసంధానం కావాలనే లక్ష్యంతో ఈ సౌకర్యాన్ని తీసుకొస్తున్నామన్నారు. తీవ్రమైన వాతావరణ హెచ్చరి కలతో పాటు, గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు, గాలిలో తేమ శాతం, గాలుల వేగం వంటి వివరాలను పంచాయితీ వాతావరణసేవ ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు.

# ఆత్మస్తుతి, పరనింద నుంచి కెటిఆర్ బయటకు రావాలి

## మిషన్ భగీరథ ఓ పెద్ద స్కాం
## కాళేశ్వరం రీడిజైన్ పెద్ద బోగస్ : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ మిత్రపక్షాలే పక్కలో బల్లెంలా కాచుకొని వేచి సూస్తున్నాయి ఇంకా ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ ఆత్మస్తుతి,పరనిందతో ఇంకా వాస్తవ ప్రపంచంలోకి రావడంలేదు, ఇదేతీరులో వుంటే మీకు ప్రతిపక్ష హోదా కూడా దక్కదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హితవు చెప్పారు. గాంధీభవన్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ రానున్న లోక్‌సభ ఎన్నికలలో గులాబి పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవని ఆయన జోస్యం చెప్పారు.
బిఆర్ఎస్ నేతలకు ఇంకా జ్ఞానోదయం కాలేదు. ఓటమిని అంగీకరించే పరిస్థితిలో కెటిఆర్‌లేడుఅని జీవన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మిషన్ భగీరథ ఒక పెద్ద స్కామ్, కాళేశ్వరం రీడిజైన్ ఒక పెద్ద బోగస్ కమీసనల కోసం చేసినదే అని జీవన్‌రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ ఎస్సీ సబ్‌ప్లాన్,ఎస్సీ డెవలప్‌మెంట్ ఫండ్‌గా మార్చి నిదులు మళ్ళించిందిని విమర్శించారు. నిధుల మళ్ళింపు చర్చకు రాకుండా దళితబంధు అని పథకం పెట్టి మొత్తం తెలంగాణ దళిత సమాజనంను వంచించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులను బిఆర్ఎస్ ప్రభుత్వం నిండా ముంచింది, ఎస్సీ బిసి,ఎస్టీలను బంధుల పథకాలతో ఎన్నికల ముందు వంచించే ప్రయత్నం చేయగా ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులను కాదు ముందు అధినాయకులను మార్చితే ఆ పార్టీకి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కనీసం డిపాజిట్లు దక్కుతాయని రెడ్డి సూచించారు.

# నిమ్స్‌లో వంద రోబోటిక్ సర్జరీలు విజయవంతం

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** నిమ్స్ ఆసుపత్రిలో వందరోబోటిక్ సర్జరీలను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (35), యూరాలజీ (48), సర్జికల్ అంకాలజీ (17), విభాగాల వైద్యులు శుక్రవారం నాటికి 100 సర్జరీలను పూర్తి చేసినట్లు ఆసుపత్రి డైరెక్టర్ నగరి బీరప్ప తెలిపారు. ఆస్పత్రిలో రోబోటిక్ శస్త్ర చికిత్సలు గతేడాది జూలైలో ప్రారంభం అయ్యాయి. అప్పటి నుంచి మూడు విభాగాల వైద్యులు అత్యంత సంక్లిష్టమైన చికిత్సలను పూర్తి చేశారు. అత్యంత క్లిస్టమైన సర్జరీ అయిన రోబోటిక్ సర్జరీలో కేవలం రంధ్రాలను వేసి చేస్తారు. ఈప్రక్రియ మొత్తం పరికరాలతో పాటు ,కెమెరా సర్జరీ చేసే వైద్యుడి నియంత్రణలోనే ఉంటుంది. శరీరంలోని ఏప్రదేశాన్ని అయినా వైద్యుడు స్పష్టంగా చూసేందుకు వీలుంటుంది. ఈఆధునిక యంత్రా లతో అతితక్కువ సమయంలోనే అద్భుతాలు సృష్టిస్తున్నారు.

**వైద్యులను అభినందించిన డైరెక్టర్ బీరప్ప ..**

అతితక్కువ సమయంలోనే శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిన యురాలజజీ వైద్యులు ప్రొఫెసర్ రాహుల్ దేవ్‌రాజ్, ప్రొఫెసర్ రాంరెడ్డి,



డా.విద్యాసాగర్, సర్జికల్ అంకాలజీ విభాగాధిపతి రాజశేఖర్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులు డా.వేణుమాధవ్, అనస్టియా ప్రొఫెసర్ నిర్మల, ఇతర నర్సింగ్ సిబ్బందిని ఆసుపత్రి డైరెకట్టర్ నగరి బీరప్ప అబినందించారు.

# డ్రగ్స్‌ను విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

**హైదరాబాద్ (చాంద్రాయణగుట్ట), జనవరి 12, ప్రభాతవార్త:** అంతర్‌రాష్ట్ర డ్రగ్స్‌ను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను దక్షిణ మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని వారి నుండి 3.12లక్షలు విలువ చేసే ఆంఫెటమైన్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకొని రిమాండుకు తరలించారు. దక్షిణ మండలం డిసిపి సాయిచైతన్య తెలిపిన వివరాల ప్రకారం.. ఫలక్‌నుమా వట్టేపల్లికి చెందిన మహ్మద్ ఆమేర్(33) డ్రగ్స్‌కు అలవాటుపడ్డాడు. ముంబయికి చెందిన రహమాన్ పటేల్ అలియాస్ అర్షద్ (పరారీ) సహాయంతో అమేర్ హైదరాబాద్‌కు డ్రగ్స్‌ను తెప్పించి సరఫరా చేస్తున్నాడు. శుక్రవారం ఆమేర్, జుబేర్ అలీ(27) వట్టేపల్లిలో డ్రగ్స్‌ను విక్రయించడానికి వెళుతుండగా విశ్వసనీయ సమాచారం మేరకు దక్షిణ మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకొని 26 గ్రాముల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకొని రిమాండుకు తరలించారు. డ్రగ్స్‌తోపాటురెండు సెల్‌ఫోన్‌లు, వెయిట్ మిషన్‌లను స్వాధీనం చేసుకున్నారు.

# ఆరేళ్ల బాలికపై సవతితండ్రి అత్యాచారయత్నం!

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జనవరి 12, ప్రభాతవార్త:** ఆరేళ్ల చిన్నారిపై సవతితండ్రి అత్యాచారయత్నం చేశాడు. ఈ దారుణ ఉదంతం నగర శివార్లలోని పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. జల్‌పల్లిలో ఉండే ఓ మహిళ తన భర్తతో కలహాల కారణంగా కూతురుతో విడిగా ఉంటూ ఓ ఆటో డ్రైవర్(26)ను వివాహం చేసుకుంది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఇళ్లల్లో పాచిపనులు చేసుకుంటున్న సదరు మహిళ ఇంట్లో లేని సమయంలో ఆమె కూతురు (6)పై రెండో భర్త అసభ్యకరంగా ప్రవర్తిస్తుండే వాడు. ఈ విషయం మహిళకు తెలియడంతో భర్తపై పహాడీషరీఫ్ పిఎస్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు నిందితునిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదుచేసి విచారణ జరుపుతున్నారు.

# వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

## జయంతి వేడుకల్లో
## జస్టిస్ భీమపాక నాగేష్‌బాబు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :** దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహా మేధావి స్వామి వివేకానంద అని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భీమపాక నాగేష్ కుమార్ అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా హైకోర్టు బార్ అసోసియేషన్ హాలులో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివేకానంద స్వామి చిత్రపటానికి న్యాయమూర్తి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జస్టిస్ భీమపాక నాగేష్ బాబు మాట్లాడుతూ, అమెరికాలో జరిగిన ప్రపంచ మహాసభలో భారత సంస్కృతీ, సంప్రదాయాలు, ఔన్నత్యంపై స్వామి వివేకానంద చేసిన ప్రసంగం ప్రపంచం దృష్టిని ఆకట్టుకున్నదని చెప్పారు. అంత వరకు భారతీయులు అంటే ఉన్న చిన్నచూపును పాశ్చాత్యులు చెరిపేసుకున్నారని తెలిపారు. స్వామివివేకానంద ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని న్యాయమూర్తి పిలుపునిచ్చారు.

# తెలంగాణ నుంచి ప్రియాంక ఎంపిగా బరిలో ఉండాలి

## ప్రియాంక జన్మదినోత్సవాల్లో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ నుంచి ప్రియాంక ఎంపిగా బరిలో నిలవాలని ఆమె ఇందిరాగాంధీ వలె దేశంలో ఉన్నత పదవులు అదిష్ఠించాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ 52వ జన్మదిన వేడుకలు గాంధీభవన్ నుంచి మొదలు కొని తెలంగాణ పల్లెలవరుకు శుక్రవవారం ఘనంగా నిర్వహించారు. గాంధీభవన్‌లో జరిగిన ప్రధాన కార్యక్రమంలో టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి, చామలకిరణ్ కుమార్‌రెడ్డి, ఏఐసిసి మీడియా పరిశీలకులు సుజాతపాల్, నిజముద్దీన్,చరణ్ తదితరులు పాల్గొన్నారు. దేవానార్ బ్లైండ్ స్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులతో కలిసి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ఘనంగా ప్రియాంక పుట్టిన రోజు జరుపుకున్నారు. కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్‌పాలన వస్తేనే సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం అందరికి దక్కుతుందని అన్నారు. ప్రియాంకగాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తే ఆమె కారణంగా17 సీట్లు సునాయాసంగా గెలిచే వాతావర్ణం నెలకొంటుందని బిఆర్ఎస్ బిజెపిలకు ఎవ్వరికి డిపాజిట్లు రావని ఆమె జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్‌ప్రిన్సిపాల్ ఉపాధ్యయులుస్టేట్ జనరల్ సెక్రెటరీ శైలజ, మణిమాల పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ కట్టుబాటు

## పిసిసి మాజీ అధ్యక్షుడు హనుమంతరావు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర దేశప్రజలందరికి సామాజిక,ఆర్థిక న్యాయం జరుగాలనే సంకల్పంతో చేపడుతున్నారని మాజీ పిసిసి అధ్యక్షుడు మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. శుక్రవారం మాజీ పిసిసి అధ్యక్షుడు మాజీ రాజ్యసభ ఎంపి వి.హనుమంతరావు ఇంఫాల్‌కుచేరుకున్నారు. మణిపూర్ పిసిసి అధ్యక్షుడు కైషమ్ మేఘచంద్ర సింగ్ తో ఆయన సమావేశమైనారు. ఈ సందర్భంగా మేఘచంద్ర రాహుల్ గాంధీ భారత్ జోడ్ న్యాయ్ యాత్ర ఆహ్వానపత్రికను హనుమంతరావుకు అందించారు. ఈనెల 14 నుంచి మణిపూర్ ఖోంగ్‌జోమ్ నుంచి ముంబై వరకు భారత్ జోడో న్యాయ యాత్ర జరుగుతుందని అందులో ప్రజలు స్వచ్ఛందగా పాల్గొనాలని ఆయన కోరారు. సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయం కలిఉన్న సమాజంలో ప్రజలు త్వరితగతిన అభివృద్ధి చెందుతారని ఆయన తెలిపారు.

# అమాయకులను మోసగిస్తున్న నకిలీ జ్యోతిష్కుడు అరెస్ట్

## 14.65 లక్షల నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం

**హైదరాబాద్ (చాంద్రాయణగుట్ట), జనవరి 12, ప్రభాతవార్త:** జ్యోతిష్యం పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న నకిలీ జ్యోతిష్యుడిని దక్షిణ మండలం టాస్క్‌ఫోర్స్, సౌత్ ఈస్ట్ జోన్ పోలీసులుు అదుపులోకి తీసుకొని అతని నుండి 14లక్షల రూపాయలతోపాటు, ఇతర వస్తువులను స్వాధీనం చేసు కొని రిమాండుకు తరలించారు. దక్షిణ మండలం పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిపి సాయి చైతన్య, టాస్క్‌ఫోర్స్ డిపిపి నరసింహారావు తదితరులతో కలిసి వివరాలు వెల్లడించారు. వరంగల్ కోయవాడ, కరీమాబాద్ ప్రాంతానికి చెందిన సిరిగిరి మంజునాథ అలియాస్ బ్రహ్మం(38), దుర్గాదేవి జ్యోతిష్యాలయం, సమ్మక్క సారలమ్మ జ్యోతిష్యాలయం పేరుతో టివి ఛానల్‌లలో ప్రకటనలు ఇచ్చి ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నాడు. పాతబస్తీకి చెందిన కందాడి శ్రీకాంత్‌రెడ్డి వరంగల్‌లో ఉండే మంజునాథ్ వద్దకు వెళ్లి తన తల్లికి ఆరోగ్య సమస్యలు ఉన్నాయన్నాడు. శ్రీకాంత్‌రెడ్డి ఇంటికి నవంబరు 4న మంజునాథ్ వచ్చి పూజలు చేస్తే తల్లి ఆరోగ్యం నయమవుతుందని 2 లక్షల నగదును తీసుకున్నాడు. ఆ తర్వాత కూడా విడతల వారీగా 17లక్షలు వసూలు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఛత్రినాక పోలీసులు కేసు నమోదుచేసి శుక్రవారం మహాత్మా గాంధీ బస్‌స్టాండ్ వద్ద మంజునాథ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 14 లక్షల నగదు, మొబైల్ ఫోన్, వివిధ బ్యాంకుల క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, బ్లాక్ మ్యాజిక్ చేయడానికి ఉపయోగించే ఇతర పదార్థాలను స్వాధీనం చేసుకొని రిమాండుకు తరలించారు.

# మంటల్లో కాలిపోయిన మహిళ మృతి కేసులో వీడిన మిస్టరీ

## మొయినాబాద్‌లో ఘటన.. మల్లేపల్లికి చెందిన తైసీల్‌గా గుర్తింపు

**మొయినాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాకారం గ్రామ పరిధిలో డ్రీమ్‌వ్యాలీ రిసార్ట్ సమీపంలో ఈ నెల 8న మంటల్లో మహిళ కాలిపోయిన కేసు మిస్టరీని పోలీసులు ఛేధించారు. నగరంలోని మల్లేపల్లికి చెందిన తైసీల్ (22)గా గుర్తించారు. ఆమె తనతోపాటు తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులు నిర్ధారించారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మొహిదీపట్నం పట్నం వద్ద వెయ్యి రూపాయలకు ఆటో మాట్లాడుకుని డ్రీమ్ వ్యాలీ రిసార్ట్ వద్దకు వచ్చింది. అక్కడ ఆటో వెళ్లిపోయిన పది నిమిషాల్లో తనతోపాటు తెచ్చుకున్న పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంది. అక్కడి వ్యవసాయ పనుల్లో ఉన్న వారికి అటు బైక్‌పై వెళుతున్న వారు చూసి సమాచారం అందించారు. దీంతో వారు గ్రామస్తులకు, వారి యజమానికి సమాచారం అందించడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అప్పటికే 80 శాతం కాలిపోగా పోలీసులు వచ్చి మంటలను ఆర్పివేశారు. సంఘటన ప్రదేశంలో సగం కాలిన ఫోన్, జీన్స్‌కు ఉండే ఒక స్టీల్ పట్టి పోలీసులకు దొరికింది. కాగా ఈ కేసును ఛేదించడానికి మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సంఘటన జరిగిన ప్రదేశం వద్ద ఒక ఆటో అనుమానస్పదంగా తిరుగుతుంటే ఆ నెంబర్ ఆధారంగా ఆటో నడిపిన వ్యక్తిని గుర్తించి విచారించారు. దీంతో జరిగిన విషయం మొత్తం అతను పోలీసులకు వివరించాడు. ఐదు లీటర్ల పెట్రోల్‌ను ఒకరోజు ముందే కొనుగోలు చేసి స్నేహితుని ఇంట్లో పెట్టి, ఘటన జరిగిన రోజున తన వెంట తెచ్చుకుంది. ఆత్మహత్యకు పది నిమిషాలకు ముందు తన స్నేహితులతో మాట్లాడి ఆ తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ చేసింది. గతంలో ఈమె రెండు మూడుసార్లు ఆత్మహత్యకు యత్నించింది. ఇంట్లో గొడవపడి ఒకటి రెండు రోజుల్లో తిరిగి వచ్చేదని ఆమె కుటుంబసభ్యులు పోలీసుల దర్యాప్తులో తెలిపారు. సంఘటన ప్రదేశంలో దొరికిన వస్తువులను బట్టి ఆమెను కుటుంబసభ్యులు గుర్తు పట్టారు. పోలీసులు డిఎన్ఏ టెస్టు చేసిన అనంతరం వారికి మృత దేహాన్ని అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్ పోలీసులతో మూడు బృందాలు ఏర్పాటు చేసిన చేవెళ్ల ఏసిపి ప్రశాంత్ రెడ్డి, మొయినాబాద్ సిఐ పవన్‌కుమార్‌రెడ్డి దర్యాప్తు చేయించారు. చివరికి కేసు మిస్టరీని ఛేదించారు.

**యువతి మృతి కేసు దర్యాప్తులో నిర్లక్ష్యం వహించిన**

# ఎస్ఐ సస్పెన్షన్.. సిఐకి మెమో జారీ

**హైదరాబాద్ (గోషామహల్), జనవరి 12, ప్రభాతవార్త:** ఇంటి నుంచి వెళ్లిన ఓ యువతి తైసీల్(22) మృతి చెందిన కేసు పోలీసు మెడకు చుట్టుకుంది. దర్యాప్తులో నిర్లక్ష్యం వహించారని నగర పోలీసు కమిషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డి హాబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి కేసు విషయమై ఆరా తీశారు. మొయినాబాద్ బాకారం శివారుల్లో ఓ గుర్తుతెలియని యువతి మంటల్లో కాలిపోయిన యువతి ఘటన హత్యకాదు..ఆత్మహత్య అని పోలీసు దర్యాప్తులో తేలింది. ఈ ఘటన జరిగిన తరువాత అక్కడ పరిసరాల్లో ఉన్న సిసి కెమెరాలను పోలీసులు పరిశీలించారు. వెస్ట్,సౌత్ జోన్ డిసిపి కూడాహాబీబ్‌నగర్ పోలీసులపై సీరియస్ అయ్యారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రజలతో మమేకమై పనిచేస్తున్న సిఎం రేవంత్

## సిఎం నెల రోజుల పాలనపై టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలతో కలిసిపోయి పని చేస్తున్నారని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. సిఎం రేవంత్ నెల రోజుల పాలనపై ఆయన మాట్లాడారు. దిల్లీలో కూడా మార్పు రావాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం నాంపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ఆంక్షలు, భయం చూశామనీ, ఇప్పుడు తల మీద భారం తగ్గినట్లు అనిపిస్తోందన్నారు. నాలుగో తేదీ లోగా జీతాలు వస్తున్నాయని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారనీ, కాంగ్రెస్ నెల రోజుల పాలన బాగుందన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలని సీఎం రేవంత్‌ను కోరామనీ, నియంతృత్వ ప్రభుత్వాన్ని ఓడించాలని పోరాటం చేశామనీ, నియంత పోకడలే అధికారం కోల్పోవడానికి కారణమని ఇప్పటికీ బీఆర్ఎస్ నేతలు గుర్తించలేకపో తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను మోదీ తప్పు బట్టారనీ, తెలంగాణపై కేంద్రం చూపిస్తోన్న వివక్షను తెలియజేసేందుకు రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న ట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కోదండరామ్ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ తలపెట్టిన భారత్ న్యాయయాత్రకు సంబంధించి రూపొందించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.

# రేటులో తేడా వస్తే తాటతీస్తా



శుక్రవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో కలియతిరిగి తనిఖీ చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### ఇష్టం వచ్చినట్టు ధరలు తగిస్తే చర్యలు
### నాణ్యమైన మిర్చి తక్కువ ధర కొనుగోలుపై ఆగ్రహం
### మార్కెట్‌ను నిత్యం పర్యవేక్షించాలని ఆదేశాలు
### హుటాహుటిన రాష్ట్ర డైరెక్టర్ రావాలని హుకుం జారీ
### మిర్చి మార్కెట్‌ను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల

**ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 12:** ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ జరుగుతున్న పరిణామలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయంగా మార్కెట్‌లో మంత్రి కొన్ని గంటల పాటు కలియతిరిగి అక్కడ నెలకొని వున్న పరిస్థితులు, రైతులు నష్టపోతున్న తీరుతెన్నులను కళ్లారా చూసిన వారి గోడును వెలిబుచ్చారు.

స్వయంగా మిర్చి కాయలు పరిశీలించిన మంత్రి నాణ్యతవున్న కాయలకు ధరలు తగ్గించి ఇస్తున్న వ్యాపారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్‌లో ప్రతి మిర్చిలాట్‌ను పరిశీలన చేసిన మంత్రి కమీషన్‌దారులను హెచ్చరించారు. గత వారం రోజుల క్రితం మార్కెట్‌లో జరుగుతున్న లోపాలు, రైతులు నష్టపోతున్న వాటిని సరిదిద్దాలని ఆదేశించినప్పటికీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడంపట్ల మండిపడ్డారు. రైతులు మోసపోతున్న తరుణంలో సమన్వయం చేసుకోవాల్సిన అధికార యంత్రాగం ఏం చేస్తుందని ప్రశ్నించారు.

రేటులో తేడావస్తే తాటతీస్తానని ఇష్టం వచ్చినట్లు ధరలు తగ్గిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. హైదారాబాద్‌లో వున్న రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ ఖమ్మం రావాలని అక్కడికక్కడే హుకుం జారీ చేయడంతో ఆగమేఘాలమీద ఆమె మంత్రి తుమ్మలను కలిసి ఇక్కడజరుగుతున్న తీరుతెన్నులను వివరించారు. దీనితో మండిపడ్డ మంత్రి అసలు అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు.

వరంగల్ మార్కెట్‌లో ఖమ్మం మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లలో ధర వ్యత్యాసం ఎందుకు జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజూవారీగా ప్రధాన మార్కెట్ ఎన్నివేల మిర్చి బస్తాలు వస్తున్నాయి వాటిని లాట్‌లవారీగా ఏర్పాటు చేసి జెండా పాట ఎందుకు నిర్వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే ఖమ్మం మార్కెట్‌కు చెడ్డపేరు తీసుకువస్తే సహించే ప్రసక్తి వుండదని రైతుల కంట కన్నీరును తాను ఇంతవరకు ఎన్నడూ చూడలేదని స్వయంగా మార్కెట్ మొత్తం పరిశీలించిన అనంతరం ఇంత దుర్భర పరిస్థితి నెలకొనడం పట్ల అధికారుల్ని తీవ్రంగా మందలించారు. మార్కెట్‌లో మూడువేల పైచిలుకు 34వేల లాట్లు ఏర్పాటుచేసి 24వేల లాట్లు మాత్రమే కొనుగోలు చేయడం ఏంటని మంత్రి ప్రశ్నించారు వ్యాపారులు తూకాలలో మోసంచేస్తు కొర్రీలు పెడుతూ రైతుల్ని దోచుకోవడం ఎంతవరకు సబబు అని అసహనం వ్యక్తం చేశారు. ఉదయం నుంచీ సాయంత్రం వరకు మార్కెట్‌లో చవిచూసిన సంఘటనలపై రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మీబాయి వరంగల్ సహాయ సంచాలకులు సాయంత్రం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించి జరిగిన పరిణామలపై సమీక్షించారు. తిరిగి రాత్రి 9గంటలవరకు సంచాలకురాలు ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ చాంబర్ కార్యలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలుసూచనలు చేశారు.

మంత్రి తుమ్మల మార్కెట్‌లో కాలుమోపిన దగ్గరనుంచి తిరిగి వెళ్లేవరకు అధికారులును ప్రశ్నించిన ప్రతి అంశానికి సరైన రీతిలో సమాధానం రాకపోవడంతో ఏం చేయాలో తోచక నీళ్లు నమిలారు ఖమ్మం మార్కెట్ ఏర్పడిన తరువాత ఇన్ని గంటలపాటు మంత్రి రైతులతో మమేకమై గడిపిన తీరు పలు అంశాలు ప్రస్తావనకు రావడంతో ఎవరి మీద వేటు పడుతుందో అన్న ఆందోళనలో అధికారుల ముఖాల్లో వ్యక్తమైంది.

## సామాజిక, రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు రాహుల్ యాత్ర

### భారత్ జోడోన్యాయ యాత్ర స్టిక్కర్‌ను తన వాహనానికి అతికించిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** సామాజిక రాజకీయార్థిక స్వాతంత్ర సాధనకు రాహుల్ గాంధీ తూర్పు భారత దేశం నుంచి పశ్చిమ భారతదేశం వరకు సూర్యుడిలా అణగారిన వర్గాల్లో వెలుగురేఖలు ప్రసరింపచేసేందుకు యాత్రను మొదలు పెట్టారని ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.



శనివారం సచివాలయంలో ఆయన తన వాహనంకు భారత్ జోడో న్యాయయాత్రకు సంబందించిన స్టిక్కర్‌ను మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి తన వాహనంకు స్వయంగా అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలకు న్యాయమైన హక్కులు సాధించేవరకు రాహుల్ పోరాటం చేస్తూనే ఉంటారని ఆయన అన్నారు.

భారత్‌జోడో న్యాయ యాత్ర మణిపూర్‌లో ఆదివారం ప్రారంభం అవుతోందని ముంబాయిలో ముగుస్తుందని తెలిపారు. రాహుల్ యాత్రకు సంఘీభావంగా కాంగ్రెస్ కార్యకర్తలు స్థానికంగా కార్యక్రమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి వాహనదారుడు జోడోయాత్ర స్టిక్కర్ వేసుకొని సామాజిక న్యాయం కాంగ్రెస్ వల్లే సాధ్యమని చాటిచెప్పాలని కోరారు.

## ఫైనాన్స్‌కమిషన్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన స్మితాసబర్వాల్

### ఆసక్తికరంగా మారిన ట్విట్టర్‌లో చేసిన పోస్ట్



**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శిగా స్మితాసబర్వాల్ బాధ్యతలు చేపట్టారు. ఈ సంద్భంగా తన చాంబర్‌లో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మేరకు కొత్త బాధ్యతలు స్వీకరించిన ఆమె శుక్రవారం ట్విట్టర్‌లో (ఎక్స్) ఓ ఆసక్తికరమైన ట్విట్ చేశారు. ఈ ట్విట్‌పై ఇప్పుడు జోరుగా చర్చ జరుగుతోంది. కొత్త బాధ్యతలు స్వీకరించిన స్మితాసబర్వాల్ తెలంగాణ రాష్ట్రంలోని పంచాయితీరాజ్ శాఖలో పనిచేస్తున్న సర్పంచల్‌కు ఒక కీలక సూచన చేశారు. సర్పంచ్‌లు వారి సమస్యలు, సూచనల కోసం తనను కలవాలనుకునే వారు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యాలయానికి రాగలరని ట్విట్ చేశారు. అపాయింట్ మెంట్ కోసం ఎర్రమంజిల్‌లోని తన కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొంటూ ల్యాండ్ నెంబరును ఇచ్చారు. ఇప్పుడు ఇదే హాట్ టాపిక్‌గా మారింది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కీలకంగా వ్యవహరించిన స్మితాసబర్వాల్ చాలా కాలం పాటు ముఖ్యమంత్రి కార్యదర్శిగా, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. ఇదే నేపథ్యంలో కాళేశ్వరం, మిషన్ భగీరథ పనులు కూడా పర్యవేక్షించారు. ఇదే సమయంలో ఆమె పర్యవేక్షించే శాఖకు సంబంధించి సమస్యలు కోసం చెప్పుకునేందుకు కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇచ్చేవారు కాదని, అలాంటిది ఇప్పుడు అపాయింట్‌మెంట్ కోసం ఫోన్ నెంబరుతో పాటు, కార్యాలయం అడ్రస్, ఆఫీజు లొకేషన్ సైతం ట్విట్టర్‌లో షేర్ చేయడం చర్చనీయాంశమైంది.

## పురుడుపోసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 12, ప్రభాతవార్త:** డాక్టర్ అవతారమెత్తి పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళకు ఆపరేషన్ చేశాడు అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ. శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం జీలుగుపల్లికి చెందిన ప్రసన్న అనే మహిళ పురిటి నొప్పులతో బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు అచ్చంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే వైద్యులు గర్భిణిని నాగర్‌కర్నూల్ జిల్లా దవాఖానకు తరలించాలని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు ఏం చేయాలో తోచక విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన వంశీకృష్ణ నేనున్నానంటూ కుటుంబ సభ్యులకు ధైర్యం, భరోసా కల్పించారు. వెంటనే ఆసుపత్రికి చేరుకుని తనవృత్తి ధర్మం ప్రకారం ఆపరేషన్ చేసి ప్రసవం చేశారు. మహిళ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిక్కుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.



పసవం అనంతరం పసిబిడ్డతో అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

# ఒటిపి అడిగితే ఇవ్వద్దు, పోలీసులకు ఫిర్యాదు చేయండి

### అభయ హస్తం దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనకు కార్యాచరణ
### కాంగ్రెస్ ప్రకటించిన ఐదు గ్యారంటీలను కచ్చితంగా అమలుచేసి తీరుతాం
### భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాపాలన సబ్ కమిటీ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 12:** ప్రజాపాలనలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? డాటా ఎంట్రీ ఎంత వరకు పూర్తయింది? ఐదు గ్యారంటీలకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తుల్లో గ్యారెంటీ వారీగా వచ్చిన అభ్యర్థనలు ఎన్ని? వివరాలపై ప్రభుత్వం ఆరా తీసింది. శుక్రవారం నాడు రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన సబ్ కమిటీ సమావేశానికి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరయ్యారు. ఐదు గ్యారంటీల అమలు కోసం సుమారు రెండున్నర గంటల పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారులతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చర్చించారు. ఐదు గ్యారంటీల అమలు, విధివిధానాలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో సీనియర్ అధికారులు ఐదు గ్యారంటీలు అమలు కోసం యాక్షన్ ప్లాన్ చేయడానికి వారి అభిప్రాయాలను వెల్లడించారు. ఐదు గ్యారంటీలు లబ్ధి పొందడానికి అసలైన దరఖాస్తు దారుల ఎంపిక విధానం గురించి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రివర్యులు శ్రీధర్‌బాబు అధికారులకు దశ దిశానిర్దేశం చేశారు. అభయహస్తం దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలనకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. డేటాలో డూప్లికేషన్ లేకుండా సిజిజి, ఐటీ డిపార్మెంట్‌తో పాటు మిగతా అన్ని శాఖలు సమిష్టిగా డేటాను షేర్ చేసుకొని శుద్ధమైన డేటాను సిద్దం చేయాలని మంత్రులు అదేశాలు ఇచ్చారు.

దరఖాస్తులో బ్యాంకు వివరాలే అడుగనందున ఓటిపి అనే అంశమే తలెత్తదని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ప్రజాపాలన దరఖాస్తు డేటా సేకరణలో కానీ, ఎంట్రీలో కానీ ఎవరు కూడా దరఖాస్తు దారుని ఓటిపి అడగలేదు. ఓటిపి అనే అంశం దరఖాస్తులోనే లేదన్నారు. ఎవరైనా సైబర్ నేరస్తులు ఫోన్ చేసి దరఖాస్తుదారులను ఓటిపి అడిగితే ఇవ్వవద్దు వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరస్తులు అడిగే ఓటీపికి ప్రజాపాలనలో సేకరించిన దరఖాస్తులకు సంబంధం లేదన్నారు. ఐదు గ్యారంటీల అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనకు ప్రజల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన స్పందనను జీర్ణించుకోలేక కొంత మంది దురుద్దేశపూర్వకంగా రాజకీయం చేయడం తగదన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. దరఖాస్తులో కొన్ని వివరాలు లేకపోతే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లినప్పుడు వాటిని సేకరించాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఐదు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు.

### రాజ్యసభ ఎంపిలయిన కేంద్రమంత్రులు

## ఈసారి లోక్‌సభ ఎన్నికల్లోనే పోటీ!

### బిజెపి హైకమాండ్ నిర్ణయం

**న్యూఢిల్లీ, జనవరి 12:** భారతీయ జనతాపార్టీ ఈసారి ఎన్నికల్లో కొత్తకొత్త వ్యూహాలను అమలుచేస్తోంది. ఇప్పటివరకూ రాజ్యసభ సభ్యులుగా ఉండి మంత్రులుగా పనిచేస్తున్న అందరినీ ఈసారి వచ్చే లోక్‌సభలో వివిధ నియోజకవర్గాలనుంచి పోటీకి దించాలని నిర్ణయించింది. ప్రత్యేకించి మూడోసారి రాజ్యసభలో ఉన్నవారిని ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయించాలని చెపుతోంది. అయితే ఏ నియోజకవర్గం అనేది వారే ఎంపికచేసుకునేవిధంగా బిజెపి హైకమాండ్ నిర్ణయించింది. సంస్థాగతంగా నిర్వహించిన ఒక కీలక సమావేశంలో ఈమేర నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఒకరిద్దరికి మినహా మిగిలిన అందరు రాజ్యసభ్యులు ఈసారి లోక్‌సభకు పోటీచేయాల్సిందేనని హైకమాండ్ నిర్ణయించింది. ఇందుకు ఉదాహరణలుగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలనే ప్రస్తావిస్తోంది. బిజెపి మొత్తంగా 18 మంది ఎంపిలను పోటీచేయించింది. వీరిలో నలుగురు కేంద్రమంత్రులు కూడా ఉన్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్‌లలో చేసిన ఈప్రయోగం విజయవంతం కావడంతో ఇపుడు ఇతర కేంద్ర మంత్రులు అందరినీ కూడా లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయించాలనినిర్ణయించింది. అలాగేపార్టీ పెద్దల్లోకూడా ఒకరిద్దరురాజ్యసభనుంచి ఉన్నందున వారితోకూడా పోటీచేయించాలని చూస్తోంది. రాజ్యసభలోప్రాతినిధ్యం వహిస్తూ కేంద్రమంత్రులుగా ఉన్నవారిలో రాజీవ్‌చంద్రశేఖర్, వాణిజ్యమంత్రి పియూష్‌గోయాల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి జైశంకర్, విద్యాశాఖమంత్రి ధర్మేంద్రప్రధాన్, పరానయవరణ మంత్రి భూపేంద్రయాదవ్, గృహనిర్మాణ పట్టణాభివృద్ధిశాఖమంత్రి హార్‌దీప్‌సింగ్‌పూరి, ఆరోగ్యమంత్రి మన్సుక్ మాండవీయ, మత్స్యశాఖ పశుసవర్థక, డైయిరీ మంత్రి పర్సోత్తం రూపాలా, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఎంఎస్‌ఎంఇ మంత్రి నారాయణ్‌రాణేలు ఉన్నారు. చంద్రశేఖర్, సీతారామ్‌లు కర్ణాటకనుంచి ప్రాతినిధ్యం వహిస్తుంటే గోయల్ మహారాష్ట్ర, రూపాలా గుజరాత్‌లనుంచి ఉన్నారు. వీరిలో తొమ్మిది మంది బిజెపి నాయకులు కూడా ఉన్నారు. వీరిలో మాజీ కేంద్రమంత్రి ప్రకాష్‌జవ్‌దేకర్ కూడా ఉన్నారు. బిజెపి అధ్యక్షులు జెపి నడ్డా కూడా రాజ్యసభనుంచే ఉన్నందున వీరందరినీ ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయించాలని చూస్తోంది.



## లేఖరాసి కుమారుడి మృతదేహం పక్కన పెట్టిన సిఇఒ!

బెంగళూరు, జనవరి 12: నాలుగేళ్ల కుమారుడిని హత్య చేసిన కేసులో అరెస్టైన మైండ్‌ఫుల్ ఏఐ సంస్థ సిఇఒ సుచనాసేర్ మానసిక పరిస్థితిపై అనుమానాలు తలెత్తున్నాయి. ఆమె లేఖ రాసి కుమారుడి మృతదేహం పక్కన పెట్టినట్లు పోలీసులు గుర్తించారు. న్యాయస్థానంలో విడాకులు, బాలుడి కస్టడీపై విచారణతో ఆమె తీవ్ర ఒత్తిడికి గురైనట్లు తెలుస్తోంది. సుచనా తన కుమారుడి కస్టడీ అంశాన్ని టిష్యూ పేపర్‌పై ఐలైనర్ వాడి లేఖ రాసింది.' ఏం జరిగినా సరే కుమారుడు నా వద్దే ఉండాలి. కోర్టు విడాకులు మంజూరు చేసినా సరే, కస్టడీ హక్కు నాకే దక్కాలి' అని అందులో పేర్కొంది. హత్య అనంతరం బాలుడి మృతదేహాన్ని ఉంచిన బ్యాగ్‌లో ఆ లేఖ పెట్టింది. మరోవైపు కేసు విచారణకు సుచనా ఏమాత్రం సహకరించడం లేదని పోలీసు వర్గాలు తెలిపాయి. హత్య విషయంలో ఆమెకు ఏ మాత్రం పశ్చాత్తాపం లేదని వెల్లడించాయి. ప్రస్తుతం ఆమెకు మానసిక, శారీకర వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. బ్యాగ్‌లో దొరికిన లేఖను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. భర్తతో ఉన్న విభేదాల తీవ్రత, కోర్టు ఆదేశాలపై ఆమెలో ఉన్న అసంతృప్తిని ఈ లేఖ తెలియజేస్తోందని దర్యాప్తు అధికారులు వెల్లడించారు.

## పిల్లల్ని చంపి తల్లి ఆత్మహత్య

### బట్టలు కొనివ్వలేదని ఘాతుకం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 12, ప్రభాతవార్త :** కొత్త బట్టల కోసం పిల్లల్ని చంపి తాను ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే..లింగాల మండలం రాంపూర్ పెంటకు చెందిన చిన్న బయ్యన్నకు ఇద్దరు భార్యలు. వీరికి ఎనిమిది సంతానం ఉన్నారు. చిన్న బయ్యన్న కృష్ణానది సమీపంలో ఉన్న పెద్దవాగు బేస్ వద్ద వాచర్‌గా పని చేస్తున్నాడు. బయ్యన్నకు నాలుగైదు నెలలుగా ఎలాంటి జీతం రాలేదు. అయితే భార్య నాగమ్మ సంక్రాంతి పండగకు పిల్లలకు కొత్త బట్టలు కావాలని భర్తతో గొడవ పడింది. వారి ఇద్దరి మధ్య కొంతసేపు గొడవ జరిగింది. కొంత సమయం తరువాత బయ్యన్నకు పైప్‌లైన్ కూలీ డబ్బులు రావడంతో బట్టలు కొనేందుకు బయ్యన్న తన ఇంటి నుంచి అమ్రాబాద్ మండలం మన్ననూర్ వెళ్లాడు. ఇంతలోనే తన నలుగురి సంతానంలో ఆడపిల్లలు యాదమ్మ (1), జయమ్మ (3) గొంతు నులిమి చంపేసింది. తాను ఏమి చేయలేక తల్లి నాగమ్మ కూడా ఆత్మహత్య చేసుకున్నది.

# కారు సర్వీసింగ్‌కు పోయింది తప్ప షెడ్డులోకి కాదు

### బిఆర్‌ఎస్ ఓటమిపై కెటిఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 12:** ఎన్నికల్లో తమను ఓడించి తెలంగాణ ప్రజలు తప్పు చేసినట్లు కొంతమంది నేతలు వ్యాఖ్యానించడం సరైంది కాదని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పార్టీ శ్రేణులకు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ కాలం మొదలు, గడిచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు బ్రహ్మరథం పట్టింది కూడా మన తెలంగాణ ప్రజలే అన్న విషయాన్ని మరవకూడదని హితవు పలికారు. తెలంగాణ భవన్‌లో జరిగిన భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో కెటిఆర్ మాట్లాడారు. పార్టీని ఈ ఎన్నికల్లో ప్రజలు నిర్ద్వందంగా తిరస్కరించలేదని, కొంత మంది కాంగ్రెస్‌కు ఓటు వేసిన పెద్ద మనుషులు కూడా కెసిఆర్ ముఖ్యమంత్రి ఎందుకు కాలేదని అడుగుతున్న విషయం ఆలోచింపజేసిందని ఆయన వ్యాఖ్యానించారు.

కచ్చితంగా గెలుస్తామనుకున్న జిల్లాల్లో విభిన్న ఫలితాలు రావడం నిరాశపరిచిందని, 14 చోట్ల కేవలం వందలు, వేలల్లో ఓటమి పాలైన స్థానాల్లో పార్టీ గెలిచి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని కెటిఆర్ అన్నారు. ఓటమిని సమీక్షించుకుని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంలో పాల్గొందామన్నారు. పార్టీ ఓటమికి 9 కారణాలు ప్రధానంగా సన్నాహక సమావేశాల్లో వస్తున్నాయని వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు పార్టీని పట్టించుకోలేదని, ఇందుకు తనదే పూర్తి బాధ్యత అని కెటిఆర్ అంగీకరించారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే కేంద్రంగా పార్టీని నడపడం సరికాదని, పదేళ్లలో పార్టీ కార్యకర్తల ఆర్థిక పరిస్థితిని పట్టించుకోలేదని పలువురు తెలిపినట్లు ఆయన చెప్పారు. దళితబంధు కొందరికే రావడంతో మిగతా వారు వ్యతిరేకమయ్యారని, ఇతర కులాల్లో కూడా వ్యతిరేకత వచ్చిందని చెప్పినట్లు పేర్కొన్నారు. రైతుబంధు తీసుకున్న సామాన్య రైతు కూడా ఎక్కువ ఎకరాలున్న భూస్వామికి వస్తే ఒప్పుకోలేదని, వీటితో పాటు ఇంకా కొన్ని కారణాలున్నాయని అన్నారు.

పథకాల ద్వారా భవిష్యత్‌లో తలెత్తబోయే ప్రజల్లో వ్యతిరేక ప్రభావాన్ని సరిగ్గా అంచనా వేయలేకపోవడం వల్ల ఇటువంటి ఫలితాలు వచ్చినట్లుగా తమ విశ్లేషణలో తేలిందని కెటిఆర్ వివరించారు. రోజువారీ అభిప్రాయాలను పార్టీ అధ్యక్షులు కెసిఆర్‌కు నివేదిస్తున్నట్లు చెప్పారు. కెసిఆర్ తయారు చేసిన జగదీశ్‌రెడ్డి, తదితర తమలాంటి కార్యకర్తలే అసెంబ్లీలో దీటుగా తిప్పికొడితే, త్వరలో స్వయంగా కెసిఆర్ అసెంబ్లీకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేరని కెటిఆర్ వ్యాఖ్యానించారు. రైతుబంధు లేక, కరెంట్‌కోతలతో ఇప్పటికే గ్రామాల్లో ప్రజలు అసహనంతో ఉన్నారని, సరైన సంఖ్యలో బస్సులు లేక మహిళలు, ప్రయాణికులు లేక ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే ఇరువర్గాల సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదేళ్ల పాటు విరామం ఎరుగక పనిచేసినమ కారు మరింత స్పీడుగా పనిచేసేందుకు సర్వీసింగ్‌కు పోయిందే తప్ప షెడ్డులోకి పోలేదని కెటిఆర్ చమత్కరించారు.

## కాంగ్రెస్ రెండు ఎమ్మెల్సీ స్థానాలను బిసిలకు కేటాయించాలి : జాజుల

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** శాసనసభ్యుల ద్వారా ఎన్నుకోబోయే శాసన మండలి ఎమ్మెల్సీ కోటాలో బిసిలకు రెండు స్థానాలను కేటాయించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఓప్రకటనలో డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ప్రతిపార్లమెంట్ నియోజకవర్గానికి రెండుచొప్పున 34 అసెంబ్లీ స్థానాలను బిసిలకు కేటాయిస్తామని పార్టీ సమావేశంలో తీర్మానం చేసి హామీ ఇచ్చినా టికెట్లు చెప్పినన్ని కేటాయించలేదన్నారు. కేవలం 22 సీట్లనే కేటాయించి విషయాన్ని ఈసందర్భంగా గుర్తుచేశారు. కావున గతంతో కాంగ్రెస్ పార్టీ హామీ బిసిలకు హామీఇచ్చినన్ని సీట్లు టికెట్లు ఇవ్వనందున ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిలకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించి న్యాయం చేయాలన్నారు. కావున ఏళ్లుగా కాంగ్రెస్‌పార్టీకి జెండా మోస్తున్నటువంటి నాయకులను గుర్తించి వారికి అవకాశం కల్పించి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని కోరారు.

## ఉదయం పూట చలి, మధ్యాహ్నం ఎండ

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణలో మారిన వాతావరణంతో వివిధ ప్రాంతాల్లో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. చలికాలంలో ఉదయం పూట చలి, పొగమంచుతో ఇబ్బందులు పెడుతుంటే, మధ్యాహ్నం పూట ఎండలు దంచికొడుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. పలు జిల్లాల్లో 30 నుండి 35 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో శీతాకాలంలోనూ చెమటలు పడుతున్నాయి. ఒక్క హైదరాబాద్‌లోని గరిష్ట ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలను అధిగమించడం విశేషం. నగరంలోని పలు ప్రాంతాల్లో 32 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జిల్లాల విషయానికి వస్తే ఇటీవల కాలం వరకూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితమైన ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలో అత్యధికంగా 33.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డు కావం విశేషం. భద్రాచలంలో కనిష్టంగా 21.5 డిగ్రీలు, గరిష్టంగా 32.2 డిగ్రీలు, హకీంపేట్‌లో 17.6 డిగ్రీల నుండి 29.9 డిగ్రీలు, దుండిగల్‌లో 18.4 డిగ్రీల నుండి 31 డిగ్రీలు, హన్మకొండలో 18 డిగ్రీల నుండి 31.5 డిగ్రీలు, ఖమ్మంలో 21 డిగ్రీల నుండి 33.4 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 19.7 డిగ్రీల నుండి 32.5 డిగ్రీలు, మెదక్‌లో 16 డిగ్రీల నుండి 32.2 డిగ్రీలు, నల్లగొండలో 18 డిగ్రీల నుండి 29.5 డిగ్రీలు, నిజామాబాద్‌లో 19.3 డిగ్రీల నుండి 32.9 డిగ్రీలు, రామగుండంలో కనిష్టంగా 17.6 డిగ్రీల నుండి గరిష్టంగా 32 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో కనిష్ట ఉష్ణోగ్రతలు 16 నుండి 19 డిగ్రీలు, గరిష్టంగా 30 నుండి 33 డిగ్రీల వరకూ రికార్డవుతాయని స్పష్టం చేసింది. ఇదే సమయంలో గ్రేటర్‌లో కనిష్టంగా 17నుండి 19 డిగ్రీలు, గరిష్టంగా 29 నుండి 31 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వెల్లడించింది.

# గూస్‌బంప్స్ వస్తున్నాయి:

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మసినిమాటిక్ యూనివర్స్ నుంచివచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్‌హీరో మూవీ హను-మాన్. తేజ సజ్జ హీరోగా నటించారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్స్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. సంక్రాంతి కానుకగా శుక్రవారం విడుదలైన ఈచిత్రం ఘన విజయంసాధించింది.. ఈనేపథ్యంలో హీరోయిన్ అమృత అయ్యర్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. దర్శకుడు ప్రశాంత్ వర్మ గారు చెప్పినట్టే ఈసినిమా ప్రేక్షకులకు నచ్చాలనేదే లక్ష్యంగా పెట్టుకున్నాం.. మేం అనుకున్నట్టుగానే ప్రేక్షకులు గొప్పగా ఆస్వాదిస్తున్నారు.. ఆడియెన్స్‌తో కలిసి చూస్తున్నపుడు వాళ్ల రెస్పాన్స్ చూస్తుంటే గూస్ బంప్స్ వచ్చాయి.. ప్రశాంత్ వర్మగారు క్రియేటివ్ డైరెక్టర్. ఆయన అద్భుతంగా తీశారనే నమ్మకంఉంది. ఇపుడు ప్రేక్షకులంతా చాలా గొప్పగా అభినందిస్తున్నారు. చాలా ప్రాధాన్యతునన పాత్రను చక్కగా చేశానని చెబుతుంటే చాలా ఆనందంగా ఉంది. తేజ్‌తోవర్క్‌చేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. తనుచాలా మంచినటుడు. తను నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.. అలాగే వరలక్ష్మీ శరత్‌కుమార్‌గారితో కలిసి పనిచేయటం కూడ మంచి అనుభూతి.. ఆమె నుంచి కూడా కొన్ని మెలకువలు నేర్చుకున్నాను. హను-మాన్ వెరీ మెమరబుల్ జర్నీ.. ఈజర్నీలో సహనంగా ఉండటం నేర్చుకున్నాను. ఒక ఆర్టిస్టుకి సహనం చాలా ముఖ్యం. నటనకు ఆస్కారం ఉండే పాత్రలు చేయలని ఉంది.. నాకు డ్యాన్స్ అంటే చాలా ఇష్టం..అలాంటి పాత్రలు వచ్చినా చేయటానికి రెడీ... నా కెరీర్ పట్ల చాలా ఆనందంగా ఉంది. నాలైఫ్‌లో సూపర్ హీరోలు అమ్మ,నాన్న... కొత్తగా నరేష్‌గారి సినిమా స్టార్ట్ అయ్యింది, చాలా ప్రాధాన్యత ఉంటుంది.



# 'దేశముదురుకు' 17 ఏళ్లు

టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన అల్లు అర్జున్...స్టైలిష్‌స్టార్ స్థాయి నుంచి ఐకాన్‌స్టార్ వరకు ఆయన విజయయాత్ర తెలిసిందే.. అంతేకాదు, జాతీయస్థాయి అవార్డు అందుకున్న తొలి తెలుగు హీరోగా గుర్తింపు పొందారు.. ఆయన నటించిన చిత్రాల్లో అందరికీ నచ్చిన హిట్ మూవీ దేశముందురు ఒకటి... ఈచిత్రం విడుదలై తాజాగా 17 ఏళ్లపూర్తి చేసుకుంది.. ఈ సందర్భంగా హీరో అల్లు అర్జున్ సోషల్‌మీడియాలో ఆసక్తికర పోస్టనుషేర్‌చేశారు.. 'దేశ ముదురుకు 17 ఏళ్లు ..చాలా బ్యూటిఫుల్‌మూమెంట్ ఇది. డైరెక్టర్ పూరి జగన్నాథ్‌గారికి, నిర్మాత డివివి దానయ్యగారికి మరియు చిత్రంలో నటించిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు థాంక్స్ అంటూ పేర్కొన్నారు. తనకి ఈసినిమాతో బ్లెస్ చేసినఫ్యాన్స్‌కు, ఆడియెన్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బన్నీచేసిన ఈ పోస్ట్ ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.










# సంక్రాంతి పండక్కి పర్ఫెక్ట్ మూవీ

కింగ్‌నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ...' ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బెన్ని దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈచిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది.. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించిన ఈచిత్రాన్నిశ్రీనివాస సిల్వర్ స్క్రీన్‌పైశ్రీనివాస్ చిట్టూరి హైబడ్జెట్‌తో నిర్మించారు.. ఈనేపథ్యలోహీరో కింగ్ నాగార్జున అక్కినేనితో జరిపిన ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం...

**'నా సామిరంగ' మీ కెరీర్‌లో వేగంగా పూర్తి చేసుకున్న సినిమా అనుకోవచ్చా?**

షూటింగ్ డేట్ నుంచి మొదలు పెడితే.. రిలీజ్ డేట్‌కి చిత్రీకరణ వేగంగా జరుపుకున్న సినిమా అనొచ్చు.. వర్కింగ్ డేస్‌లోమాత్రం కాదు. చాలా సినిమాలు 35 రోజుల్లో చేశాం... నా సామి రంగ... 72 రోజులు చిత్రీకరణ చేశాం..నేను 60 రోజులు పనిచేశాను... ప్రీప్రొడక్షన్ వర్క్ పక్కాగా చేసుకుంటే.. ఇంత ఫాస్ట్ వర్క్ చేయటం సాధ్యపడుతుంది... ఈచిత్రానికి చాలా మంచి ప్రీప్రొడక్షన్ వర్క్‌చేశాం... కీరవాణిగారులాంటి సంగీత దర్శకుడు ఉండటంమా అదృష్టం... మూడు పాటలు షూటింగ్‌కి ముందే ఇచ్చేశారు.. అలాగే ఫైట్ సీక్వెన్స్ కు కూడా నేపథ్య సంగీతం అందించారు.. నేపథ్య సంగీతం పెట్టుకుని ఫైట్ షూట్ చేశాం.. ఇంత ఫాస్ట్‌గా ఇంత పెద్ద స్కేల్‌తో చేశామంటే దానికి కీరవాణిగారు ఒక కారణం... ప్రతి పాట అద్భుతంగా ఉంటుంది.. మాసినిమాకు కీరవాణి గారే స్టార్.

**కథలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన అంశాలేంటి?**


అన్ని ఎలిమెంట్స్ నచ్చాయి.. మంచి స్నేహం, ప్రేమ, త్యాగం, విశ్వాసం, ఇలా హ్యూమన్ ఎమోషన్స్ కూడిన చాలా అద్భుతమైన కథ ఇది.

**తెలుగు తెరపై తొలిసారి సంక్రాంతి ప్రభల తీర్థం నేపథ్యాన్ని తీసుకున్నారు కదా?**

భోగి, సంక్రాంతి, కనుమ ఈ మూడు రోజుల్లో జరిగేకథ ఇది.. మనకి సంక్రాంతి పెద్ద పండగ. ఇది 80 నేపథ్యంలో జరిగే కథ.. ఇది పండక్కి అందరూ చూడాల్సిన సినిమా.

**ఇది మలయాళీ మూలకథ,, వారి కథలు పాత్రలుస్లోగా మొదలవుతాయి.. తెలుగులో వచ్చేసరికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**

కథ సోల్ మిస్ కాకుండా చేశాం.. ఈ విషయంలో దర్శకుడు బిన్నీకి క్రెడిట్ ఇస్తాను. చాలా చక్కగా డిజైన్ చేశాడు.. ప్రసన్న తెలుగు నేటివిటీకి తగట్టుగా చాలా చక్కగామార్చాడు.



నాన్నగారి పాట నుంచి వచ్చిన టైటిల్ ఇది.. మన కథకు బాగా నప్పుతుం దన్పించింది.. సినిమాలో చాలా చోట్ల ఈటైటిల్ విన్పిస్తూనే ఉంటుంది.

**ఆషికా రంగనాథ్ గురించి?**

ఇందులో చాలా టిపికల్ లవ్‌స్టోరీఉంది... నేను కిష్టయ్య పాత్రలో కన్పిస్తాను. మా ఇద్దరి మధ్య 12 ఏళ్ల నుంచి ఒక ప్రేమకథ నడుస్తుంది.. ముప్పై ఏళ్లు వచ్చిన తర్వాత మళ్లీ పరిచయమై మాట్లా డకుండానే వాళ్ల ప్రేమకథ నడుస్తుంది.. చాలా డిఫరెంట్ లవ్‌స్టోరీ ఇది.. ఆషికా చాలా చక్కగా నటించింది.

**దర్శకుడు విజయ్ బిన్నీ గురించి?**

విజయ్‌కి చాలా మంచి విజువల్ సెన్స్ ఉంది.. తను కొరియోగ్రఫీ చేసిన పాటలు చూశాను.. డ్యాన్స్‌లా కాకుండా పాటలోనే మంచి కథను చెప్పే నేర్పు తనలో ఉంది. అది నాకు చాలా నచ్చింది.. ఇది కథ తనకి ఇచ్చి ఎలా చేస్తానని చెప్పమన్నపుడు, తను అనుకున్న పద్ధతిలో చెప్పా డు.. అది మా అందరికీ నచ్చింది.. బిన్నీ చాలా క్లారిటీ ఉన్న దర్శకుడు..

**అల్లరి నరేష్ , రాజ్‌తరుణ్ పాత్రల గురించి?**

విజయ్ బిన్నీ ప్రాజెక్టులోకి రాకుముందే నరేష్ పాత్రని అనుకున్నాం.. సోదరభావం ఉన్న ఆ పాత్రకు నరేష్ కరెక్ట్‌గా షూట్ అవుతారని అన్పించింది.. అలాగే రాజ్‌తరుణ్‌ది కథలో కీలకమైన పాత్రే.

**అనుకున్న సమయానికి రెడీ చేయటం సవాల్‌గా అన్పించిందా?**

నాకంటే ఎక్కువగా డైరెక్టర్, కెమెరా డిపార్ట్‌మెంట్ రౌండ్ ది క్లాక్ పనిచేశారు..అలాగే పోస్ట్‌ప్రొడక్షన్ , మ్యూజిక్, ఎడిటింగ్, ఇలా అన్నీ విభాగాల నుంచి సమన్వయంతో పనిచేశాయి..

**యాక్షన్ సీక్వెన్స్‌లో ఎలా ఉండబోతున్నాయి?**

చాలా మ్యాసీగా ఉంటాయి.. నా సినిమాల వరకూ నా సామిరంగ.. వెరీ మ్యాసీ అనేచెప్పాలి

**నిర్మాతల గురించి చెప్పండి?**

శ్రీనివాస చిట్టూరి వండర్‌ఫుల్ ప్రొడ్యూసర్..మా మధ్య మంచి బాండింగ్ ఉంది.. ఎక్కడా వెనకడుగు వేయరు.. సినివకొూకు కావాల్ని ప్రతిదీ రాజీపడకుండా సమకూర్చారు.

**కొత్త సినిమా గురించి చెప్పండి?**

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓచిత్రం చేస్తున్నాను.

# ఫ్యామిలీ, స్నేహితులతో.. థియేటర్‌లో 'గుంటూరు కారం' వీక్షించిన మహేష్‌బాబు



సూపర్‌స్టార్ మహేష్‌బాబు, దర్శకుడు త్రివిక్రమ్‌శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కినయాక్షన్ ఎంటర్‌టైనర్ గుంటూరు కారం... శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అయి ప్రేక్షకలను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇదిలా ఉండగా, హైదరాబాద్‌లోని సుదర్శన్ 35ఎంఎం థియేటర్‌లో సూపర్‌స్టార్‌మహేష్‌బాబు తన ఫ్యామిలీ, ఫ్యాన్స్‌తో కలిసి సినిమాను వీక్షించారు. ఆడియెన్స్ నుంచి సినిమాకు అద్భుతమైన స్పందన వచ్చింది.. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. మీనాక్షిచౌదరి, రమ్యకృష్ణ, ప్రకాష్‌రాజ్, రావురమేష్, ఈశ్వరిరావు, జగపతిబాబు ఇతర

# పాయల్ రాజ్‌పుత్‌చే 'తంత్ర' తొలిసాంగ్ రిలీజ్

అనన్య నాగళ్ల, ధనుష్ రఘుముద్రి, సలోని, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం 'తంత్ర'.. తొలి కాపీ మూవీస్, బి దవే ఫిల్మ్స్ బ్యానర్లపై నరేష్‌బాబు.పి, రవిచైతన్య నిర్మాతలుగా, శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం వహించిన ఈచిత్రం నుంచి ఫస్ట్‌సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈసందర్భం గా దర్శకుడు మాట్లాడుతూ, గతంలో మేం రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింద



న్నారు. తర్వాత టీజర్‌కు కూడ ప్రేక్షకులను ఆకట్టుకుందన్నారు. టీజర్ చూసిన ప్రతిఒక్కరూ పాజిటివ్ కామెంట్స్ ఇస్తూ డిఫరెంట్ కాన్సెప్ట్ అని ప్రశంసలు అందించారని తెలిపారు.. అది మాకు మంచి ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. త్వరలో ట్రైలర్‌ను విడుదల చేస్తామన్నారు. నిర్మాతకు ఎక్కడా రాజీపడకుండా నిర్మించారని తెలిపారు.. అనురాగ్ కులకర్ణి ఈ పాటను ఆలపించటం చాలా ప్లస్ అయ్యిందన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, మా చిత్రానికి ప్రేక్షకుల ఆదరణ తప్పకుండా లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.. సక్సెస్ చేయాలని కోరుతున్నామన్నారు.

# 'హ్యాపీ ఎండింగ్'



టాలెంటెడ్ హీరోగాపేరు తెచ్చుకున్న యష్ పూరి, హీరోగా నటించిన చిత్రం హ్యాపీ ఎండింగ్.. ఈ చిత్రంలో అపూర్వరావ్ హీరోయిన్‌గా నటించింది. హమ్స టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి.. యోగేష్‌కుమార్, సంజయ్‌రెడ్డి, అనిల్ పట్టాల నిర్మాతలు.. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించారు. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫిబ్రవరి 2న విడుదల కానుం ది.. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా రివీల్ చేసిన పోస్టర్ ఆసక్తికరంగా ఉంది.. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వస్తోంది.. థియేటర్లలో రావటానికి సిద్ధమైంది.. అజయ్ ఘోష్, విష్ణు, ఝాన్సీ, అనిత చౌదరి, హర్ష రోషన్, జియ శర్మ, వంశీ నెక్కంటి, కేఎంఎం మణి, కమల్ తుము,శ్వేత తదితరులు నటించారు.

# 'కల్కి 2898 ఏడీ' విశేషాలు

విజనరీ దర్శకుడు నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న 'కల్కి 2898 ఏడీ' విడుదల తేదీని చాలా గ్రాండ్‌గా అనౌన్స్‌చేశారు.. అమితాబ్ బచ్చన్, కమలహాసన్, ప్రభాస్, దీపికా పదుకొనే, దిశాపటానీ వంటి ప్రముఖ నటీనటులు నటించిన ఈచిత్రం అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందిస్తుంది.. 'కల్కి 2898 ఏడీ' నిర్మాతలు వారణాసి, ముంబై, ఢిల్లీ, చండీఘర్, చెన్నై, మధురై, హైదరాబాద్, విశాఖపట్నం,గుంటూరు, భీమవరం, విజయవాడ, కశ్మీర్‌తో సహా పాన్ ఇండియాలోని పలునగరాల్లో రైడర్‌ల ద్వారా గ్రాండ్ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. ఈవెంట్ సందర్భంగా రైడర్లు కలిసి కవాతు చేశారు. ఎక్సయిట్‌మెంట్ ను పెంచేశారు.. అద్భుత రీతిలో చిత్రం విడుదల తేదీని మే 9, 2024గా అనౌన్స్‌చేశారు.. వైజయంతీమూవీస్ వ్యవస్థాపకులు, నిర్మాత సి.అశ్వినీదత్ విడుదల తేదీ గురించి మాట్లాడుతూ, వైజయంతీమూవీస్ 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా మా సినిమా ప్రయాణంలో మే 9కి ఉన్న ప్రాముఖ్యత స్పష్టంగా కన్పిస్తోందన్నారు. జగదేక వీరుడు అతిలోకసుందరి నుంచి అవార్డులు గెలుచుకున్న మహానటి, మహర్షి వరకు ఈ తేదీ చరిత్రలో తనస్థానాన్ని సుస్థిరం చేసిందన్నారు. ఇపుడు 'కల్కి 2898 ఏడీ' విడుదల ఒక ప్రత్యేక ముద్ర వేసుకుందన్నారు. బ్యానర్ మైలురాయి 50వ సంవత్సరానికి అనుగుణంగా వైజయంతీ మూవీస్ ప్రయాణాన్నిమరింత అర్థవంతంగా చేస్తుం దన్నారు.. 'కల్కి 2898 ఏడీ' గత ఏడాది శాన్ డియాగో కామిక్-కాన కామిక్-కాన్‌లో సంచలనం సృష్టించింది.. టీజర్ గ్లింప్స్ ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలను పొందింది.. ఈచిత్రం కోసం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ నిర్మించిన 'కల్కి 2898 ఏడీ' మైథాలజీ ఇన్‌స్పైర్డ్ సైన్ ఫిక్షన్ మూవీగా ప్రేక్షకులకు దృశ్యకావ్యాన్ని అందించబోతోంది.



# 'తిరగబడరా సామీ' రిలీజ్ డేట్

యంగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా, డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'తిరగబడరా సామీ'.. మాల్వి మల్హోత్రా హీరోయిన్‌గా నటించింది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలుతెలియజేస్తూ ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు.. ఫిబ్రవరి 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు.. యువతను ఆకట్టుకునే రొమాన్స్‌తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్ ను అలరించే హై ఓల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈచిత్రాన్ని రూపొందించారు.. హిందీ బిగ్‌బాస్‌తో యావత్ భారతాన్ని అలరి స్తున్న మన్నారా చోప్రా ఈచిత్రంలో ఓ విభిన్న పాత్రతో పాటు ప్రత్యేక గీతంతో అలరించబో తోంది.. మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘుబాబు, అంకిత ఠాగూర్, పృధ్వీ, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి కీలకపాత్రలో నటించారు. జేబీ సంగీతం అందిస్తున్నారు.





# 19 యేళ్లు ప్రధానిగా ఉన్న మహిళానేత..

**76 ఏళ్ల షేక్ హసీనా బంగ్లాదేశ్ జాతి పిత షేక్ ముజిబుర్ రెహ్మాన్ పెద్ద కూతురు. ఆయన రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్నారు. కరడుగట్టిన నియంతగా విమర్శల పాలవుతున్న ఆమె ఒకప్పుడు బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య మనుగడ కోసం ప్రముఖంగా గళమెత్తడం విశేషం !**

1980ల్లో సైనిక పాలకుడు జనరల్ హుసేన్ మహమ్మద్ ఎర్షాద్ నియంతృత్వంపై ఖలీదా జియాతో పాటు అన్ని పార్టీల నేతలతోనూ కలిసి పోరాడారామె. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వారితో పాటు వీధి పోరాటాలూ చేశారు. 1996 ఎన్నికల్లో నెగ్గి తొలిసారిగా ప్రధాని పదవి చేపట్టారు. 2001లో ఖలీదా చేతిలో ఓటమి చవిచూశారు. 2006లో అవినీతి ఆరోపణలపై నిర్బంధం పాలయ్యారు. 2008లో జైలు నుంచి విడదలయ్యాక ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. నాటినుంచీ ప్రధానిగా కొనసాగుతున్నారు. ఆమె ఇప్పటికే మొత్తమ్మీద 19 ఏళ్ల ప్రధానిగా ఉన్నారు. ప్రపంచంలో అత్యధిక కాలం అధికారంలో ఉన్న మహిళా దేశాధినేతగా ఇప్పటికే రికార్డులకెక్కారు.

నేషనల్ పార్టీ (బిఎన్‌పి), దాని భాగస్వాములతో పాటు ప్రధాన ప్రతిపక్ష పార్టీలన్నీ ఎన్నికలను బాయ్‌కాట్ చేశాయి. ఈ నేపథ్యంలో బ్యాలెట్ పత్రాలపై కేవలం అధికార అవామీ లీగ్, దాని భాగస్వామ్యపక్షాల అభ్యర్థులు, స్వతంత్రులు మాత్రమే ఉన్నాయి.

**ఇంటా బయటా విమర్శలే ...** హసీనా పూర్తి ఏకపక్ష పోకడలు పోతున్నారన్న ఆరోపణలు ఇప్పటివికావు. బంగ్లాదేశ్‌లో 2009 నుంచీ ఆమే ప్రధానిగా అధికారం చేలాయిస్తున్నారు. ఆ క్రమంలో గత పదేళ్లుగా హసీనా కరడుగట్టిన నియంతగా మారారని విపక్షాలు ఆరోపిస్తున్నాయ ఇది అధికారాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తున్నారని, విపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, కంట్లో నలుసుగా మారిన వారిని ఏకంగా చంపిస్తున్నారని మండిపడుతున్నాయి. అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకోనమని కోరుతున్నాయి. వాటి వాదనలోనూ వాస్తవం లేకపోలేదు. విపక్ష నేతలు, ఈ ఎన్నికల్లో కూడా విజయం సాధించారు. విపక్ష పార్టీల బాయ్‌కాట్ నేపథ్యంలో పాలక అవామీ లీగ్ విజయం సులభం అయింది. హసీనా వంటి నియంత చేతిలో అధికారం ఉన్నంత వరకూ ఎన్నికలు పారదర్శకంగా జరిగే అవకాశం లేదని విపక్షాలన్నీ ఆరోపిస్తున్నాయి. ఆమె పదివినుంచి తప్పుకుని తటస్థ మధ్యంతర ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని, దాని పర్యవేక్షణలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరపాలని అవి పలుమార్లు డిమాండ్ చేశాయి. వాటిని హసీనా నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. దాంతో ఎన్నికల బహిష్కరణ తప్ప తమకు మరో మార్గం లేదని విపక్షాలన్నీ ప్రకటించాయి. బేగం ఖలాదా జియా సారథ్యంలోని బంగాదేశ్ ముఖ్యంగా బిఎస్‌పికి చెందిన వారు భారీగా జైలుపాలయ్యారు. కనీసం 20 మందికి పైగా తమ నేతలు,కార్యకర్తలు జైలుపాలైనట్టు బిఎన్‌పి నాయకుడు అబ్దుల్ మొయిన్ ఖాన్ ఆరోపించారు. బిఎన్‌పి చీఫ్ బేగం ఖలీదా జియా కూడా అవినీతి ఆరోపణలపై గృహ నిర్బంధంలో మగ్గుతున్నారు.78 ఏళ్ల జియా ఆరోగ్యమూ బాగా క్షీణించింది. తన నియంతృత్వం, అణచివేత బయటి ప్రపంచానికి తెలియకుండా అడ్డుకునేందుకు మీడియాపైనా హసీనా ఉక్కుపాదం మోపారని విపక్షాలు దుయ్యబడుతున్నాయి. నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనిస్‌ను కేసులతో వేధించడం ఆపాలంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాతో పాటు ఏకంగా 170 మంది అంతర్జాతీయ ప్రముఖులు హసీనాకు గత ఆగస్టులో బహిరంగ లేఖ రాయాల్సి వచ్చింది. అయినా ఆర్థిక అవకతవకల కేసులో ఆయనకు తాజాగా ఆర్నెల్ల జైలు శిక్ష పడటం గమనార్హం! ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ అణచివేత తీవ్రతరం కావడంతో నిర్బంధం నుంచి తప్పించుకునేందుకు బిఎన్‌పితో పాటు పలు విపక్షాల నేతలు భారీగా అజ్ఞాతంలోకి వెళ్లారు. జర్నలిస్టులతో పాటు ఎవరికీ బంగ్లాదేశ్‌లో సురక్షిత పరిస్థితులు లేవని ఐరాస స్వయంగా పేర్కొంది.

**భిన్న పార్శ్వం ....** హసీనా ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ ప్రస్థానంలో భిన్న పార్శ్వంన్నాయి. ఒకటి పుష్కర కాలంగా దేశం సాధించిన స్థిరమైన ఆర్థిక ప్రగతి, మరొకటి ప్రధానిగా ఆమె ఒంటెత్తు పోకడలు, విచ్చలవిడి అణచివేత విధానాలు. ప్రపంచంలో అతి పేద దేశాల్లో ఒకటిగా చెప్పే బంగాదేశ్ హసీనా హయాంలో చెప్పుకోదగ్గ ఆర్థిక ప్రగతి సాధించింది. ఆర్థిక వృద్ధిలో భారత్‌ను కూడా మించిపోయింది. దేశంలో గత పదేళ్లలో తలసరి ఆదాయం మూడింతలు పెరిగింది. గత 20 ఏళ్ల కాలంలో కనీసం 2.5 కోట్ల మంది పేదరికం నుంచి బయట పడ్డట్టు ప్రపంచ బ్యాంకు గణాంకాలే చెబుతున్నాయి. భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు హసీనా తెర తీశారు. దుస్తులు ఎగుమతిలో చైనా తర్వాత రెండో స్థానం బంగాదేశ్‌దే. ❑

# 28వ పాశురం

**కఱవైగళ్‌పిన్ శెన్రు కానమ్ శేర్‌న్దుణ్బోమ్,**
**అఱివొన్రుమిల్లాత అయ్‌క్కులత్తు, ఉన్దన్నై,**
**ప్పిఱవి పెఱున్దనై పుణ్ణియమ్ యాముడైయోమ్.**
**కుఱైవొన్రు మిల్లాద గోవిన్దా! ఉనద్దన్నోడు**
**ఉఱైవోచ్చు నమక్కు ఇంగు ఒళిక్కఒళియాదు,**
**అఱియాద పిళ్ళైగళోం అన్బినాల్, ఉన్నదన్నై**
**శిఱుపేరళైత్తనవుమ్ శీఱి యరుళాదే.**
**ఇఱైవా నీ తారాయ్ పఱై యేలో రెమ్బావాయ్**



**భావం:** పశువులను అడవిలోనికి తీసెకెళ్లి వాటిని మేపి మా పోషణ చేసుకొను గోపకుల ములో పుట్టినవారము. కృష్ణుడు మాతో పెరగటమే మేము చేసుకొన్న పుణ్యము నీతో సంబంధము

## తిరుప్పావై

పోగొట్టుకో జాలము. ఓ గోవిం దా అని స్వామియని ప్రేమతో నిన్ను చిన్న చిన్న పేర్లతో పిలుస్తున్నందుకు మాపై కోప గించుకోకు, లోక మర్యాద తెలియన పిల్లల ము. 'పర'యను వాయిద్యమును మాకు ఇమ్ము అనుచు గోపికలు కృష్ణుణ్ని అడుగుతున్నారు.

**ఫలం :** అరిషడ్వర్గాలు నశించడం'

# జుట్టు బలానికి ..



జుట్టుకి బలం చేకూరుస్తూ, మెరిపించే సుగుణాలు గుడ్డులో పుష్కలంగా ఉన్నాయి. మరి దీన్ని ఎలా ఉపయోగించాలో తెలుసా !

- మూడు గుడ్లను పచ్చసొనతో సహా తీసుకుని నిమ్మరసం వేసి గిలకొట్టండి. దీన్ని తలకు రాసుకుని ఇరవై నిమిషాలయ్యాక కడిగేస్తే సరి. ఇది జుట్టుని బలంగా మారుస్తుంది. చుండ్రునూ తగ్గిస్తుంది.
- ఓ గుడ్డు కొట్టి దాంట్లో టేబుల్ స్పూన్ ఆవనూనె, రెండు చెంచాల కలబంద గుజ్జు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి రాసి, గంటయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే జుట్టు రాలడం తగ్గుతుంది. మృదువుగా, నిగారింపు తో కనిపిస్తుంది.
- పచ్చసొనలో కొంచెం కొబ్బరినూనె, తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించి మర్దనా చేయండి. తరువాత చల్లని నీటితో కడిగేయండి. ఇలా చేస్తే జుట్టు బలంగా, మృదువుగా మారుతుంది. అలాగే జుట్టు చిట్లిపోయే సమస్య దూరమవుతుంది. ❑

# సంక్రాంతి రుచులు

సంక్రాంతి పండుగ అంటే ఇంటి ముందు గొబ్బెమ్మలు, ముగ్గులే కాదు, నోరూరించే వంటకాలు కూడా ఉంటాయి. మన దగ్గరే కాదు దేశమంతటా సంప్రదాయ వంటలతో వేడుకలు ఉత్సాహంగా జరుపుకొంటారు. ఈ పండుగ వేళ కొన్ని రెసిపీలను మీరూ రుచి చూడండి. ఇరుగమ్మా పొరుగమ్మా రండి. పిన్నిగారూ బామ్మగారూ రండి. చిన్నారి పొన్నారి రారండి. సంక్రాంతి వచ్చింది. సంబరాలు తెస్తోంది. బంధువులు వస్తారు. సందడి చేస్తారు.

## అరిశెలు

**కావలసిన పదార్థాలు** - 600 గ్రాములు బియ్యం, - 300 గ్రాములు బెల్లం, - 40 నుండి 50 గ్రా నీళ్లు, సుమారుగా - 1/2 స్పూన్ ఏలకుల పొడి, - 1 లేదా 2 స్పూన్ నువ్వులు, 1/2 కప్పు నెయ్యి, - నూనె డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారు చేయువిధానం :** 1. బియ్యాన్ని రాత్రంతా నానబెట్టాలి.



- ఉదయాన్నే శుభ్రంగా రెండు మూడు సార్లు కడిగి జల్లెడలో వేసి నీళ్లు మొత్తం పూర్తిగా కారిపోయే వరకు ఉంచాలి.
- బియ్యాన్ని కొద్ది కొద్దిగా చిన్న మిక్సీ జార్‌లో వేసి బాగా మెత్తగా పొడి అయ్యేవరకు పట్టి పక్కన పెట్టుకోవాలి.

**బెల్లం పాకం తయారీ :** • ఒక గిన్నెలో బెల్లం తురుము వేసి పొయ్యి మీద ఉంచాలి. • 40 నుండి 50 ఎంఎల్ నీళ్లు పోసి బెల్లాన్ని కరిగించాలి. • ఇప్పుడు కరిగిన బెల్లం నీళ్లను హై ఫ్లేమ్ మీద ఉంచి బుడగలు వచ్చే వరకు లేదా మరగడం మొదలయ్యే వరకు కాయాలి. • ఒక సారి మరగడం మొదలవగానే పాకాన్ని అడుగంటకుండా తిప్పుతూ ఉండాలి. • ఒక చిన్న గిన్నెలో నీళ్లు తీసుకొని అందులో పాకం వేస్తే అది కరిగి పోకుండా అలానే ఉన్నా లేదా వేళ్లతో దగ్గరగా అన్నప్పుడు ఉండలా తయారయినా పాకం సరిగ్గా తయారయినట్లు లెక్క.
• ఇప్పుడు స్టవ్ సిమ్‌లో పెట్టి నెయ్యి మరియు ఏలకులపొడి వేసి బాగా కలిపి స్టవ్ కట్టేసి పాకాన్ని పక్కన పెట్టుకోవాలి.

**అరిసెల పిండి తయారి :** పాకం తయారు చేసిన గిన్నె మీద జల్లెడ ఉంచి అందులో నుంచి బియ్యం పిండిని కొద్ది కొద్దిగా వేస్తూ జల్లించి • పిండిని కలుపుతుండాలి.• అది చపాతీ పిండిలా గట్టిగా తయారయే వరకు బియ్యం పిండి వేసి కలుపుతూ ఉండాలి.

**అరిశెలు చేయుట ..** • మీడియం సెగ మీద నూనెని వేడిచేయాలి. • ఈలోపు అరిసెంత వెడల్పు ఉన్న డబ్బా మూత ఒకటి తీసుకొని దాని మీద ప్లాస్టిక్ షీట్ పెట్టి చేతి వేళ్లకి ఇంకా ఆ ప్లాస్టిక్ షీట్‌కి నెయ్యి రాయాలి. • చేతి నిండా అరిసెల పిండిని తీసుకొని గుండ్రంగా చేయాలి. • ఇప్పుడు అరిసెల కోసం పిండినితట్టే ముందు ఉండలకు నువ్వులను అద్ది అప్పుడు తట్టాలి. • అలా తట్టిన అరిసెలను మెల్లగా నూనెలోకి జారవిడవాలి. నూనెలో వేయగానే అది మునిగి పోతుంది. కాబట్టి అది పైకి తేలే వరకు కదపకుండా ఆగాలి.
• పైకి తేలాక ఒక నిమిషం ఆగి అప్పుడు మెల్లగా రెండో వైపుకి తిప్పాలి. రెండు వైపులా తిప్పుతూ సమంగా బంగారు రంగులోకి మారే వరకు వేయించాలి. - నూనెలో నుండి బయటకి తీశాక రెండు గరిటెల మధ్యన ఉంచి నూనంతా కారిపోయే వరకు గట్టిగా నొక్కాలి.

## సకినాలు..

**కావలసిన పదార్థాలు :** కొత్త బియ్యం : రెండు కప్పులు నువ్వులు : పావు కప్పు వోమ : రెండు టీ స్పూన్లు మంచినూనె, ఉప్పు : తగినంత

**తయారీ విధానం :** ముందుగా బియ్యాన్ని కడిగి నాలుగు గంటల పాటు నాన బెట్టుకోవాలి. తర్వాత వడగట్టి తడిసిన బియ్యాన్ని వేరుచేసి.. మెత్తగా రుబ్బుకోవాలి. రుబ్బేటప్పుడు కొద్దిపాటి నీటిని చిలకరించుకోవాలి. అయితే పిండి అతి గట్టిగాను అతి పలుచగా కాకుండా చూసుకోవాలి. తర్వాత చేతుల్ని శుభ్రం చేసుకుని. నువ్వులను పొడిచేసి వోమను తగినంత ఉప్పును బియ్యం పిండిలో కలపాలి. తర్వాత ఒక





శుభ్రమైన వస్త్రంపై పిండితో గుండ్రంగా మెలితిప్పుతూ చక్రాల మూడుకాని నాలుగు చుట్లుకాని చుట్టాలి. ఒక గంట సేపు ఆ చక్రాల్లోని తడిని ఆ చక్రం పీల్చుకుంటుంది. ఆ తర్వాత ఆ సకినాలను నూనెలో దోరగా వేయించి తీయాలి. అంతే రుచికర మైన కరకరమనిపించే చకినాలు రెడీ.

## పాకం గారెలు

ముందురోజు రాత్రి మినప్పప్పును నానబెట్టాలి • మరుసటి రోజు ఉదయం, నీళ్లు ఒంపేసి, మినప్పప్పును గ్రైండర్‌లో వేసి గట్టిగా రుబ్బుకోవాలి
• స్టౌ మీద నూనె కాగాక పిండిని గారెల మాదిరిగా వేసుకుని, రెండు వైపులా ఎర్రగా కాలిన తరువాత కిచెన్ టవల్ మీదకు తీసుకోవాలి.
• ఒక పెద్ద గిన్నెలో బెల్లం తురుము/ పంచదారకు తగినన్ని నీళ్లు జత చేసి స్టౌ మీద ఉంచి తీగ పాకం వచ్చేవరకు కలుపుతుండాలి.
• ఏలకుల పొడి, నెయ్యి జత చేసి మరోమారుకలిపి దింపేయాలి
• వేయించి ఉంచుకున్న గారెలను ఈ పాకంలో వేసి సుమారు అరగంట సేపు తరవాత తింటే రుచిగా ఉంటాయి. ❑

## నువ్వుల పులగం

**కావలసినవి :** బియ్యం-ఒక కప్పు, బెల్లం తురుము •ఒక కప్పు వేయించిన నువ్వుల పొడి• అరకప్పు, ఎండు కొబ్బరి తురుము • అరకప్పు, ఏలకుల పొడి • ఒక టీస్పూను, శొంఠి పొడి- అరటీ స్పూను, నెయ్యి • ఈ టేబుల్ స్పూన్లు.

**తయారీ :** స్టౌ మీద బాణలిలో తగినన్ని నీళ్లు పోసి మరిగించాలి. బియ్యాన్ని శుభ్రంగా కడిగి, మరుగుతున్న నీళ్లలో వేసి బాగా కలియబెట్టి, నువ్వులపొడి కూడా జతచేసి మరోమారు కలిపి, మూత ఉంచాలి.
• బాగా ఉడికిన తరువాత బెల్లం తురుము జతచేయాలి
• శొంఠి పొడి, ఏలకుల పొడి, నెయ్యి జత చేసి కలియబెట్టాలి
• పైన నెయ్యి, ఎండు కొబ్బరి తురుము వేసి వేడివేడిగా అందించాలి.



## ఆరోగ్య భాగ్యం

# సెరిబ్రల్‌పాల్సీ లక్షణాలు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**లక్షణాలు** : సరిగా కూర్చోక పోవడం, శిశువు పెరుగుదలలోని మైల్ స్టోన్స్ వయస్సు ప్రకారం రాక పోవడం, కాళ్ళు చేతులు కొట్టుకోవడం, మాట, నడక సరిగా రాకపోవడం, తెలివి తేటలు లేకపోవడం, మల, మూత్ర విసర్జన కంట్రోల్‌లో లేకపోవడం, నిద్రలేమి, నోటి నుంచి లాలాజలం కారడం, కాళ్ళు చేతుల్ని కదిలించలేకపోవడం, పిచ్చిగా ప్రవర్తించడం, వెర్రి చూపులు, బుద్ధిమాంద్యం వంటి లక్షణాలుంటాయి.

**రిస్క్ :** ... నెలలు నిండకుండా పుట్టినవారు, తక్కువ బరువున్న పిల్లలు, కవలలు, డెలివరీ కాంప్లికేషన్స్, అబ్‌నార్మల్ బ్రెయిన్ డెవలప్‌మెంట్ ఉన్నవారిలో, మగ పిల్లల్లో, నల్ల జాతీయుల్లో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** కంట్రాక్చర్స్, పోషకాహారలోపం, హార్ట్ లంగ్ డిసీజ్, ఆస్టియో అర్థ్రయిటిస్, డిప్రెషన్, బిహేవియర్ ప్రాబ్లమ్స్ అస్టియోపోరోసిస్, నిద్రలేమి చెవుడు, జీర్ణకోశ ప్రాబ్లమ్స్, ఫిట్స్, తెలివితేటలు లేకపోవడం, మాట్లాడడంలో ఇబ్బంది. రెస్పిరేటరీ ఫెయిల్యూర్ వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**నిర్ధారణ :** ఇఇజి, ఎమ్‌ఆర్ఐ, సిటి స్కాన్, ఎక్స్ రే, స్కానింగ్, రక్త పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

**జాగ్రత్తలు-చికిత్స :** ఇది పిల్లల్లో కన్పించే నివారణ లేనివ్యాధి కాబట్టి గర్భిణీలు ముందు జాగ్రత్తలు తీసుకోవడం అన్ని విధాలా మంచిది. మేనరికాలు మంచిది కాదు. వివాహం మరియు గర్భధారణ 20-30 సంవత్సరాల మధ్య ఉండాలి. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్న స్త్రీలు గర్భం ధరించడం మంచిది. ముందు క్రోమ్‌జోముల పరీక్ష చేసుకోవాలి. ఆస్మా, బిపి, దయాబెటిస్ కంట్రోల్‌లో ఉంచుకోవాలి. మత్తు పదార్థాల వాడకం మానివేయాలి. ఇలాంటి పిల్లల్ని మందులతోనే కాకుండా చాలా ఓర్పు, సహనంతో జాగ్రత్తగా పెంచాల్సి ఉంటుంది. వారి పనులు వారు చేసుకునేలా చేయాలి. వీరిని చిన్న చూపు చూడకుండా మిగతా పిల్లలతో పాటు తేడా లేకుండా వీరిపై శ్రద్ధ తీసుకోవాలి. మందులతో పాటు ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ, సైకోథెరపీ కండక్టివ్ ఎడ్యుకేషన్, అక్యూపేషనల్ థెరపీ, వస్తువుల్ని గుర్తించడం, నడిపించడం, చిన్న చిన్న పనులు నేర్పించడం, అవసరమైతే సర్జరీ చేయించాల్సి ఉంటుంది.

**హోమియో చికిత్స :** హెల్లిబోరస్ : నిస్త్రాణతో చిక్కిపోయి మానసిక పెరుగుదల ఉండదు. దృష్టిలోపం, వినడం, తినడం సరిగా ఉండదు. కండరాలు వదులుగా, చచ్చుగా ఉంటాయి. ముఖం ముడతలు పడి వెర్రి చూపులు చూడడం, నోటి నుంచి లాలాజలం కారడం, పొట్ట ఉబ్బరించి ఉండడం, నిద్రపోయేటప్పుడు కళ్ళు సగం తెరుచుకొని ఉండడం, కాళ్ళు చేతులు కొట్టుకోవడం, ఫిట్స్ ఉన్నవారికిది వాడాల్సి ఉంటుంది.


**ఎగారికస్:..** ఈ రోగుల కండరాలు స్వాధీనం తప్పటంతో అదిరి నట్లుండడం, శారీరక, మానసికంగా లోపం, నడవడం, మాట్లాడడం చాలా నిదానంగా ఉంటుంది. బుద్ధిమాంద్యం, ముఖం బిగపెట్టినట్లుండడం, అమిత ఆకలి. కీళ్ళు వంగకపోవడం, వీరిలో ఎడమ కాలు కుడి చేయి లేదా ఎడమ చేయి కుడి కాలు పక్షవాతం రావడం లేదా కండరాలు ముడుచ ుకొని పోవడం ఉం టుంది.

**సిక్యూటా విరోసా :** .. పిచ్చివాని వలె వెర్రిగా నవ్వడం, ఉన్నట్టుండి ఏడ్వడం, పెద్దపెద్ద కేకలు వేయడం, పరధ్యానం అవయవాలు కంపించటం, నోటి నుంచి నురుగు, మాట సరిగా రాకపోవడం, తల వణకడం, బొగ్గు, మట్టి, సున్నం వంటి పదార్థాల్ని తినడం, మల మూత్ర విసర్జన అప్రయత్నంగా వెడలడం, నడుం వంగి నడక సరిగా లేకపోవడం, ఫిట్స్, ఈడ్పులు వంటి లోణాలున్నవారికి ఇవ్వదగ్గ మందు.

**బూరాటకార్బ్ :** పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల లేకపోవడం, చెవుడు, జ్ఞాపకశక్తి లేకపోవడం, పొట్టిగా ఉండడం, దుర్బలత్వం, మాట సరిగా వినపడక పోవడం, నడవలేక పోవడం, పిచ్చిగా ఒక మూల కూర్చొని స్తబ్దతగా ఉండే పిల్లలకు ఇది ఉపయోగకారి.

**క్రూపంమెంట్ :** కండరాలు, నరాలు అదిమినట్లుండి అపస్మారం, ఫిట్స్, అందర్ని కొరకడం, కొట్టడం, కోపంతో వస్తువుల్ని పగులకొట్టడం, బట్టలు చించివేయడం, కనుగ్రుడ్లు నిలకడలేక అటు ఇటు తిప్పడం, మాట నత్తిగా రావడం, ముఖం, కాళ్ళు చేతుల్లో ఈడ్పులు, కొయ్యబారడం, నడక తూలినట్లుండడం వంటి లక్షణాలున్న వారికి ఇవ్వదగ్గ మందు.

ఇవేగాక జింకమ్‌మెట్, హయస్యామస్, ఎబ్రోటినం ఆసిడ్ హైడ్రోనికం, జెల్సిమియం, ఆంగశ్చురా,కాష్టికం ఆసిడ్ ఫ్లోర్ వంటి మందుల్ని లక్షణాలను, వ్యాధి మూలకారణాన్ని బట్టి రోగి స్థితిని బట్టి వైద్యుల పర్యవేక్షణలో చాలా కాలం వాడాల్సి ఉంటుంది. ❑



## ముత్యాల ముగ్గు



22 చుక్కలు 2 వచ్చే వరకు సరి చుక్క



బి. రామలక్ష్మి
ఎస్.ఆర్.నగర్ , హైద్రాబాద్

సరిచుక్క 20 నుండి 20 వరకు



టి.యమ్. దమయంతి
సనత్‌నగర్



15 చుక్కలు మధ్యచుక్క 8 వచ్చే వరకు



కాసర సింధు
జంగారెడ్డి గూడెం
ప.గో. జిల్లా





సి.హెచ్. మాధవి
అల్వాల్
హైద్రాబాద్

15 చుక్కలు 5 వరుసలు ఇటు అటు వదిలి 5 వరకు

# రెండో టి20కి సిద్ధమవుతున్న టీమిండియా



## రోహిత్, కోహ్లీలతో టీమ్‌మొత్తం జోష్

**ఇండోర్:** భారత్ ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య జరిగిన మొదటి టి20లో ఏడు వికెట్ల తేడాతో గెలిచి మంచి దూకుడు మీదున్న భారత్ రెండో టి20ని కూడా గెలిచి సిరీస్ లాగేయాలనిచూస్తోంది. సిరీస్ కైవసం కంటే జట్టుకూర్పుపైనే ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారు. ఇండోర్ వేదికగా ఆదివారంజరిగే రెండో టి20 మానయచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలతకొంది. రెండో టి20లో భారత్ తుదిజట్టులో మార్పులుచేసే అవకాశం ఉంది. 14 నెలల తర్వాత రీ ఎంట్రీ ఇస్తున్న విరాట్‌కోహ్లీకోసం ఒకబ్యాటర్ తన స్థానం త్యాగంచేస్తున్నాడు. అనారోగ్యంతో టి20కి దూరం అయిన యశస్విజైస్వాల్ కోలుకుంటున్నాడు. మ్యాచ్‌సమయానికి పూర్తిఫిట్‌నెస్ సాధిస్తాడు. దీనితో శుభ్‌మన్‌గిల్ బెంచ్‌కే పరిమితం అవుతాడు. దూకుడుగా ఆడుతూ గిల్ 12 బంతుల్లో 23 పరుగులుచేసి తొలి టి20లో పర్వాలేదనిపించినా టీమిండియా మేనేజ్‌మెంట్ లెఫ్ట్ రైట్ హ్యాండర్స్ బానయటర్లతో ఓపెనింగ్ చేయించాలనుకుంటున్నది. వ్యక్తిగత కారణాలతోజట్టుకు దూరమైన కోహ్లీ రెండోమ్యాచ్‌కు అందుబాటులోకి వస్తే తిలక్‌వర్మ పోతాడు. తొలి టి20లో యాంకర్ ఇన్నింగ్స్ ఆడిన తిలక్ అంచనాలను అందుకోలేకపోయాడు. అవకాశం సద్వినియోగంచేసుకున్న శివమ్ దూబే జితేశ్ శర్మ రింకూసింగ్ 4,5,6స్థానాల్లో కొనసాగే అవకాశం ఉంది. దీనితోసంజుశాంసన్‌కు మరోసారి ఎదురుచూపులు తప్పేలాలేవు. ఏడోస్థానంలో అక్షర్ పటేల్ కొనసాగుతాడు.ఇక అర్ష్‌దీప్, ముకేశ్‌కుమార్ ఇద్దరు పేసర్లతోనే టీమిండియా తొలిమ్యాచ్ ఆడింది. మరోపేసర్ కావాలనుకుంటే సుందర్‌పై వేటుపడుతుంది.

సుందర్‌స్థానంలో ఆవేశ్‌ఖాన్ జట్టులోకి వస్తాడు. శివమ్‌దూబే మీడియం పేస్ వేస్తుండటంతో సుందర్ జట్టులో కొనసాగే అవకాశాలు ఎకునకవ. మరోవైపు రవిబిష్ణోయ్‌స్థానంలో కుల్ దీప్ జట్టులోకి వస్తాడు. కాగా ఇండోర్‌స్టేడియం రోహిత్ శర్మకు ఎంతోఫేవరేట్. 2017లోశ్రీలంకతో జరిగిన టి20లో రోహిత్ 43 బంతులల్లో 118 పరుగులు చేసాడు. బ్యాటింగ్‌అనుకూలించే ఈ మైదానంలో ఇప్పటివరకూ మూడు ఇంటర్నేషనల్ టి20 మ్యాచ్‌లుజరిగాయి.

తొలుత బ్యాటింగ్‌చేసిన జట్టు ఒక్కసారి మాత్రమే నెగ్గింది. రెండో టి20లో రోహిత్‌శర్మ, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్‌గిల్, విరాట్ కోహ్లీ, శివమ్ దూబె, జితేశ్‌శర్మ, రింకూసింగ్, అక్షర్‌పటేల్, వాషింగ్టన్‌సుందర్,అర్ష్‌దీప్‌సింగ్, కుల్దీప్‌యాదవ్, రవి బిష్ణోయ్, ముకేశ్‌కుమార్‌ఖలు ఉంటారు.



## సీనియర్లను పక్కన పెట్టాల్సిన పనిలేదు!

### మాజీ ఆటగాడు దీప్‌దాస్‌గుప్తా

**న్యూఢిల్లీ:** ఫ్యాన్స్‌లో మంచి క్రేజీ ఇమేజ్ ఉన్న ఆటగాళ్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీలను వచ్చే టి20 ప్రపంచకప్‌లో ఆడించాలన్న డిమాండ్ పెరుగుతోంది. బిసిసిఐకూడా అందుకు తగినట్లే టి20 సిరీస్‌కు వీరిని ఎంపికచేసింది. తొలిమ్యాచ్‌లో రోహిత్‌కు పెద్ద ఛాన్స్‌రాలేదు. విరాట్ ఈమ్యాచ్‌కే దూరం అయింది. సిరీస్ తర్వాత ఇంగ్లండ్‌తోటెస్టుసిరీస్,ఐపిఎల్‌లో భారత ఆటగాళ్లు ఆడతారు. మెగా టోర్నీలో పెద్దగా రాణించకపోయినా సీనియర్లను పక్కనపెట్టాల్సి న అవసరం లేదని భారత మాజీ ఆటగాడు మాజీ సెల్కర్ దీప్‌దాస్‌గుప్తా వ్యాఖ్యానించారు. విరాట్‌రోహిత్ భవిష్యత్తుకు ఐపిఎల్ దిక్సూచీ కెఆదన్నారు. రోహిత్‌శర్మ ఈసారి జట్టును నడిపిస్తాడో లేదో కూడా తెలియదు. పొట్టికప్‌ముందు ఇదేచివరి భారీలీగ్ ఇప్పటికే ప్రపంచకప్ జట్టు ఎంపిక 95శాతం పూర్తి అయి ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పాడు. అలాగే ఫైనల్ ఎలెవెన్ ఏంటనేదీ తేలిపోయి ఉంటుంది. కెప్టెన్సీలోనూ రోహిత్‌ను కాదని మరొకరివైపుచూసే ఛాన్స్ తక్కువేనన్నాడు. వెస్టిండీస్ అమెరికా పిచ్‌లు బ్యాటింగ్‌కు సహకరించవని ఒక్కోసారి 160–170 పరుగులు చేయడమే కష్టం అవుతుందన్నాడు. అందుకే జట్టులోయువకులతోపాటు అనుభవజ్ఞులు అవసరమని గత వన్డేప్రపంచకప్ తర్వాత టీమిండియా తనపంథానే మార్చేసిందన్నాడు. యశస్వి, రింకూసింగ్, తిలక్‌వర్మ వంటి యువతకు ఎక్కువ ఛాన్స్‌లిచినచందన్నాడు. ఇపుడు రోహిత్,విరాట్‌ను జట్టులోకి తీసుకుందని, విండీస్ పిచ్‌లపై వీరిద్దరూ చాలా మ్యాచ్‌లు ఆడారన్నాడు. ఆ అనుభవం తప్పకుండాపనికొస్తుందని దీపాదాస్ అన్నాడు. ఇప్పటికే టి20ల్లోకి రోహిత్,కోహ్లీలను తీసుకోవడం పెద్ద ఆశ్చర్యం ఏమీలేదని దక్షిణాఫ్రికా మాజీ దిగ్గజం ఎబిడివిలియర్స్ అన్నాడు. సీనియర్ల ఎంపిక మంచి నిర్ణయమని, వారి అనుభవంతో జట్టులోసమతూకం తెస్తారని ఏబీడీ అన్నాడు.



## స్టేడియంలోకి హెలికాప్టర్‌లో వార్నర్

**పెర్త్(ఆస్ట్రేలియా):** టెస్టులకు, వన్డేలకు గుడ్‌బై చెప్పిన ఆసీస్ స్టార్‌ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఫ్రాంచైజీ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. బిగ్‌బాష్ లీగ్‌లో సిడ్నీ థండర్స్ తరపున ఈ సీజన్‌లో తొలిమ్యాచ్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్‌కోసం వార్నర్ హెలికాప్టర్‌లో సిడ్నీ స్టేడియానికి వచ్చాడు. హెలికాప్టర్‌లో ఎంట్రీ ఇచ్చే సమయానికి స్టేడియంలో భారీ సౌండ్‌తో మ్యూజిక్ వినిపించారు. కూల్‌గా హెలికాప్టర్ దిగిన తర్వాత వార్నర్ తన అభిమానులను విష్‌చేసాడు. బాలీవుడ్ హీరో తరహా స్టేడియంలోకిఎంట్రీ ఇవ్వడాన్ని ఫ్యాన్స్‌కు ఎంతో నచ్చింది. ఐపిఎల్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు ఆడుతున్న వార్నర్ గతంలో సన్‌రైజర్స్ తరపున ఆడాడు. 2016లో సన్‌రైజర్స్‌కు టైటిల్ అందించిన వార్నర్ తర్వాత మేనేజ్‌మెంట్‌తో విభేదాలకారణంగా జట్టుకు దూరం అయ్యాడు. టాలివుడ్‌సాంగ్స్‌కు డ్యాన్సులుచేస్తూ వార్నర్ తెలుగు అభిమానులకు దగ్గరయ్యాడు. సిడ్నీ స్టేడియంలో సిడ్నీథండర్‌తరపున వార్నర్ రీఎంట్రీ ఇస్తుంటే మరోవైపు సిడ్నీ సిక్సర్స్ తరపున ఆసీస్ స్టార్ ప్లేయర్ స్టీవ్‌స్మిత్‌పునరాగమనంచేసాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన సిడ్నీ సిక్సర్స్ ఏడు వికెట్లుకోల్పోయి 151 పరుగులుచేసింది. స్టీవ్‌స్మిత్ తొలిబంతికే డకౌట్ అయ్యాడు. సిడ్నీ సిక్సర్స్ జట్టులో ఫిలిప్ 47, సిల్క్ 35, విన్స్ 27 పరుగులుచేసారు. ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు. సిడ్నీథండర్స్ బౌలర్లలో ఆండ్రూ, సంఘా చెరో రెండు వికెట్లు, డేనియల్ శామ్స్, టోబీ తలో వికెట్‌తీసారు.

## రంజీ ఆడినతర్వాతే టీమిండియాలోకి..

### చిక్కుల్లో పడిన ఇషాన్ కిషన్



**ముంబయి:** మానసిక ఒత్తిళ్లతో జట్టుకు దూరం అయిన యువ వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్ చిక్కుల్లో పడ్డాడు. వన్డేప్రపంచకప్ అనంతరం విశ్రాంతి కావాలని బిసిసిఐని కోరిన ఇషాన్‌కు దక్షిణాఫ్రికా పర్యటనలో అనుమతి లభించింది. ఆ తర్వాత ఇషాన్ దుబాయ్ పార్టీలోకనిపించడం చర్చకు వచ్చింది. బిసిసిఐ అనుమతిలేకుండా కౌన్‌బనేగా కరోడ్‌పతి టివిషోలో పాల్గొనడంతో బోర్డు సీరియస్ అయింది. ఈకారణాలతోనే ఆఫ్ఘన్‌తో టి20 సిరీస్‌కు ఇషాన్‌కిషన్‌ను ఎంపికచేయలేదు. అయితే సిరీస్ ప్రారంభానికి ముందు నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఇషాన్‌పై వచ్చిన వార్తలను ప్రధానకోచ్ రాహుల్‌ద్రవిడ్ కొట్టిపారేసాడు. ఇషాన్ దేశవాళీ క్రికెట్‌లో సత్తాచాటి టీమిండియాలోకి రావాల్సి ఉంటుందని ద్రవిడ్ స్పష్టంచేసాడు. అందుకే ఆఫ్ఘనిస్థాన్ సిరీస్‌కు ఎంపికచేయలేదన్నాడు. దీనితో ప్రస్తుతం రంజీట్రోఫీలో ఇషాన్ తనజట్టు జార్ఖండ్ తరపునఆడి తిరిగి టీమిండియాలోకి వస్తాడని భావించారు. కానీ ఇషాన్ ఇప్పటివరకూ తమ బోర్డునే సంప్రదించలేదని జార్ఖండ్ రాష్ట్రక్రికెట్ తెలిపింది. ఇషాన్ అందుబాటులో ఉంటాడని మాకేంచెప్పలేదు. కానీ ఆతడు అందుబాటులో ఉంటానని తెలియచేస్తే తుది జట్టులో చోటుకల్పిస్తాం అని రాష్ట్ర క్రికెట్‌బోర్డు కార్యదర్శి చక్రవర్తి చెప్పాడు. అయితే ఇంగ్లండ్‌తో టెస్టుసిరీస్‌కోసం ఆతడిపేరును కూడా బిసిసిఐ పరిశీ లించింది. దీనితో వికెట్‌కీపర్‌గా ఇషాన్‌కిషన్, కెఎస్‌భరత్‌లపేర్లుచూస్తోంది. కానీ ఇషాన్ భిన్నంగా ఆలోచిస్తూ కెరీర్‌కు చిక్కులు తెచ్చుకుంటున్నాడు. ఇషాన్ ముంబయి ఇండి యన్స్ కొత్తకెప్టెన్ హార్దిక్ పాండ్యతోకలతిసి వదోదరలో బ్యాటింగ్‌ప్రాక్టీస్ చేసాడని వార్తలువస్తున్నాయి.

## ఆస్ట్రేలియా ఓపెన్‌కు సుమిత్ నగాల్



**సిడ్నీ:** భారత్ టెన్నిస్ స్టార్‌సుమిత్ నగాల్ కొత్త ఏడాదిలో చెలరేగాడు. ప్రతిష్టాత్మక ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీ మెయిన్‌డ్రాకు అర్హత సాధించాడు. శుక్రవారం జరిగిన క్వాలిఫియింగ్ మూడోరౌండ్‌లో స్లోవేకియాకు చెందిన అలెక్స్ మొల్మాన్‌పై నగాల్ అలవోకగా గెలుపొందాడు. వరుస సెట్లలోజోరు కొనసాగించిననగాల్ 6–4,6–4తో అలెక్స్‌ను మట్టికరిపించాడు. దాంతో ఆసీస్ ఓపెన్ బెర్త్ దక్కించుకున్నాడు. తొలిరౌండ్‌లో నగాల్ ప్రపంచ నంబర్31 ర్యాంకర్ అలెగ్జాండర్ బబ్లిక్‌ను ఢీకొడుతున్నాడు. 2021 తర్వాత సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్‌లో భారత ఆటగాడికి ఛాన్స్ రావడం ఇది రెండో మెయిన్‌డ్రా అనే చెప్పాలి. మెగా టోర్నీల్లో నగాల్‌కు మంచి రికారునడ ఉంది. 2021 యుఎస్ ఓపెన్ ఓపెనింగ్ రౌండ్‌లో ఆతడు లిథువేనియాకు చెందిన రికార్డుస్ బెరంకిస్‌ను చిత్తుచేసాడు. అంతేకాదు ఆ తర్వాత పోరులో మాజీవరల్డ్ నంబర్‌వన్ రోజర్ ఫెదరర్‌కు నగల్ చుక్కలు చూపించాడు. సులువుగా ముగుస్తుందనుకున్న మానయచ్‌ను ఏకంగా నాలుగుసెట్లవరకూ తీసుకెళ్లి భేష్ అనిపించాడు. అయితే ఫెదరర్ ధాటికి నిలవలేక ఓటమిపాలయ్యాడు.

## వాణిజ్యం


## 11% తగ్గిన విప్రో నికరలాభాలు!

**బెంగళూరు, జనవరి 12:** ఐటి మేజర్ కంపెనీ విప్రో తన త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. మూడో త్రైమాసికంలో కంపెనీ నికరలాభాలు 11శాతం తగ్గాయి. గత ఏడాది ఇదే త్రైమాసికంలో 3052.9 కోట్లు వచ్చిన లాభాలు ఈ ఏడాది 2694.2 కోట్లకు పడిపోయాయి. నికరలాభం కూడా ముందు త్రైమాసికంలో 2646.3 కోట్ల వరకూ ఉన్నాయి. సీజనల్‌గా చూస్తే కొంత సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది. కంపెనీకి వచ్చిన భారీ డీల్స్ వార్షిక పద్ధతిలో 20శాతం వృద్ధిని నమోదు చేసాయి. కంపెనీ సిఇఒ థియరీ డెలాపోర్టే మాట్లాడుతూ కంపెనీ రాబడులు కూడా 22,205.1 కోట్లుగా ఉన్నాయని, అంతకుముందు ఏడాది 23,290 కోట్లతో పోలిస్తే కొంత తగ్గినా భారీ డీల్స్ కంపెనీకి మేలుచేసినట్లు తెలిపారు. అంతకుముందు త్రైమాసికంలో 22,515.9 కోట్ల వరకూ ఉన్నాయి. కంపెనీ ఐటి రాబడులు 1.1శాతం క్షీణించాయి. 22,151 కోట్ల వరకూ ఉన్నట్లు తేలింది. లాభాలకు ముందున్న మార్జిన్ ఐటి బిజినెస్‌లో అంతకుముందు త్రైమాసికంలో 16.1 శాతం ఉంటే ఇపుడు 16శాతంగా నమోదయింది. క్రమానుగతంగా చూస్తే స్థిరమైన కరెన్సీ పరంగా చూస్తే మైనస్ 1.5శాతం నుంచి 0.5శాతంగా ఉంది. కంపెనీ ఐటి సేవల రాబడులు 2615 మిలియన్ డాలర్ల నుంచి 2669 మిలియన్ డాలర్ల వరకూ ఉంటుందని అంచనా వేసారు. నాలుగో త్రైమాసికంలో మరింతగా రాబడులుపెరిగే అవకాశం ఉందని సిఇఒ తెలిపారు. ఇక విప్రోలో ఉద్యోగుల మార్పిడి పది త్రైమాసికాల కనిష్టస్థాయిలో ఉంది. 12.3శాతంమాత్రమేనని సిఇఒ వెల్లడించారు. కంపెనీ ప్రతీవాటాకు ఒక రూపాయి డివిడెండ్ ప్రకటించింది. వచ్చేనెల పదవ తేదీనుంచి డివిడెండ్ పంపిణీ చేస్తామని స్టాక్ ఎక్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. కంపెనీ షేర్లు నాలుగుశాతం పెరిగాయి. బిఎస్‌ఇలో విప్రో షేర్లు 466.10 వద్ద ముగిసాయి.




## పన్ను రాబడులతో ఖజానా కళకళ

**న్యూఢిల్లీ, జనవరి 12:** కేంద్ర ప్రభుత్వం ఆదాయ వనరులు పెంచుకొనేందుకు ప్రత్యక్ష, పరోక్ష పన్నులపై ఆధారపడుతోంది. దేశంలో వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు రికార్డు స్థాయిలో జరుగుతున్నాయి. రాబడిలో వృద్ధి ఆశాజనకంగా ఉంది. సగటున నెలకు సుమారు రూ.1.5 లక్షల కోట్లకుపైనే ఖజానాకు జమ అవుతోంది. ప్రపంచమంతా అధిక ద్రవ్యోల్బణం, అనిశ్చితి భయాలు కొనసాగుతున్న తరుణంలో భారత్ వంటి పెద్ద దేశాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతున్నాయి. ఫిబ్రవరి 1వ తేదీన మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రకటించే అవకాశం ఉన్న నేపథ్యంలో పన్ను వసూళ్లు ఆసక్తిగా మారాయి. పరోక్ష పన్నులతో పాటు నేరుగా ప్రజల సంపాదనపై వేసే ప్రత్యక్ష పన్ను వసూళ్లు గణనీయంగా పెరుగుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రత్యక్ష పన్నుల వసూళ్లలో 19.41 శాతం వృద్ధి నమోదైందని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.14.70 లక్షల కోట్ల పన్ను వసూళ్లు జరిగాయని తెలిపింది. జనవరి 10 నాటికి ప్రత్యక్ష పన్ను వసూళ్లు స్థిరమైన వృద్ధిరేటు కొనసాగిస్తున్నాయని సిబిడిటి ఒక ప్రకటనలో తెలిపింది.




ప్రత్యక్ష పన్ను వసూళ్లు 2023–24 బడ్జెట్ అంచనాల్లో 80.61 శాతం వృద్ధి చెందినట్లు కేంద్రం పేర్కొంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూపేణా రూ.18.23 లక్షలు వసూలు చేయాలని బడ్జెట్ అంచనాల్లో గతేడాది ఫిబ్రవరి ఒకటో తేదీన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఇది 2022–23 సంవత్సరం రూ.16.61 లక్షల కోట్లతో పోలిస్తే 9.75 శాతం ఎక్కువ. ఇక గతేడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2024 జనవరి 10 వరకు ఐటి రీఫండ్స్ 2.48 లక్షల కోట్ల రూపాయలుగా ఉండనున్నాయి. స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 17.18 లక్షల కోట్ల రూపాయలు కాగా, గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 16.77 శాతం ఎక్కువ. స్థూల కార్పొరేట్ టాక్స్ వసూళ్లు 8.32శాతం, వ్యక్తిగత పన్ను ఆదాయం వసూళ్లు 26.11 శాతం పెరిగాయి. రీఫండ్స్ సర్దుబాటు తర్వాత స్థూల కార్పొరేట్ టాక్స్ వసూళ్లలో నికర వృద్ధిరేటు 12.37 శాతం, వ్యక్తిగతపన్ను ఆదాయం వసూళ్లలో 27.26శాతంగా నమోదైనట్లు తెలిసింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 847 పాయింట్లు పెరిగి 72,568 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 247 పాయింట్లు పెరిగి 21,894 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్‌ఇ 30 ఇండెక్స్‌లో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టిసిఎస్, ఎస్‌బిఐఎన్, ఎల్‌అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, ఇండస్‌ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, టైటాన్, రిలయన్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, జెఎస్ డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూని లీవర్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, ఎంఅండ్‌ఎం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



**డాలరు వర్సెస్ రూపాయి 83.05**

డాలరుతో రూపాయి మారకం విలువలు నాలుగు పైసలు క్షీణించాయి. దీనితో డాలరుకు రూపాయి 83.05గా చెలామణి అయింది. శుక్రవారం విదేశీ ఇన్వెస్టర్లు ముడి చమురు ధరలు పెరగడంతో తమ ఫండ్స్ పెట్టుబడులు విత్‌డ్రాకే ఎక్కువ ఆసక్తి చూపించారు. డాలరు క్షీణించడంతో ఈక్విటీ మార్కెట్లు ఇటీవల పెరిగాయి. అయితే అమెరికా ద్రవ్యోల్బణం గణాంకాలతో మళ్లీ పుంజుకుంది. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లను పెంచే అవకాశం ఉందనడంతో మళ్లీ పెట్టుబడులన్నీ వెనక్కుపోయాయి. దీనితో డాలరుతో రూపాయి మారకం విలువలు 83.5గా చెలామణి అయ్యాయి. మార్కెట్ ఆరంభంలో 83.08గా నడిచింది. చివరకు 83.10గా ముగిసింది. ఆ తర్వాత 83.05గా కూడా డాలరు మారకం నడిచింది. అంతకుముందు ముగింపు నాటి కరెన్సీ కంటే నాలుగు పైసలు క్షీణించింది. దేశీయ కరెన్సీ మార్కెట్లలో చివరకు రెండు పైసలు క్షీణించి 83.01గా గురువారం ముగిసింది. వరుసగా ఏడోరోజు ఇలా జరిగింది. జనవరి 2వ తేదీ డాలరుకు రూపాయి మారకం విలువలు 83.82గా నడిచాయి. మొత్తంగాచూస్తే 31 పైసలు పతనం అయిందని తెలుస్తోంది.

## లాభాల జోరుతో టిసిఎస్ ప్రత్యేక డివిడెండ్!

**ముంబయి, జనవరి 12:** ఐటి సేవల దిగ్గజం టిసిఎస్ స్టాక్ మార్కెట్లలో అంచనాలకు మించి పరుగులు తీసింది. టిసిఎస్ షేర్లు 4.25శాతం చొప్పున బిఎస్‌ఇలో పెరిగాయి. ఇంట్రాడేలో 3897 రూపాయలుగా నడిచింది. 52 వారాల గరిష్టస్థాయి నుంచి స్వల్పంగా తగ్గినా మరింతగా దూకుడుతో ఉన్నట్లు మోతీలాల్ ఓస్వాల్, ఎలారా కేపిటల్ సంస్థలు విశ్లేషించాయి. అంతేకాకుండా 14 నుంచి 19శాతం వరకూ కూడా పెరిగే ఛాన్స్ ఉందని, టార్గెట్ ఒకదశలో 4250 నుంచి 4430 వరకూ వెళుతుందని చెపుతున్నారు. టిసిఎస్ మార్కెట్లలో 3890.5 చొప్పున నడిచింది. ఒకదశలో 153.85 రూపాయలు పెరిగింది. టిసిఎస్ దేశంలోని ఐటి రంగంలో అతిపెద్ద ఐటి కంపెనీగా నిలిచింది. మార్కెట్ విలువలు కూడా 14,23,206.33 కోట్లుగా ఉంది. ప్రస్తుతం స్టాక్ 3928.95గా మార్కెట్లలో నడిచింది. టిసిఎస్ మూడో త్రైమాసికంలో 11,058 కోట్ల నికరాలాభం ఆర్జించింది. వార్షిక పద్ధతిలో చూస్తే 1.95శాతంగా ఉంది. త్రైమాసికం వారీగా చూస్తే మాత్రం 2.5 శాతం క్షీణించింది. ఇక సమిష్టి రాబడులు 60,583 కోట్లుగా ఉన్నాయి. 4.04శాతం వార్షిక పద్ధతిన వృద్ధి నమోదు చేసింది. త్రైమాసికం వారీగా అయితే 1.49శాతం వృద్ధితో ఉంది. నిర్వహణ మార్జిన్ 50 బేసిస్ పాయింట్లు పెరిగి 25శాతంగా ఈ త్రైమాసికంలో నమోదు చేసింది. టిసిఎస్ ఆర్డర్ బుక్ 8.1 బిలియన్ డాలర్లవరకూ ఉన్నాయి. అలాగే టాటా స్టాక్ పెరగడంతో వాటాదారులకు డివిడెండ్ ప్రకటించింది. కంపెనీ ప్రతి వాటాకు 27 రూపాయలు డివిడెండ్ ప్రకటించింది. ఫిబ్రవరి మొదటివారంలో చెల్లిస్తామని ఎక్ఛేంజీలకు తెలిపింది. టాటా డివిడెండ్ చెల్లింపులు వాటాకు 9 రూపాయలు, తాత్కాలిక డివిడెండ్ 18 రూపాయలు ప్రత్యేక డివిడెండ్‌గా ఇస్తున్నట్లు తెలిపింది. గత జనవరి 19వ తేదీ టిసిఎస్ డివిడెండ్ ప్రకటించింది. వరుసగా మూడోసారి డివిడెండ్ చెల్లిస్తున్నట్లు తెలిపింది. ఇపుడు వాటాదారులు డివిడెండ్ రూపంలో 27 రూపాయలుగా అందుకుంటారు. ప్రత్యేక డివిడెండ్ ఫిబ్రవరి ఐదు నుంచి ప్రారంభం అవుతుంది.




## ఎల్ఐసికి ఆదాయపు పన్ను షాక్..

**ముంబై, జనవరి 12:** ముంబైలోని ఆదాయపు పన్ను అసిస్టెంట్ కమిషనర్ రూ.3,529 కోట్ల మొత్తంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాపై రెండు పన్ను నోటీసులు జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ముంబైలోని కమిషనర్‌కి పన్ను నోటీసులకు వ్యతిరేకంగా అప్పీల్ దాఖలు చేస్తామని బీమా సంస్థ తెలిపింది. ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో ఈ ఆర్డర్‌ల కారణంగా కార్పొరేషన్ ఆర్థిక, కార్యకలాపాలు లేదా ఇతర కార్యకలాపాలపై ఎటువంటి భౌతిక ప్రభావం ఉండదని బీమా సంస్థ స్పష్టం చేసింది. అసెస్‌మెంట్ సంవత్సరాల 2012–13, 2013–14, 2014–15, 2016–17, 2017–18, 2018–19, 2019–20 అసెస్‌మెంట్ సంవత్సరాలకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖ రూ.25,464.46 కోట్ల వాపసు కోసం నోటిఫికేషన్ జారీ చేసిందని బీమా సంస్థ తెలిపింది. అసెస్‌మెంట్‌లో చేసిన మధ్యంతర బోనస్ కారణంగా మిగులు వినియోగాన్ని పరిశీలించాలని చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలని మదింపు అధికారిని ఆదేశించిందని ఎల్ఐసి పేర్కొంది. పునఃపరిశీలనపై, మదింపు అధికారి దానిని అనుమతించలేదు. రూ.1,395.08 కోట్లకు డిమాండ్ నోటీసును జారీచేశారు. శుక్రవారం ప్రీ-ఓపెనింగ్ ట్రేడింగ్‌లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా షేర్లు 0.42 శాతం కోతలతో ట్రేడవుతున్నాయి.

## బైజూస్ విలువ ఒక బిలియన్ డాలర్లే..

**బెంగళూరు, జనవరి 12:** దేశీయ ఎడ్‌టెక్ కంపెనీ బైజూస్ విలువను ఆస్తుల నిర్వహణలో అంతర్జాతీయ అగ్రగామి సంస్థ బ్లాక్‌రాక్ గణనీయంగా తగ్గించి ఒక బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. బైజూస్‌లో తమకున్న వాటాలను లెక్కగడుతూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు 'టెక్‌క్రంచ్' అనే వెబ్ సైట్ పేర్కొంది. బైజూస్ అంచనా విలువను బ్లాక్‌రాక్ కుదించడం ఇది తొలిసారేమీ కాదు. గత యేడాది మార్చి త్రైమాసికంలో సంస్థ విలువను 8.4 బిలియన్ డాలర్లకు కుదిస్తున్నట్లు అమెరికా ఎస్ఇసికి ఇచ్చిన ఫైలింగ్‌లో పేర్కొంది. అంతకుముందు 2022 డిసెంబర్‌లో 11.5 బిలియన్ డాలర్లకు తగ్గించింది. బైజూస్ ఒక్కో షేరు విలువను బ్లాక్‌రాక్ 2022 ఏప్రిల్‌లో 4,660 డాలర్లుగా అంచనా వేసింది. అదే యేడాది డిసెంబర్ నాటికి దాన్ని 2,400 డాలర్లకు తాజాగా 210 డాలర్లకు కుదించింది. ఈ విషయంపై ఇప్పటి వరకు బ్లాక్‌రాక్‌గానీ, బైజూస్‌గానీ స్పందించలేదు. బైజూస్ అంచనా విలువను బ్లాక్‌రాక్‌తో పాటు ఇతర ప్రముఖ సంస్థలు కూడా తగ్గిస్తూ వస్తున్నాయి. 2023 నవంబర్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన 'ప్రోసస్ ఎన్‌వి' ఈ ఎడ్‌టెక్ సంస్థ విలువను మూడు బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. బైజూస్‌లో ఈ కంపెనీకి 9.7 శాతం వాటాలున్నాయి. అంతకు ముందు అమెరికాకు చెందిన బారన్ కేపిటల్ కూడా కంపెనీ విలువను 2023 జూన్ నాటికి 11.7బిలియన్‌డాలర్లుగా పేర్కొంది. బైజూస్ 2022మార్చిలో 800 మిలియన్ డాలర్లు సమీకరించింది. ఆ సమయంలో కంపెనీ విలువను 22 బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది.దీంతో ఇది దేశంలోనే అత్యంత విలువైన స్టార్టప్‌గా నిలిచింది.

## ప్యాసింజర్ కార్ల జోరు

**ముంబై, జనవరి 12:** దేశీయ ప్యాసింజర్ వెహికల్ అమ్మకాలు డిసెంబరు 2023లో 4శాతం పెరిగి 2,86,390 యూనిట్లకు చేరుకున్నాయని సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియామ్) నివేదిక పేర్కొంది. ఇంతకుముందు డిసెంబరు 2022లో అమ్మకాలు 2,75,352 యూనిట్లుగా నమోదయ్యాయి. నివేదిక ప్రకారం, టూవీలర్ అమ్మకాలు డిసెంబరు 2023లో 12,11,966గా ఉండగా, గత యేడాది ఇదే నెలలో 10,45,052 యూనిట్లుగా ఉన్నాయి. మొత్తం టూవీలర్ అమ్మకాలు 16శాతం పెరగడం విశేషం. అదే త్రీవీలర్ అమ్మకాలు 2022 డిసెంబర్‌లో 38,693 యూనిట్లతో పోలిస్తే 2023 చివరి నెలలో 50,537 యూనిట్లుగా ఉన్నాయి. ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్(ఫాడా) డేటా ప్రకారం, ఆటోమొబైల్ రిటైల్ అమ్మకాలు డిసెంబర్ నెలలో సంవత్సరానికి 21 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ముఖ్యంగా టూ వీలర్ అమ్మకాలు 28 శాతం, త్రీ వీలర్ అమ్మకాలు 36 శాతం, ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు 3శాతం వృద్ధి చెందాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.